RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

| సంపుటి : 12 | సంచిక : 85 | గుంటూరు | సోమవారం, జూలై 28, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12 |
|---|---|---|---|---|---|---|

Classified Ads English / Telugu
- బహిరంగ ప్రకటనలు
- లీగల్ నోటీసులు
- ఉద్యోగ
- వ్యాపార

Change of Name | Lost of Documents | Legal Notices
Wanted Employees | Real Estate | Public Notices

సెల్: 9247698676

రిపోర్టర్లు కావలెను...


తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

## కొత్త ఆలోచనలుంటే నాకు పంపండి..

# మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ..!



డిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ నెలవారీ కార్యక్రమం 'మన్ కీ బాత్' 124 ఎపిసోడ్‌లో జాతినుద్దేశించి మాట్లాడారు. విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని.. అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఇటీవల శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్‌కు వెళ్లి.. భూమిపైకి చేరుకోగానే దేశమంతా ఆనందంతో, గర్వంతో నిండిపోయిందని మోదీ పేర్కొన్నారు. చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం పిల్లలు సైతం స్పేస్‌సైన్స్‌పై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇన్‌స్పైర్ మనక్ అభియాన్ గురించి ప్రధాని మాట్లాడారు. ఈ పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ప్రతి విద్యార్థి ఓ కొత్త ఆలోచనతో వస్తారని.. ఇప్పటి వరకు ఇందులో లక్షలాది మంది చేరారన్నారు. చంద్రయాన్-3 విజయం తర్వాత ఈ సంఖ్య రెట్టింపయ్యిందని చెప్పారు. భారత్‌లో ఐదేళ్ల క్రితం దేశంలో 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. ఆగస్టు 23న జాతీయం అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. దీన్ని ఎలా జరుపుకుంటారు? కొత్త ఆలోచనలను నమో యాప్ ద్వారా తనకు తెలియజేయాలని కోరారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారన్నారు. ఇటీవలి ఇంటర్నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌లో దేవేష్ పంకజ్, సందీప్ కూచి, దేవదత్ ప్రియదర్శి, ఉజ్వల్ కేసరీలు మెడల్స్ సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చారన్నారు. అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో భారత విద్యార్థులు మూడు బంగారు, రెండు వెండి, ఒక కాంస్య పతకాన్ని గెలిచారన్నారు.ముంబయిలో వచ్చే నెల జరుగబోయే ఆస్ట్రానమి, ఆస్ట్రోఫిజిక్స్ ఒలింపియాడ్ జరుగునుందని చెప్పారు. ఇది అతిపెద్ద ఒలింపియాడ్ అవుతుందన్నారు. భారత్ ఇప్పుడు ఒలింపిక్స్, ఒలింపియాడ్‌లో ముందుకెళ్తోందన్నారు. యునెస్కో 12 మరాఠా కోటలను ప్రపంచవారసత్వ స్థలాలుగా గుర్తించిందని.. ఇందులో 11 మహారాష్ట్రలో, ఒకటి తమిళనాడులో ఉన్నాయన్నారు. సల్హేర్ కోటలో మొఘలులు ఓడిపోయారని.. ఛత్రపతి శివాజీ మహారాజ్ శివనేరిలో జన్మించారన్నారు. ఖండేరిలో సముద్రం మధ్యలో ఒక కోట ఉందని.. శత్రువు ఆయనను ఆపాలని కోరుకున్నా.. శివాజీ మహారాజ్ అసాధ్యాన్ని సాధ్యం చేశాడని తెలిపారు. ప్రతాప్‌గఢ్ కోటలో అఫ్జల్ ఖాన్ ఓడిపోగా.. విజయదుర్గ్‌లో రహస్య సొరంగాలున్నాయని.. ఛత్రపతి శివాజీ మహారాజ్ దూరదృష్టికి ఈ కోట సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. తాను రాయ్‌గఢ్ సందర్శించిన సమయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ముందు నమస్కరించే అవకాశం తనకు లభించిందని తెలిపారు.

## పాక్ లో మరో మూడు పోలియో వైరస్ కేసులు నమోదు

పాకిస్థాన్‌లో మరో మూడు పోలియో వైరస్ కేసులు నమోదయ్యాయని, ఈ ఏడాది దేశవ్యాప్తంగా ఈ సంఖ్య 17కి పెరిగిందని అధికారులు ఆదివారం తెలిపారు. తాజా కేసుల్లో కైబర్ ఫఖ్తుంఖ్వా(కెపి)లోని లక్కీ మార్వాట్, ఉత్తర వజీరిస్థాన్ జిల్లా నుండి రెండు, సింధ్‌లోని ఉమెర్కెత్రోట్ జిల్లా నుండి ఒకటి ఉన్నాయని పాకిస్థాన్ పోలియో నిర్మూలన కార్యక్రమం(పిపిఇపి) ఓ ప్రకటనలో తెలిపింది. ఈ తాజా గుర్తింపులతో 2025లో పాకిస్థాన్‌లో మొత్తం పోలియో కేసుల సంఖ్య 17కు పెరిగింది. వాటిలో పది కైబర్ ఫఖ్తుంఖ్వాలోనే నమోదయ్యాయి. పోలియో ఇప్పటికీ వ్యాప్తి చెందుతున్న ఆఫ్ఘనిస్థాన్‌తో పాటు పాకిస్థాన్ ప్రపంచంలోని చివరి రెండు దేశాలలో ఒకటిగా ఉంది.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆలయాలకు మహర్దశ పట్టనుంది. దేవాలయాల అభివృద్ధిపై ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రూ.772 కోట్లతో రాష్ట్రంలోని 9వేలకు పైగా ఆలయాలను అభివృద్ధి చేయనుంది. ఈ విషయాన్ని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. 772 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రాష్ట్రంలోని 9098 ఆలయాలను పునర్నిర్మించనున్నట్లు మంత్రి వివరించారు. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరసవెల్లి సూర్యనారాయణస్వామి ఆలయాన్ని సందర్శించారు. అలాగే శ్రీకూర్మనాథ ఆలయాన్ని స్థానిక ఎమ్మెల్యే శంకర్‌తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.." రాష్ట్రంలోని ఆలయాల పునర్నిర్మాణం కోసం ఏడాదిలోపు 772 కోట్లు వినియోగిస్తాం. ధూపం, దీప, నైవేద్యాల కోసం 5,523 దేవాలయాలకు ఒక్కొక్కదానికి రూ.10,000 చొప్పున అందిస్తాం, ఈ మొత్తం రూ.66.27 కోట్లు. శ్రీకాకుళం జిల్లాలో కొత్తగా ఐదు దేవాలయాలను ఇందులోకి చేర్చాం. దీనికి అదనంగా, రూ.5 కోట్లతో మూడు దేవాలయాలను పునర్నిర్మిస్తున్నారు, దీని కోసం ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశాం." అని చెప్పుకొచ్చారు. మరోవైపు శ్రీకాకుళం ప్రాంతాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆనం రామనారాయణరెడ్డి చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో ఆలయాల అభివృద్ధికి ఇప్పటికే కోటీ 96 లక్షలు కేటాయించామని.. రూ.12.75 కోట్లతో మరో 20 పనులను కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలోని 157 దేవాలయాలకు ఒక్కొక్క ఆలయానికి రూ.10000 చొప్పున అందించినట్లు వివరించారు. మరోవైపు విశాఖపట్నంలో 76 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఒక్కరోజులోనే ఆమోదం లభించిందని తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అన్ని హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. మరోవైపు అరసవెల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. భవిష్యత్ తరాల కోసం అరసవల్లి, శ్రీకూర్మం ఆలయాలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు.

## బ్రిటిష్ విస్కీకి ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారల మార్కెట్‌గా మారిన భారత్

న్యూ డిల్లీ జూలై 27 :బ్రిటిష్ విస్కీకి ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారు మార్కెట్‌గా భారత్ మారింది. స్కాచ్ విస్కీ అసోసియేషన్ అండ్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్రిటిష్ ఇండస్ట్రీ డేటా ప్రకారం.. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద విస్కీ వినియోగ దేశంగా నిలిచింది. ప్రతి సంవత్సరం 220 మిలియన్ (22కోట్లు) లీటర్లకుపైగా విస్కీని వినియోగిస్తుంది. యూకే నుంచి భారత్ ప్రతి సంవత్సరం దాదాపు రూ.13వేలకోట్ల విలువైన జానీ వాకర్, చివాస్ రీగల్, బాలంటైన్స్, గ్లెన్‌ఫిడిచ్, ది మకాల్లన్ వంటి ప్రీమియం, ప్రామాణిక స్కాచ్ బ్రాండ్‌లను దిగుమతి చేసుకుంటుంది. స్కాచ్ విస్కీపై 150శాతం దిగుమతి సుంకాన్ని క్రమంగా 75శాతానికి, అంతకంటే తక్కువకు తగ్గించడానికి భారత్ అంగీకరించింది. భారత్-యూకే మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే.ఈ ఇందులో భాగంగానే సుంకాన్ని తగ్గించేందుకు భారత్ అంగీకరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దాంతో భారత మార్కెట్‌లో స్కాచ్ రిటైల్ ధరలు 10 నుంచి 30 శాతం తగ్గుతాయని భావిస్తున్నారు. దాంతో జానీ వాకర్ బ్లాక్ లేబుల్, గ్లెన్‌ఫిడిచ్ వంటి ప్రీమియం విస్కీల ధరలు సైతం సాధారణ వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయి. స్కాచ్ విస్కీ అసోసియేషన్ ప్రకారం.. పన్ను తగ్గింపుతో భారతదేశంలో స్కాచ్ అమ్మకాలు 20నుంచి 25 శాతం వరకు పెరిగే అవకాశాలున్నది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ (%జదీ×జ%) ప్రకారం.. భారత్ ఏటా రూ. 2.5 లక్షల కోట్లకుపైగా పన్ను ఆదాయాన్ని సంపాదిస్తుంది.



# సంపాదకీయం

## రిజర్వేషన్లపై పరిమితి తొలగించలేమా?

ఇటీవల దేశంలో రిజర్వేషన్ పరిమితిపై చర్చ జరుగుతోంది. మరోవైపు రిజర్వేషన్లతో సమాజంలో ఒక విభజన రేఖ ఏర్పడుతుంది. నేడు వీటిని అట్టడుగు వర్గాలతోపాటు అగ్రకుల పేదలకు సైతం విస్తరించారు. తమ జనాభాకు మించి లబ్ధి జరుగుతున్నది. కానీ, రిజర్వేషన్ లబ్ధి వర్గంగా ఎస్సి, ఎస్టి, బిసిలను సమాజం ముందు నిలబెట్టే ప్రయత్నం జరుగుతున్నది. ఈ క్రమంలో రిజర్వేషన్ల హేతుబద్ధతను చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో రిజర్వేషన్లకు పునాది వేసినది మొట్టమొదటి రాజు ఛత్రపతి సాహు మహారాజు. 1902 జులై 26 న ఆయన ప్రభుత్వం కొల్హాపూర్ సంస్థానంలో ప్రభుత్వ ఉద్యోగాలన్నింటిలో అట్టడుగు, వెనుకబడిన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పిస్తూ సంచలనాత్మక ఉత్తర్వులను జారీ చేసింది. భారతదేశ చరిత్రలో ఇది చారిత్రాత్మక దినం. ఈ సందర్భంగా ప్రతి ఏటా జులై 26న రిజర్వేషన్ డే జరుపుకుంటారు. భారత సామాజిక వ్యవస్థలోని అసమానతలను తొలగించడానికి సాహు వేసిన గొప్ప ముందడుగు ఇదీ. సాహు మహారాజు ముందుచూపును బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారు. దీంతో నేడు ఎస్సి, ఎస్టి, బిసి వర్గాలు కొంత మేరకు విద్య, ఉద్యోగ అవకాశాలు పొంది ఆత్మగౌరవంతో జీవిస్తున్నారు. ఆ వర్గాలే రిజర్వేషన్ స్ఫూర్తినీ కొనసాగిస్తూ తమ జాతుల విముక్తికి తోడ్పడాలని అంబేద్కర్ పిలుపునిచ్చారు. కానీ, నేడు రిజర్వేషన్ ద్వారా లబ్ధిపొందిన వర్గాలు తమ జాతిని మరిచిపోతున్నారు. మరోవైపు రిజర్వేషన్ వ్యవస్థ ప్రమాదంలో పడింది. భవిష్యత్ తరాలకు రాజ్యాంగ ఫలాలు అందకుండా కుట్రలు, కుతంత్రాలు కూడా జరుగుతున్నాయి. దీన్ని తిప్పికొట్టాల్సింది కూడా రిజర్వేషన్ ద్వారా లబ్ధి పొందిన వర్గాలే అని గుర్తుపెట్టుకోవాలి. లేదంటే సంఘర్షణలకు దారి తీసే ప్రమాదం ఉంది. రిజర్వేషన్స్ అమలులో అశాస్త్రీయత కులాలతో నిర్మితమైన భారతదేశంలో రాజ్యాంగం ప్రజల సమానత్వానికి, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది. ఈ క్రమంలో వేల సంవత్సరాల నుంచి విద్యకు దూరమై అస్పృశ్యత, అంటరానితంతో అణిచివేయబడి కనీస మానవ హక్కులకు నోచుకోని వర్గాలకు రిజర్వేషన్ కల్పించారు. ఇలాంటి సామాజిక నేపథ్యం కలిగిన ఏ కులమైన రిజర్వేషన్ పొందవచ్చు. అయినా వీటిపట్ల సమాజంలో జరుగుతున్న విరుద్ధ ప్రచారం వైషమ్యాలను సృష్టిస్తున్నది. ఈ నేపథ్యంలో ఇప్పటికీ రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరకపోగా అవి దారి తప్పుతున్నాయి. దేశంలో 90 శాతం ఉన్న బిసి, ఎస్సి, ఎస్టి కులాలు ఇంకా సామాజిక, ఆర్థిక, రాజకీయ స్రవంతికి ఆమడ దూరంలోనే ఉన్నారు. వీరికి కల్పించిన మొత్తం రిజర్వేషన్ 50 శాతమే. మరి మిగతా 50 శాతం ఎవరికి చెందుతున్నాయో ఒకసారి ప్రశ్నించుకోవాలి. అగ్రవర్ణ పార్టీలు 10 శాతం లేని అగ్రకుల పేదలకు వారి జనాభాకు మించి విద్య, ఉద్యోగాలలో 10% ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్స్ కల్పించుకొన్నాయి. దీంతో దేశంలో ఎవరు ఎక్కువ రిజర్వేషన్ అనుభవిస్తున్నారో అర్థమవుతున్నది. ఈ అన్యాయాన్ని గతంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎంఎల్సి టి జీవన్ రెడ్డి ఓ సభలో బిసి రిజర్వేషన్ గురించి మాట్లాడుతూ లేవనెత్తారు. తమ జనాభాకు మించి రిజర్వేషన్ ఉన్నాయని ఆయనే చెప్పారు. అంతేకాకుండా రాజకీయాలను సైతం శాసిస్తున్నారు. జనాభా వాటా ప్రకారం రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో ఎస్సి, ఎస్టి, వెనుకబడిన తరగతులకు కల్పిస్తోన్న రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని మూడు దశాబ్దాల కిందట సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఇప్పుడు దేశంలో 90 శాతం ఉన్న ఎస్సి, ఎస్టి, బిసి వర్గాలకు 50 శాతం రిజర్వేషన్‌కే పరిమితం చేయడం ఏంటని మేధావుల ప్రశ్న. జనాభా ప్రకారం రిజర్వేషన్ కావాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో పలు రాష్ట్రాలు రిజర్వేషన్ పరిమితిని పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల మరాఠా కమ్యూనిటీకి 16 శాతం రిజర్వేషన్లను పెంచింది. ఇది 50 శాతం కోటా పరిమితిని ఉల్లంఘించిందని సుప్రీంకోర్టు కొట్టివేసింది. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తూ చట్టంచేశారు. దీన్ని పార్లమెంట్‌లో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది కోర్టు తీర్పుకు ఉల్లంఘన అంటూ కేంద్రం దాటవేస్తుంది. ఈ అడ్డుగోడను తొలగించేది ఎవరన్నది ప్రశ్నార్థకంగా మారింది. వాస్తవంగా రిజర్వేషన్ 50 శాతం పరిమితిని దాటాలనుకుంటే పార్లమెంటరీ చట్టం చేయాలి. ఇది జరగాలంటే పార్లమెంట్‌తో పాటు సగానికి పైగా రాష్ట్రాల మద్దతు అవసరం. అసాధారణమైన పరిస్థితులలో 50 శాతం పరిమితిని ఉల్లంఘించవచ్చని రాజ్యాంగ నిబంధనలు చెబుతున్నాయి. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం 2019 లో 103వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా అగ్రకులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఇడబ్లుఎస్) 10 శాతం రిజర్వేషన్లను కల్పించింది. దీన్ని న్యాయస్థానం సమర్థించింది.

అలాంటప్పుడు 90 శాతం ఉన్న వెనుకబడిన అట్టడుగు, అణగారిన వర్గాలకు ఈ సూత్రం వర్తింపచేయలేమా? ఇది సాధ్యం కాదంటే మొత్తం రిజర్వేషన్ వ్యవస్థనే తొలగించాలి. కులాల జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో రిజర్వేషన్ లేదా రిప్రెజెంటేషన్ ఇవ్వాలి. రాష్ట్రాలు రిజర్వేషన్లు కల్పించుకునే విషయంలో కేంద్ర ప్రభుత్వం, సుప్రీం కోర్టుల వైఖరి మారాలి. మారుతున్న కాలానికనుగుణంగా ప్రజలకు లబ్ధి చేకూర్చే ప్రభుత్వ విధాన నిర్ణయాలను కోర్టులు స్వాగతించాలి. మరోవైపు కేంద్రం ప్రభుత్వం రాష్ట్రాలు తమ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ పెంచుకునే విధంగా ఒక చట్టం తీసుకురావాలి. అసమానతలతో నిండిన సమాజంలో సమానత్వాన్ని తీసుకురావాలంటే ఎవరి వాటా ప్రకారం వారికి విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్ కల్పించాల్సిందే. అప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుంది. రాజ్యాంగ లక్ష్యం నెరవేరుతుంది.

# జీవకోటి రక్షణకు ప్రకృతి పరిరక్షణే మార్గం

ప్రకృతి అనేది మానవ జీవనానికి మూలాధారం. జీవానికి అవసరమైన గాలి, నీరు, ఆహారం, నివాసం, ఔషధం, జీవవైవిధ్యం అన్నీ ప్రకృతికి మనం ఋణపడి ఉన్న అంశాలే. భారతీయ సంస్కృతిలో ప్రకృతిని తల్లిగా భావించి ఆరాధించడం పరంపరగా కొనసాగుతోంది. అయితే ఆధునిక యుగంలో మానవుడు అభివృద్ధి పేరిట ఆ తల్లినే గాయ పరుస్తున్నాడు. అరణ్యాల తొలగింపు, నదుల కాలుష్యం, వాయు మాలిన్యం, వన్యప్రాణుల ఉనికికి ముప్పు, జీవ జాతుల అంతరించటం వంటి ప్రకృతి విధ్వంసక చర్యలు భూమిని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం జూలై 28న నిర్వహించబడే ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం మానవ సమాజాన్ని మేల్కొలిపే ఆవశ్యకతగా మారింది. ఈ దినోత్సవం ప్రకృతికి గౌరవం చెల్లించడమే కాదు, భావితరాల కోసం సహజ వనరులను సంరక్షించాల్సిన బాధ్యతను గుర్తు చేస్తుంది. ప్రకృతి పరిరక్షణ అంటే కేవలం పచ్చదనం కాదని, అది వర్షాలు, పర్వతాలు, నేల, సముద్రాలు, గాలి, వాటిలో నివసించే జీవ సముదాయం అంతా కలసి ఒక సమగ్ర జీవవ్యవస్థ అని తెలుసుకోవాలి. ఈ వ్యవస్థను ధ్వంసం చేయడం మానవుని భవిష్యత్తును అంధకారంలో నెట్టే చర్య. ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఐక్యరాజ్యసమితి, యునెస్కో, %ఖచీజూ, ఔఔఖీ% నివేదికల ప్రకారం గత శతాబ్దంలో ప్రపంచ అడవుల విస్తీర్ణం సుమారు 30 శాతం తగ్గింది. ప్రతీ ఏడాది 13 మిలియన్ హెక్టార్ల అటవీ భూమి మాయమవుతోంది. పచ్చదనం తగ్గడంతో భూమి మీద హరిత కవరేజ్ తగ్గిపోతుంది. పర్యావరణ సమతుల్యత కోసం అవసరమైన వృక్షజాలం ధ్వంసమవుతోంది. గ్లోబల్ వార్మింగ్, వాయు కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు, సముద్ర కాలుష్యం పెరుగు తున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. వర్షపాతం అసమానంగా మారడం, అధిక ఉష్ణోగ్రతలు, హిమనదుల కరుగుదల వంటి పరిణామాలు మానవాళికి హెచ్చరికలుగా మారుతున్నాయి. భారతదేశ పరిస్థితి కూడా ఆశాజనకంగా లేదు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ 2024 నివేదిక ప్రకారం ఒక్క ఏడాదిలోనే 1.6 లక్షల హెక్టార్ల అటవీ భూమి విపత్తులకు గురైంది. గంగానది కాలుష్య స్థాయిలో ప్రపంచంలో అత్యంత కలుషిత నదుల జాబితాలో కొనసాగుతోంది. ఢిల్లీ, కోల్‌కతా, ముంబయి వంటి



మహానగరాల్లో గాలి నాణ్యత సూచిక ప్రమాదకరంగా ఉంది. తాగునీటి సమస్య, వర్షాల లోపం, నేలపరాగ నష్టాలు తీవ్రంగా విజృంభిస్తున్నాయి. వన్యప్రాణుల ఆవాసాలను ఆక్రమణ, తవ్వకాలు ధ్వంసం చేస్తున్నాయి. ఇది భావితరాల జీవన హక్కుపై స్పష్టమైన దాడి. ఈ సంక్షోభంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజల భాగస్వామ్యం అత్యవసరం. జలశక్తి అభియాన్, %జూవీూూ%, గ్రీన్ ఇండియా మిషన్, నేషనల్ క్లైమేట్ యాక్షన్ ప్లాన్, లైఫ్ (%వాఱఖీజు – ాఱటవ ర్‌ఎశ్రీవ టశీతీ జుఅజఱ– తీశీఅఎవత్%) వంటి పథకాలు ప్రజల సహకారంతోనే సఫలమవుతాయి. ప్రకృతి పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు. ప్రతి వ్యక్తి బాధ్యతగా తీసుకోవాల్సిన తాత్విక, నైతిక, సామాజిక కర్తవ్యంగా ఇది మారాలి. ప్రతి ఒక్కరూ చిన్న చిన్న చర్యల ద్వారా ప్రకృతిని కాపాడే సాధ్యమైన మార్గాలను పాటించాలి. మొక్కలు నాటి వాటిని సంరక్షించడం, అవసరమైనప్పుడు మాత్రమే విద్యుత్ వినియోగించడం, నీటి వృథా నివారించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పునర్వినియోగ పదార్థాలు ఉపయోగించడం, పర్యావరణ బోధన విద్యార్థులకి అందించడం, స్థానిక స్థాయిలో వన్యజీవ సంరక్షణ ఉద్యమాలలో పాల్గొనడం వంటి సాధారణ చర్యలు సమష్టిగా మారితే విప్లవాత్మక ఫలితాల దారి చూపగలవు. మన భారతీయ సంస్కృతి ప్రకృతిని దేవతలుగా భావించిన అనాదిగా అరణ్యాలకు అర్చనలు, నదులకు పూజలు, పర్వతాలకు నమస్కారాలు అన్నీ మన జీవన విధానంలో భాగంగా కొనసాగాయి. ప్రకృతికి అనుకూలంగా జీవించడమే నిజమైన పూజ. ఆధునిక శాస్త్రజ్ఞానం ప్రకృతిపై ఆధారపడే మానవ మనుగడను నిరూపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ఒక నినాదం కాదు, జీవన విధానంగా మారాలి. ఈ దినోత్సవం ప్రతి ఒక్కరికీ మేల్కొలుపు సందేశంగా ఉండాలి. విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు ప్రకృతి విషయంలో బాధ్యతా యుతంగా ప్రవర్తించాలి. విద్యా సంస్థలు పర్యావరణ అవగాహనకు వేదికలుగా మారాలి. కార్పొరేట్ సంస్థలు పచ్చదనం పెంపుకు తమ సామాజిక బాధ్యతగా ముందుకు రావాలి. మీడియా, సాహిత్యం, కళలు ప్రకృతిని ప్రేమించే శక్తిని సమాజంలో వ్యాపింప జేయాలి. సంస్కృతిగా, శాస్త్రంగా, విధిగా ప్రకృతి పరిరక్షణను నమ్మకం, కృషిగా మార్చుకోవాలి. ఇప్పటికే మనం మించిన నష్టాన్ని ప్రకృతికి కలిగించాం. ఇకనైనా ఆగాలి. మనం చేసే ప్రతి చిన్న చర్య భావితరాలకు భద్రమైన భూమిని అందించే దిశగా ఉండాలి. భూమి మనది. బాధ్యత మనది. భవిష్యత్తు మన చేతిలో ఉంది. ఇంకో భూమి మనకు లేదు. ఇదే మన జీవనాధారం. ప్రకృతిని కాపాడడం అనేది మనకు ప్రత్యామ్నాయము లేని అవసరం. ఇప్పుడు మేల్కొంటే రేపు మనకు భద్రత ఉంటుంది. ఈ దినోత్సవం ద్వారా మానవతా బోధనతో కూడిన ప్రకృతి పరిరక్షణ చైతన్యాన్ని ఏర్పరచుకుందాం.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# వైరల్ హెపటైటిస్ వ్యాధికి చికిత్స కన్న నివారణే మిన్న!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచవ్యాప్తంగా 325 మిలియన్ల ప్రజలకు హెపటైటిస్ సోకిందని కూడా వారికి తెలియదు. ఇలాగే అజాగ్రత్త వహిస్తే 2030 నాటికి మరో 76 మిలియన్ల ప్రజలకు కూడా సంక్రమించా ప్రమాదం లేకపోలేదు. హెపటైటిస్ వైరస్ సోకిందని తెలియని కారణంగా మిలియన్ల అభాగ్యులు అనారోగ్యంతో బాధపడుతూ మరణం అంచున నిస్సహాయంగా కొట్టుమిట్టాడుతున్నారు. విశ్వవ్యాప్తంగా సాలీనా 1.3 మిలియన్ల హెపటైటిస్ కారణ మరణాలు నమోదుతో పాటు ప్రతి రోజు 3,500 మంది హెపటైటిస్ వ్యాధులతో చనిపోవడం జరుగుతున్నది. భారత్‌లో 40 మిలియన్ల ప్రజలకు హెపటైటిస్ 'బి' వైరస్ సోకడం, 12 మిలియన్ల ప్రజలకు హెపటైటిస్ 'సి' వైరస్ సోకడం జురుగుతున్నది. బీహార్, పంజాబ్, హర్యానా, ఎంపీ, ఒడిసా రాష్ట్రాల్లో హెపటైటిస్ రోగులు అధికంగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ముందు జాగ్రత్తలతో హెపటైటిస్ వైరస్‌ను కట్టడి చేయని యెడల హెచ్ఐవీ, టిబీ, మలేరియా మరణాల కన్న హెపటైటిస్ మరణాలు అధికంగా జరగవచ్చని హెచ్చరిస్తున్నారు. ప్రపంచ హెపటైటిస్ దినం–2025 ఇతివృత్తం: హెపటైటిస్ వైరస్ సోకడం వల్ల సంక్రమించే కాలేయ సంబంధ వ్యాధి పట్ల ప్రజల్లో సంపూర్ణ అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏట 28 జూలై రోజున "ప్రపంచ హెపటైటిస్ దినం" పాటించడం 2010నుంచి ఆనవాయితీగా మారింది. ప్రపంచ హెపటైటిన్ దినం–2025 ఇతివృత్తంగా "హెపటైటిస్ : ఈ వ్యాధిని కట్టడి చేద్దాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. హెపటైటిస్ 'బి' వైరస్‌ను కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత 'బి. ఎస్. బ్లూంబెర్గ్' అను శాస్త్రజ్ఞుడి పుట్టిన రోజు 28 జూలై రోజున హెపటైటిస్ దినం పాటించడం పరిపాటి అయ్యింది. టిబీ వ్యాధి తర్వాత అధిక మరణాలను నమోదు చేస్తున్న వ్యాధిగా హెపటైటిస్‌ను గుర్తించారు.

హెపటైటిస్ వైరస్‌ల్లో రకాలు:

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రణాళిక ప్రకారం 2030 నాటికి హెపటైటిస్ రహిత ప్రపంచాన్ని నిర్మించాలనే లక్ష్యాన్ని నిర్ణయించారు.

"హెపర్నా వైరిడే" కుటుంబానికి చెందిన హెపటైటిస్ వైరస్‌లు 'ఏ', 'బి', 'సి', 'డి', మరియు 'ఈ' అనబడే ఐదు రకాలు ఉన్నాయి. వీటిలో ఏ, బి, సి వైరస్‌లు అతి సాధారణమైనవి. హెపటైటిస్ఏ, బి వైరస్‌లకు టీకాలు అందుబాటులో ఉన్నప్పటికీ కేవలం 42 శాతం పిల్లలకు మాత్రమే ఈ టీకాలు ఇవ్వబడుతున్నాయి. రోగి మలం, ద్రవాలు, లేదా రక్తం ద్వారా ఈ వ్యాధి ఇతరులకు సోకుతుంది. రోగులతో కలిసి ఒకే ప్లేట్‌లో తినడం, వైరస్ సోకిన వ్యక్తిని స్పృశించడం లాంటి కారణాలతో కూడా వైరస్ సోకవచ్చు. భారత్‌లో దాదాపు 3 – 5 శాతం ప్రజలకు హెపటైటిస్ 'బి' వైరస్ సోకిందని తెలుస్తున్నది. 'సి' వైరస్ సోకిన వారికి కాలేయ క్యాన్సర్ కూడా రావచ్చు. 'సి' వైరస్ సోకివడన వారిలో 30 శాతం మందికి చికిత్స లేకుండానే వ్యాధి నయం కావచ్చు. 'బి' వైరస్ సోకిన వారికి కూడా 'డి' వైరస్ సోకే అవకాశం ఉన్నందున 'డి' వైరస్ ను 'సూపర్ ఇన్‌ఫెక్షన్' అని కూడా అంటారు. కలుషిత ఆహారంతో సోకే హెపటైటిస్ 'ఈ' వైరస్ వ్యాప్తి పేద దేశాల్లో అధికంగా కనిపిస్తున్నది. హెపటైటిస్ వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు: హెపటైటిస్ వైరస్ సోకడం వల్ల కాలేయ వాపు, వాంతులు, పచ్చ కామెర్లు, కడుపు నొప్పి, జ్వరం, అలసట, కీళ్ల నొప్పులు, మూత్రం ముదురు పసుపు రంగులో ఉండడం, పసుపు రంగు చర్మం, ఆకలి నశించడం, గర్భిణులకు ఆరోగ్య సమస్యలు రావడం లాంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. హెపటైటిస్ వ్యాధిని పరీక్షలు చేయించుకొని త్వరగా గుర్తించడం, వారస్‌లు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం, తరుచుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం, తల్లి నుంచి శిశువుకు సోకకుండా జాగ్రత్త పడడం లాంటి జాగ్రత్తలు తీసుకుంటే హెపటైటిస్ వైరస్‌తో పాటు వ్యాధి కూడా దూరం అవుతుంది. హెపటైచిస్ వైరస్ సోకకుండా ఉండడానికి తీసుకోవలసా జాగ్రత్తల్లో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడం, ఆల్కహాల్ సేవనానికి పరిమితులు విధించుకోవడణ, ప్రమాదకర టాక్సిన్స్‌కు దూరంగా ఉండడం, టీకాలను తీసుకోవడం, సురక్షిత లైంగిక సంబంధాలు, డిస్పోజబుల్ సూదులు వాడడం, తగు చికిత్సలు తీసుకోవడం, వైరస్ సోకిన వ్యక్తి రక్తం మన రక్తంతో కలవకుండా చూసుకోవడం, సురక్షిత తాగు నీటిని తీసుకోవడం, మూఢ విశ్వాసాలను బొంద పెట్టడం, వైద్య సిబ్బందికి తగు శిక్షణలు ఇవ్వడం లాంటి జీవనశైలి మార్గాలను పాటించాలి. బ్లూబెర్రీస్, క్రాన్‌బెర్రీస్, ద్రాక్ష పండ్లు, బీట్‌రూట్ రసం, చేపలు లాంటి పోషకాహారాన్ని అధికంగా తీసుకోవాలి.

ప్రపంచ హెపటైటిస్ దినం వేదికగా వైరల్ హెపటైటిస్ పట్ల అవగాహన కల్పించడం, ఔషధాలను అందుబాటులో ఉంచడం, తరుచుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలతో పాటు తగు చికిత్సలు చేయించుకోవడం, శుభ్రతను పాటించడం లాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. లైంగిక సంబంధాల్లో కండోమ్స్ వాడడం, రక్త మార్పిడి సందర్భంగా తగు జాగ్రత్తలు తీసుకోవడం, డిస్పోజబుల్ సూదులు వాడడం లాంటి విషయాలను పాటించాలి. చెవులు కుట్టించుకోవడం, ముక్కు కుట్టించుకోవడం, పచ్చబొట్టు వేయించుకోవడం లాంటి సందర్భాల్లో వాడే పరికరాలను మరొకరికి వాడకుండా లేదా వాటికి తగు రీతిలో శుభ్రం చేసే విధంగా చూసుకోవాలి. ఐరాస ఆశించినట్లు 2030 నాటికి హెపటైటిస్ రహిత ప్రపంచాన్ని నిర్మించుకునే మహా యజ్ఞంలో మన వంతు కర్తవ్యాన్ని నిర్వహిద్దాం.

# ప్రకృతి పరిరక్షణతోనే జీవ వైవిధ్య సంరక్షణ

సౌర మండలంలోని నవగ్రహాల్లో ఏకైక భూగ్రహం మాత్రమే జీవుల ఆవాసానికి అనువుగా ఉన్నది. భూమిపై అవసరమైన గాలి, సూర్యరశ్మి, ఖనిజ నిక్షేపాలు, ఇంధన సహజ నిధులు, జల వనరులు లాంటివి సమృద్ధిగా ఉన్నాయి. నేడు ఈ భూగృహంపై 820 కోట్ల మానవాళి నివసిస్తున్నది. 2037 నాటికి ప్రపంచ జనాభా 900 కోట్ల మార్కు తాకనున్నదని అంచనా. నేడు భూమిపై నివసిస్తున్న 820 కోట్ల ప్రజలతో పాటు సకల జీవరాసులు సురక్షితంగా మనుగడ సాధించడానికి తగిన ప్రకృతి వనరులు కావాలి. నిత్యం మనం వినిగించుకుంటున్న ప్రకృతి వనరులు దినదినం తరుగుతున్నాయి లేదా నాణ్యతను కోల్పోతున్నాయి. వాతావరణ మార్పులు, జీవ వైవిధ్య విఘాతాలు, అడవుల నరికివేత, కాలుష్యం పెరగడం, శిలాజ ఇంధనాల వాడకం లాంటివి ప్రకృతి పరిరక్షణకు వ్యతిరేకంగా పని చేస్తున్నాయి. గాలి, నీరు, నేల నివాస యోగ్యతను కొల్పోతున్నదనే నిపుణులు హెచ్చరిక నడుమ డిజిటల్ మానవుడు తనకేమీ పట్టనట్టుగా ప్రకృతి విధ్వంసం కొనసాగిస్తూ, వాతావరణ ప్రతికూల మార్పులకు కారణం అవుతున్నాడు. ప్రకృతి ప్రసాదించిన అమూల్య వనరులను పరిమితుల్లో వాడుకుంటూ, పరిరక్షణ చర్యలను తీసుకుంటూ, రేపటి తరానికి ఆస్తితో పాటు నివాసానికి అనువైన ప్రకృతిని కూడా అందించడానికి పూనుకోవాలి. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం–2025 ఇతివృత్తం: ఆరోగ్యకర జీవకోటి జీవనానికి కావలసిన ప్రకృతి సహజత్వాన్ని కాపాడుకోవాలనే నినాదంతో ప్రజల్లో కనీస అవగాహన కలిపించడానికి ప్రతి ఏట 28 జూలై రోజున "ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం(వరల్డ్ నేచర్ కన్జర్వేషన్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినం –2025 ఇతివృత్తంగా "ప్రజలతో ప్రకృతి అనుసంధానం, వన్యప్రాణుల పరిరక్షణలో డిజిటల్ ఆవిష్కరణల వాడకాన్ని ప్రోత్సహించడం" అనే అంశాన్ని తీసుకొని అలడవగాహన కల్పిస్తున్నారు. ఈ రోజున "పునరుద్ధరణ, నిలకడ, బాధ్యత (రీస్టొరేషన్, రెసిలియెన్స్, రెస్పాన్సిబులిటీ)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించాలి. భూగృహంపై ఉన్న జలం 2050 వరకు మాత్రమే సరిపోతుందని, నేడు తగు జాగ్రత్తలు తీసుకోని యెడల తర్వాత నీటి కొరత కోరల్లో జీవకోటి సతమతం కానున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రకృతి పరిరక్షణ చర్యలు:

నేడు మనకు అందుబాటులో ఉన్న నీటిని పరిమితంగా వాడుకోవాలని, గాలి కాలుష్యాన్ని తగ్గించుకోవాలని, నేలల్ని ఎడారులుగా మార్చ వద్దనే ఇంగితంతో పర్యావరణ హిత మానవ జీవనశైలిని అవలంబించాలి. మొక్కలు నాటడంతో పాటు వాటి పరిరక్షణకు ప్రతిన బూనడం, అడవుల నరికివేతను కట్టడి చేయడం నిరంతరం కొనసాగాలి. రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సూత్రాలకు కట్టుబడి ఉండాలి. పవర్ వినియోగంతో పాటు శిలాజ ఇంధన వాడకాలను పరిమితం చేయాలి. పేపర్‌లెస్ వ్యాపారాలను ప్రోత్సహించాలి. పౌర సమాజంలో పర్యావరణ పరిశుభ్రతను కాపాడాలి. మన ఇంటి జీవ విచ్ఛిన్న వ్యర్థాలను ఎరువులుగా మార్చుకోవాలి. గృహ శుభ్రతకు ప్రకృతి విధ్వంసం చేసే విష రసాయనాలను వాడరాదు. తరగని పునరుత్పాదక ఇంధనాలను మాత్రమే విధిగా వాడుకోవాలి. ప్రకృతిని కాపాడడం అందరి బాధ్యత. మనం చేసే చిన్న చిన్న చర్యలు రేపటి ఆరోగ్యకర ప్రకృతికి ప్రాణాధారం అవుతాయని తెలుసుకోవాలి. ప్రజల్లో ప్రకృతి విధ్వంస దుష్ప్రభావాలను, పరిరక్షణ మార్గాలను వివరించాలి. హిత ప్రకృతి మాత్రమే మన ఆరోగ్య సౌభాగ్యమని గమనించాలి. భారత ప్రభుత్వం ప్రకృతి పరిరక్షణ యజ్ఞానికి "నేషనల్ గ్రీన్ ఇండియా మిషన్", "నమామి గంగే మిషన్", "పర్యావరణ హిత జీవనశైలి (లైఫ్)" అనబడే పథకాలను తీసుకొని అమరులు పరుస్తున్నది. ప్రకృతిని రక్షిద్దాం, రేపటి తరాన్ని కాపాడుదాం. ప్రకృతి పరిరక్షణే జీవకోటి సంరక్షణ అని నినదిద్దాం.

# ఇందిరా గాంధీని పార్టీ నుండి బహిష్కరించిన బ్రహ్మానందరెడ్డి

భారత దేశ రాజకీయాలను ఒంటి చేత్తో కొంతకాలం శాసించిన ఇందిరా గాంధీని స్వంత పార్టీ కాంగ్రెస్ నుండి బహిష్కరించింది ఎవరో తెలుసా? ఆయన అపార రాజకీయ అనుభవం కలిగిన నాటి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, అదీ ఒక తెలుగు వారు కావడం విశేషం. ఆయనే రాష్ట్ర కేంద్ర రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం కలిగిన దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి, గుంటూరుకు చెందిన కాకలు తీరిన నాయకుడు కాసు బ్రహ్మానందరెడ్డి. ఆనాటి కాంగ్రెస్ పెటెంట్ సింబల్ అయిన ఆవు దూడ గుర్తు కనుమరుగు అయి, నిట్టనిలువునా రెండుగా చీలిన కాంగ్రెస్ చీలి పోయిన ఈ సంఘటన గురించి తెలుసు కోవాలంటే నాలుగు, అయిదు దశాబ్దాల క్రితం నాటికి వెళ్లాల్సిందే..స్వాతంత్ర్యానంతరం, ఎమర్జెన్సీ ప్రభావ ఫలితంగా, కాంగ్రెస్ పార్టీ1977లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో పార్టీ ఊహించని రీతిలో తొలి ఓటమిని చవి చూసింది. అనంతరం దశాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామాలు క్రమానుగతంగా జరిగాయి. 1977 లోక్‌సభ ఎన్నికల తరువాత కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాసు బ్రహ్మానందరెడ్డి, పశ్చిమ బెంగాల్‌కు చెందిన నేత సిద్ధార్థ శంకర్ రే పోటీ పడ్డ నేపథ్యంలో రాజకీయ చతురతతో బ్రహ్మానందరెడ్డి విజయం సాధించి నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యారు. ఆ క్రమంలో ఇందిరా గాంధీతో విభేదాలు తలెత్తాయి. ఇందిర తనవర్గంతో కలిసి సొంత కుంపటి పెట్టుకున్నారు. తర్వాత ఇందిరా కాంగ్రెస్ గా పేరు పెట్టుకున్నారు. అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగి, అలా ఎన్నికైన అతి కొద్ది మంది అధ్యక్షులలో ఆయన ఒకరు. దాంతో 1978 జనవరి 1న ఇందిరను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు అప్పటి అధ్యక్షుడు కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. అలా ఒక వర్గానికి ఇందిరా గాంధీ నాయకత్వం వహించగా, మరో వర్గానికి కాసు సారథ్యం వహించాడు. "ఇందిరా కాంగ్రెస్" కు పోటీగా ఆయన నేతృత్వంలోని పార్టీ ఆయన పేరుతోనే "రెడ్డి కాంగ్రెస్" గా రూపాంతరం చెందింది. కాసు బ్రహ్మానందరెడ్డి (జూలై 28, 1909 – మే 20, 1994) బ్రహ్మానందరెడ్డి 1909 జూలై 28 న గుంటూరు జిల్లా నరసరావుపేట సమీపాన తూబాడు గ్రామంలో జన్మించారు. పన్నెండటవ ఏట విజయవాడ కాంగ్రెసు సదస్సుకు విచ్చేసిన మహాత్మా గాంధీని సందర్శించారు. గాంధీజీ బోధనలో ప్రభావితుడై జీవితాంతం గాంధీ టోపీ, ఖద్దరు దుస్తులు ధరించారు. టంగుటూరి ప్రకాశం పంతులు సాహచర్యం, బోధనలు అతనిని స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిపాయి. లా ప్రాక్టీసును పక్కనబెట్టి బ్రిటిష వారిపై పోరాటానికి నడుం బిగించి, పలు మార్లుపోలీసు లాఠీ దెబ్బలు తిన్నారు. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. 1942లో బ్రిటిష వారికి వ్యతిరేకంగా కాంగ్రెసు పిలుపు మేరకు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా, గుంటూరు జిల్లాకు చెందిన తల పండిన రాజకీయ దురంధరుడు కేంద్ర, రాష్ట్రాల్లో మంత్రి పదవులతో పాటు అనేక పార్టీ పదవులను నిర్వహించారు. జిల్లాబోర్డు సభ్యునిగా ఆయన రాజకీయ జీవితం ప్రారంభించి, మొదటి సారిగా 1946 లో మద్రాసు ప్రెసిడెన్సీ శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. 1952 లో మద్రాసు రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో పల్నాడు నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసి, సీపీఐ అభ్యర్థి కోలా సుబ్బారెడ్డి చేతిలో ఓడిపోయారు. 1955 లో ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ఫిరంగిపురం నియోజకవర్గం నుండి కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. 1952నుండి 1956 వరకు రాష్ట్ర కాంగ్రెసు కమిటికి ప్రధాన కార్యదర్శిగా పనిచేసారు. 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఆంధ్ర రాష్ట్ర శాసన సభ్యులంతా ఆంధ్రప్రదేశ్ లోనూ సభ్యులుగా కొనసాగారు. ఆ విధంగా బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సభ్యుడై, నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గంలో పురపాలన శాఖ మంత్రిగా, దామోదరం సంజీవయ్య మంత్రి వర్గంలో వాణిజ్య శాఖ, ఆర్థిక శాఖలు నిర్వహించారు. 1964 ఫిబ్రవరి 29 న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. ఉవ్వెత్తున ఎగసిన అప్పటి తెలంగాణ ఉద్యమం కారణంగా కాసు... 1971 సెప్టెంబరు 15న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. పీవీ నరసింహారావు సీఎం అయ్యారు. అలా కాసు, కేంద్రమంత్రి వర్గంలో 1974 వ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టి, కమ్యూనికేషన్, హోం, పరిశ్రమల శాఖలను నిర్వహించారు. 1978 లో రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నేతృత్వంలో ఇందిరా కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఫలితంగా రెడ్డి కాంగ్రెసును 1980 లో ఇందిరా కాంగ్రెసులో విలీనం చేశారు. బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు పరిచారు. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే దీర్ఘకాలిక ప్రాజెక్టుల పనులను పూర్తి చేయించారు. బహుళార్థ సాధక ప్రాజెక్టు నాగార్జున సాగర్ పనులు కాసు హయాంలోనే పూర్తయ్యాయి. సాగర్ నిర్మాణానికి అవసరమైన నిధుల సేకరణకు ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. నాగార్జున సాగర్ మొదటిదశ పూర్తి కాగానే, 1966 ఫిబ్రవరి ఆగస్టు 3న నాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారు. రాయలసీమ ప్రాంత వరదాయిని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవల్ కెనాల్ ప్రాజెక్టుకు అవసరమైన క్లియరెన్సుల మంజూరు, నిధులు సమ కూర్చడానికి కాసు బ్రహ్మానంద రెడ్డి కృషి చేసారు. పోచంపాడు ప్రాజెక్టుకు రూపకల్పన చేసారు. అప్పట్లో ఎల్.ఐ.సి.నుంచి పది కోట్ల రూపాయల రుణాన్ని తీసుకుని బలహీనవర్గాల వారికి ఇళ్లు నిర్మించారు. ఆయన హయాంలో పంచాయతీ చట్టం అమలులోకి తెచ్చారు.

## పదవి విరమణ కార్యక్రమం...

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్





జగిత్యాల జూలై 27 (ప్రుదయం ప్రతినిధి) జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామ ప్రధానోపాధ్యాయురాలు కర్ణబత్తుల శశికళ వేణుగోపాల్ పదవి విరమణ కార్యక్రమం ఆదివారం జరగగా ఇట్టి పదవి విరమణ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నం రామ్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు పలువురు నాయకులు శశికళ రామ్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల పట్టణంలో ఎస్ ఎస్ హెూం అప్లియన్స్ నూతన షాప్ ప్రారంభం...

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు....**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు**





కోరుట్ల జూలై 27 (ప్రుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ప్రధాన రహదారి జగిత్యాల రోడ్డు హాజీపూర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ హెూమ్ అప్లైయన్స్ ఫ్యాక్టరీ అవుట్ లెట్ నూతన షాప్ ప్రారంభోత్సవం ఆదివారం చేపట్టగా ఇట్టి కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా విచ్చేసిన జువ్వాడి బ్రదర్స్ ను ఎస్ ఎస్ హెూం అప్లయన్స్ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఎస్ ఎస్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## నామా నాగేశ్వరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే తాటి



దమ్మపేట, జూలై 27ప్రుదయం ప్రతినిధి): హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరావు ను వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ సీత రామచంద్రస్వామి వారి ప్రసాదం అందచేసిన బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో పార్టీ పటిష్టత పై కొద్దిసేపు చర్చించారు... ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు బైటి రాజేష్ , వాడే నాగరాజు , గాదెగోని వెంకటేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు...

## కోహీర్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన సుభాష్ రావు

జహీరాబాద్, జూలై ప్రుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ పురపాలక సంఘం కమిషనర్ రమేష్ కుమార్ ఆరోగ్య కారణాలతో సుదీర్ఘ సేవలపై విరమించారు. ఈ నేపథ్యంలో జహీరాబాద్ కమిషనర్ డి. సుబాష్ రావు దేశ్ముఖ్ శనివారం ఉదయం కోహీర్ పురపాలక సంఘం కమిషనర్గా అదనపు బాధ్యతలు స్వీకరించారు.

# ప్రజా ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత

## ఎమ్మెల్యే గడ్డం వినోద్



బెల్లంపల్లి, జులై27 (ప్రుదయం ప్రతినిధి) పేదలకు మంచి చేయాలంటే పదవులే కాదు మంచి మనసు కూడా ఉండాలని మీరందరూ ఈ విషయాన్ని గమనించాలని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఆదివారం బెల్లంపల్లి మండలంలోని ప్రైవేట్ పంక్షన్ హాల్లో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాలతో పాటు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి పురుషోత్తం, బెల్లంపల్లి తహశీల్దార్ కృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. బెల్లంపల్లి నియోజకవర్గంలోని మహిళా స్వయం సహాయక బృందాలకు మంజూరైన రూ.25 కోట్ల రూపాయలు స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని, 2024- 25 సంవత్సరానికి 6.76 కోట్ల 12 లక్షల వడ్డీ మాఫీ మొత్తాన్ని ఎమ్మెల్యే అందజేశారు. శ్రీనిధి పథకంలో16.49 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 6.8 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి 3వేల 500 ఇందిరమ్మ ఇండ్లు చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ.. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఎర్పడినప్పటి నుండి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.భారతీయ సంస్కృతి, సాంప్రదాయంలో మహిళలకు అత్యున్నత స్థానం ఉందని, మనం మహిళలను అత్యంత గౌరవించాలన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగనీ తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు కరంటు ఉచితంగా అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, ఇవే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే మంచి ఆశయంతో ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు ప్రభుత్వం చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.అలాగే ఇందిరా శక్తి క్యాంటీన్ లు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి ఆర్థిక లబ్ది కలిగించే పథకాలను కూడా అమలు చేస్తున్నామన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలలో పాల్గొన్న మహిళలకు ఎమ్మెల్యే అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్దిదారులకు ఎమ్మెల్యే నూతన రేషన్ కార్డులు పంపిణి చేశారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం చెక్కులు, రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు, గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేశారు. అంతకుముందు స్వయం సహాయక సంఘాల మహిళల చే ఏర్పాటు చేసిన వివిధ వంటకాల స్టాల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ 5 రూపాయల భోజనం ఏమైంది...

**మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల బడ్జెట్ గా చేసింది కల్వకుంట్ల కుటుంబం కాదా...?**
**33 శాతం ఉన్న రిజర్వేషన్ ను 23 శాతం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా...?**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల జూలై 27 (ప్రుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కోరుట్ల మెట్పల్లి పట్టణాలలో ప్రస్తుత కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లు నిరుపేదల సంక్షేమార్థం ఐదు రూపాయలకే భోజనాన్ని ఏర్పాటు చేశారు ఆనాడు వారు మాట్లాడుతూ పెట్టి ఐదు రూపాయల భోజనం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు కానీ ఎన్నికల్లో గెలుపొందాక ఐదు రూపాయల భోజనాన్ని విస్మరించారు దీనికి ఎమ్మెల్యే సంజయ్ ఏమి సమాధానం చెబుతారని జువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు సంజయ్ ఎమ్మెల్యేగా గెలిచి సుమారు 20 నెలల గడుస్తుంది మీకు పేదలు కనిపించడం లేదా ఎందుకు ఐదు రూపాయల భోజనాన్ని కొనసాగించడం లేదని ప్రశ్నించారు కేవలం ఎన్నికల ట్రెండ్ కోసమే ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేశారని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజ సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్ చేస్తున్నానని చెప్పిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రస్తుతం ఎందుకు కొనసాగించడం లేదో సమాధానం చెప్పాలన్నారు గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ను టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 23 శాతం రిజర్వేషన్ చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై లేనిపోని అవాక్కులు చవాక్కులు మాట్లాడడం సరికాదన్నారు మీకు ప్రతిపక్ష హెూదా ఇచ్చింది ప్రజా సమస్యలపై పోరాడాలి తప్ప ప్రజా అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి పై ప్రెస్ మీట్ పెట్టి లేనిపోని కల్లబొల్లి మాటలతో ప్రజలను పక్కదారి పట్టించడం సమంజసం కాదన్నారు ఇప్పటికైనా ప్రజా అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించాలని కోరారు పాడి కౌశిక్ రెడ్డి నీవు గత అసెంబ్లీ ఎన్నికల్లో నీ భార్య పిల్లలతో ప్రచారంలో నన్ను గెలిపించకపోతే నాకు మరణమే శరణ్యం అన్న నీవు ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 100 కోట్ల బినామీ పని చేసిన విషయం వాస్తవం కాదా చెప్పాలన్నారు ఖాదీ బోర్డు భూములను తమ పార్టీ నేతలకు మార్కెట్ వ్యాల్యూ కంటే తక్కువ రేటుకు కట్టబెట్టిన మాట వాస్తవం కాదా చెప్పాలన్నారు మెట్పల్లి ఖాదీ బోర్డు భూమీ లో ఉన్న పెట్రోల్ బంక్ లీజు విషయంలో కానీ అక్కడ ఉన్న కమర్షియల్ కాంప్లెక్స్ ల విషయంలో కానీ మీ కమిషన్ల వాటా ఎంతనో ప్రజలందరికీ తెలుసునని ఇప్పటికైనా ప్రజాభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించాలని కోరారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 8 వేల కోట్ల రూపాయల అప్పుల రాష్ట్రంగా చేశారని అట్టి అప్పులకు ప్రతి నెల 6 వేల కోట్ల రూపాయలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మిత్తి రూపకంగా చెల్లిస్తుందన్నారు నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తానంటే ప్రజలు నమ్మి ఓటేసి గెలిపిస్తే కేవలం చుట్టప్ చూపులా మర్చిపోయి నీవు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు అభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిరోజు 18 గంటలు పనిచేస్తుంటే చూసి ఓర్వలేని మీరు ఆయన మీద లేనిపోని అపోహాలు చేయడం సరికాదన్నారు ఇప్పటికైనా నీ పద్ధతిని మార్చుకోవాలన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పకుండా నెరవేరుస్తుందని మహాలక్ష్మి పథకం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని నిరుపేదలకు రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంత రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్ పాషా వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏ ఆర్ అక్బర్ నజ్జు చిట్యాల లక్ష్మీనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాసిద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మన్ కీ బాత్ వీక్షించిన బీజేపీ శ్రేణులు



హుస్నాబాద్, జూలై 27ప్రుదయం ప్రతినిధి): ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని హుస్నాబాద్ బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో వీక్షించారు.ఆదివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని రెడ్డి కాలనీలో బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ ఇంటి వద్ద భారత ప్రధానమంత్రి . నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించారు. ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ దేశంలో ప్రగతికి, అభివృద్ధికి పాటు పడుతున్న అనేక మంది చిన్న వ్యాపారాలకు ప్రోత్సాహం ఇస్తూ,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మద్దతుగా నిలిచారు. గోవాలోని పనాజీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఉధృతంగా 6 రకాలుగా చెత్తను వేరు చేస్తూ, పరిశుభ్రతను పాటిస్తూ, అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతి నెల మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా గోప్ప సందేశాలను ఇస్తూ,దేశ ప్రజలకు నేనున్న అని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు తోట సమ్మయ్య, గాదాసు రాంప్రసాద్, సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి,వెల్దండి సంతోష్, బోడిగే వెంకటేష్, %శ్రీ%ఆశాడపు శ్రీనివాస్,కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్,అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారి, బీజేపీ నాయకులు పోగుల రవీందర్ , పోలోజు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లో సీటు సాధించిన అశ్విత



రాయపర్తి జులై 27 (ప్రుదయం ప్రతినిధి ) మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ చెందిన గారే కమలాకర్-వసుమతి దంపతుల కుమార్తె గారే అశ్విత ఇటీవల హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లో సీట్ సాధించిన శుభ సందర్భంగా,చిన్నారిని మాజిటీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో సీటు సంపాదించి తల్లిదండ్రులకు,మన గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిందని,ప్రతిభ పేదరికానికి అడ్డు కాదని నిరూపించిందన్నారు.ఈ కార్యక్రమంలో.. రాయపర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత కార్డులు మంజూరి పత్రములు పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ కోన ధని కుమార్



మధిర జూలై 27 (ప్రుదయం ప్రతినిధి) మధిర పట్టణం 15 డివిజన్ లో డివిజన్ కమిటీ అధ్యక్షుడు మాగం ప్రసాద్ ఆధ్వర్యంలో ఆహార భద్రత కార్డులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పత్రములను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, మరియు ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర మున్సిపాలిటీ 15 డివిజన్ మాజీ కౌన్సిలర్ కోనధని కుమార్,
డివిజన్ కమిటీ అధ్యక్షుడు మాగం ప్రసాద్ రేషన్ కార్డు మంజూరి పత్రాలను డివిజన్లో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రేషన్ కార్డు పొందిన లబ్ధిదారులు మల్లు భట్టి విక్రమార్కకి ధన్యవాదములు తెలియజేసినారు.

## గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజబాబుకు సన్మానం



జయశంకర్ భూపాలపల్లి జులై 27(ప్రుదయం ప్రతినిధి)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన కోట రాజబాబును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు సన్మానించారు గ్రంథాలయ జిల్లా చైర్మన్ పదవి నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీను బాబును ఆదివారం కోట రాజబాబు కలిసి కృతజ్ఞతలు తెలిపారు అదే క్రమంలో శ్రీనుబాబు చైర్మన్ రాజబాబుకు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కూ0 అశోక్, ఉన్నారు

## జ్యోత్స్నకు రూ.2లక్షల చెక్కు అందించిన మాజీ మంత్రి కేటీఆర్



జయశంకర్ భూపాలపల్లి జులై 27(ప్రుదయం ప్రతినిధి)
కాటారం మండల కేంద్రానికి చెందిన గంట జ్యోత్స్న ఎంబీబీఎస్ కోర్సు పూర్తయ్యే వరకు ఖర్చులు భరిస్తానని మాట ఇచ్చిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తన మాట నిలబెట్టుకున్నారు. రెండు రోజుల క్రితం భీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల్లో బాగంగా గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా ఏడాదికి ఖర్చు అయ్యే రూ.2లక్షల సాయం అందిస్తానని జ్యోత్స్న కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో ఆదివారం భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం ఇస్సిపేట గ్రామంలోనీ శ్రీ లక్ష్మీ సాయి గార్డెన్ లో గంట జ్యోత్స్నకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా రూ.2లక్షల చెక్కు అందజేశారు. మాట ఇచ్చి తన భవిష్యత్కు బంగారు బాట వేసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు జ్యోత్స్న కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ మరియు భీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పూర్తిస్థాయిలో అండగా ఉంటాం, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం,

**ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటాం**

**అదనపు కలెక్టర్ పి అమరేందర్**

ఉయ్యాలవాడ గురుకుల పాఠశాల బాలికల ఆరోగ్యం నిలకడగా ఉంది, వైద్యుల వెల్లడి



నాగర్ కర్నూల్ జూలై 27 (వుదయం ప్రతినిధి)జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో ఉన్న మహాత్మాజ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి భోజనం చేసిన తర్వాత విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో 50 మంది బాలికలను పాఠశాల సిబ్బంది నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థులందరి పరిస్థితి నిలకడగా ఉన్నదని వైద్యులు వెల్లడించారు. 50 మంది డిశ్చార్జి అవగా, ఇంకా 10 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు. పూర్తిగా తోడుకోని పెరుగు తినడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థుల పూర్తి స్థాయి వైద్య వివరాల అనంతరం డిస్చార్జ్ కానున్నట్లు ప్రిన్సిపల్ లలిత తెలిపారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్లు పి అమరేందర్, దేవ సహాయం, డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి ఆసుపత్రికి సందర్శించి విద్యార్థులకు ఉన్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు అదనపు కలెక్టర్ సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని ఎలాంటి ఇబ్బందీ లేదని వైద్యులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ శాసనసభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థులకు అందించే భోజనం పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, మేము విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులుగా వ్యవహరిస్తామని, విద్యార్థుల పట్ల మెరుగైన వస్తువులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, విద్యార్థుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎలాంటి ఇబ్బందీ లేదని, రెండు మూడు గంటల్లో విద్యార్థులు పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతంగా ఆసుపత్రి నుంచి డిస్చార్జ్ అవుతారని, విద్యార్థులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తల్లిదండ్రులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సందర్భంగా తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని, ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి అమరేందర్ మాట్లాడుతూ....శనివారం రాత్రి గురుకుల పాఠశాలలో విద్యార్థుల అస్వస్థకు గురైన ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ వెల్లడించారు.

విద్యార్థుల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు లేదని పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతంగానే ఉన్నారని వైద్యులు వెల్లడించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల అస్వస్థ గల కారణాలను తెలుసుకునేందుకు వివిధ రకాల ఆహార పదార్థాలను, త్రాగునీటిని పరీక్షలకు శాంపిల్ కు పంపించడం జరిగిందని, నివేదికలో అందిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై పూర్తి నివేదికలను పరిశీలించనున్నట్లు ఆయన తెలిపారు. గురుకుల బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ సైదులు గురుకుల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందించిన ఆహార పదార్థాల శాంపిళ్లను సేకరించారు. అదనపు బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీరాములు తదితరులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# సహించేది లేదు సస్పెండ్ తప్పదు

**సమన్వయ వైద్యంతో ఆరోగ్యం క్షేమం**

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**



నాగర్ కర్నూల్ జూలై 27 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నియోజకవర్గంలో పెద్దపీట వేయడం జరుగుతుందని ఇలాంటి పరిస్థితుల్లో బిసి వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థలో ఫుడ్ పాయిజన్ కావడం దురదృష్టకరమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు .ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి కళాశాల ను సందర్శించి అక్కడ పరిసరాలను సమస్యకు గల కారణాలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సుమారు 68 మంది విద్యార్థులకు అస్వస్థత కావడం జరిగిందని ఇందుకు బాధ్యులైన వారిపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవడంతో పాటు బాధ్యులను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఇక్కడ ఉన్నత అధికారులను ఆదేశించడం జరిగిందని విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించడంతో వైద్యులు మరియు జిల్లా వైద్యాధికారి ఆసుపత్రి సూపర్డెంట్ సమన్వయంతో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడం వల్ల విద్యార్థులు త్వరగా కోలుకోవడం జరిగిందని వారి సేవలను అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ప్రతినెల గురుకులాలను తనిఖీ చేస్తానని వంట ఏజెన్సీ లపై ప్రత్యేక నిఘాను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





మంచిర్యాల జిల్లా జూలై 27(వుదయం ప్రతినిధి): ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఆర్. పి. గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సంబరాలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, బెల్లంపల్లి మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డు గల అభ్యర్థులు పథకాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, రేషన్ కార్డు లేని వారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వాటితో పాటు కార్డులో సభ్యుల చేర్పుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. మీ –సేవా కేంద్రాల ద్వారా నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. పాత రేషన్ కార్డులలో పేర్లు కలిగి ఉండి, వివాహం అనంతరం నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా ముందు తమ పాత రేషన్ కార్డులో వివరాలు తొలగించుకోవాలని తెలిపారు. వివరాల తొలగింపు అనంతరం నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను ఆర్.ఐ., తహసిల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ స్థాయిలలో పరిశీలించి మంజూరు కొరకు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మండలంలో 1 వేయి 509 నూతన రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, 2 వేల 806 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్పించడం జరిగిందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అందని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఒక రేషన్ కార్డు నుండి ఒక విద్యుత్ కనెక్షన్ కు మాత్రమే పథకం వర్తిస్తుందని తెలిపారు. 500 రూపాయలకు రాయితీ సిలిండర్ పథకంలో ఆధార్ అనుసంధానమైన బ్యాంకు ఖాతాలో రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రస్తుతం 70 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థుల హాజరు శాతాన్ని 100 శాతానికి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 3 వేల నుండి 3 వేల 500 మంది విద్యార్థులు పాఠశాలలలో చేరుతుండగా, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది పిల్లలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళలను సమన్వయం చేసుకుంటూ పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయాలలోని హాల్ ను స్వయం సహాయక సంఘాల సభ్యులు అవసరం మేరకు వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని మిగతా జిల్లాల కంటే మహిళా శక్తి భవన్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారతకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బెల్లంపల్లిలో 25 కోట్ల రూపాయలు స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని, 2024– 25 సంవత్సరానికి గాను 6.76 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు,

రుణభీమా పథకంలో 13 మందికి 30.17 లక్షల రూపాయలు, ప్రమాద భీమా క్రింద 4 మందికి 40 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. స్త్రీ నిధి పథకంలో 16.49 కోట్ల రూపాలు లక్ష్యం కాగా 6.8 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో బెల్లంపల్లిలోని 47 వేల 500 మంది రైతుల ఖాతాలను 70 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. గృహ జ్యోతి పథకంలో 32 వేల 891 మందికి లబ్ధి చేకూరిందని, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు పథకం కొరకు 300 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, 4 వేల 565 రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలుచేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందించి ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామని తెలిపారు.

అనంతరం స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం చెక్కులు, రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు, గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేశారు. అంతకుముందు స్వయం సహాయక సంఘాల మహిళల చే ఏర్పాటు చేసిన వివిధ వంటకాల స్టాల్స్ ను పరిశీలించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ బెల్లంపల్లి మండల కేంద్రంలోని 100 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్ లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజం మాత్రమే చేయాలి

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి**




వరంగల్, జులై 27(వుదయం జిల్లా ప్రతినిధి) : పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజాన్ని మాత్రమే చేయాలని తద్వార సమాజంలో ప్రజల ఆదరణ పొందుతామని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. వరంగల్ పట్టణంలోని ఉర్స్ కరీమాబాద్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి "నైతిక నియమాలు – మీడియా చట్టాలు" అనే అంశంపై మాట్లాడుతూ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు. వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమీ అన్ని చర్యలను చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు .పాత్రికేయులు నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచూరించినప్పుడే ప్రజల్లో పాత్రికేయులపై గౌరవం పెరుగుతుందన్నారు. జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం, వర్కింగ్ జర్నలిస్ట్.. నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ తదితర అంశాలపై ఆయన విపులంగా తెలియజేశారు. భవిష్యత్తులో పత్రిక నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించబోతుందని, తదనుగుణంగా రాబోవు కాలంలో జర్నలిస్టులకు టెక్నాలజీ, ఫ్యాక్ట్ చెక్ వంటి టెక్నికల్ అంశాలతో కూడిన తరగతులను మీడియా అకాడమీ తరఫున నిర్వహిస్తామని అన్నారు. ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూలి తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు– మీడియా , ధోరణులు ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్, బ్యూరో ఆఫ్ నెట్వర్క్ వెలుగు ఇంచార్జ్ చిల్ల మల్లేశంలి భాష, తప్పొప్పులు, దిద్దుబాట్లపై జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు. ఆయా రిపోర్టర్లు వార్తలను డెస్క్ కు పంపించే సమయంలో వాడుక భాషలో మాత్రమే వార్తలను పంపాలని, అవసరంలేని సాహిత్య పదజాలం, అర్థం కాని తెలుగు పదాలను వార్తలలో ఉపయోగించకూడదని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డిలి సమాచార హక్కు చట్టం 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు,టియుడబ్ల్యూజే (ఐ జె యు) అధ్యక్షులు శ్రీ రామ్ రామ్ చందర్ ప్రధాన కార్యదర్శి మట్టదుర్గా ప్రసాద్ తాళ్ళ పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్ డా.వరుణ్,డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి దాడిలో లేగ దూడ మృతి





కాసిపేట జులై 27 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని ధర్మరావుపేట సెక్షన్ పరిధి వెంకటాపూర్ బీట్ రొట్టెపల్లి ఆటవీ శివారు ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం మేతకు వెళ్లిన పశువుల పై దాడికి పాల్పడి మామిడి గూడ గ్రామ పంచాయతీ పరిధి గోందు గూడ గ్రామానికి చెందిన కుర్సింగ ఆచ్యుత్ రావు లేగదూడ ను చంపి వేసిందని అటవీ శాఖ అధికారులు తెలిపారు పెద్ద పులి దాడిలో చనిపోయిన లేగ దూడ యజమానికి అతి త్వరలో నష్టపరిహారం అందిస్తామని అటవీ శాఖ అధికారులు తెలిపారు కాగా ఇదే నెల జూలై 8 వ తేదీన ముత్యం పల్లి సెక్షన్ పరిధి మల్కే పల్లి బీట్ పరిధి ప్రాంతంలో వెంకటా పూర్ గ్రామానికి చెందిన బుద్దే రాజలింగు కి చెందిన లేగ దూడ ను పెద్దపులి హతమార్చగా భయభ్రాంతులకు గురైన స్థానిక రైతులు పశువుల కాపరులు పెద్దపులి వేరే ప్రాంతానికి తరలిందని అటవీ శాఖ అధికారులు తెలువడంతో ఊపిరి పీల్చుకున్నారు కానీ 20 రోజుల వ్యవధిలోనే మళ్లీ ఆదివారం వెంకటాపూర్ శివారు ప్రాంతంలో లేగ దూడను పెద్దపులి హతమార్చడం తో స్థానికులు భయాందోళనలకు గురి అవుతున్నారు ఆదివారం పశువుల మంద పై దాడి చేసిన పులి సమీప ఆటవీ ప్రాంతంలోనే లోనే ఉ ండవచ్చని అటవీ ప్రాంతంలోకి పశువుల కాపరులు సమీప పంట చేనులో పనికి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని పెద్దపులి కి సంబంధించిన ఆనవాళ్లు ఎవరికి అయిన కనిపించినట్లయితే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని అటవీ శాఖ అధికారులు కోరారు అప్రమత్తంగా ఉండాలని సమీప గ్రామాలలో డప్పు చాటింపు చేయించడం జరిగిందని అటవీ శాఖ అధికారులు తెలిపారు

# హైదరాబాదులో ఆగస్టు మూడో తారీకు జరగబోవు ఆర్యవైశ్య రాజకీయ రణభేరిని జయప్రదం చేయండి

**నియోజకవర్గ కన్వీనర్ బి సుధాకర్**



దమ్మపేట, (వుదయం ప్రతినిధి):హైదరాబాదులో ఆగస్టు మూడో తారీకు జరగబోయే ఆర్యవైశ్య రాజకీయ రణభేరి మహా గర్జనకు రావలసిందిగా దమ్మపేట మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులకు అశ్వరావుపేట నియోజకవర్గం కన్వీనర బిక్కుబళ్ళ సుధాకర్ ఆహ్వానం అందించారు . ఈ ప్రోగ్రాం లో పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ దారాప్రసాద్, సెక్రటరీ వెంకటేశ్వరరావు, ట్రెజరర్ సాయిరాం, [redacted] కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, కన్వీనర్ సుధాకర్, లక్ష్మీనారాయణ, వినోద్, పోసి, ప్రదీప్ , చక్రధర్ రావు, పట్టణ ఆర్యవైశ్యసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

**-ఒక్క కాలువ నిర్మాణంలో రూ.160 కోట్ల దోపిడీకి తెరతీసిన జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు**
**-కాంగ్రెస్ నాయకుల తీరుతో కంపెనీలు పారిపోతున్నాయి.**
**-బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.**



పరకాల జులై 27 (వుదయం ప్రతినిధి): పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్థాపించిన పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500మంది మహిళలకు గతంలో కుట్టు శిక్షణ ఇవ్వడం జరిగింది. వారందరికి ఆదివారం పరకాల లలిత కన్వెన్షన్ హాల్లో పరకాల, నడికూడ మండలాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్లు పపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. మెగా టెక్స్టైల్ పార్క్ సమీపంలో కాలువ నిర్మించడానికి జనవరి నెలలో రూ.137 కోట్లతో టెండర్లు పిలిచి టెండరింగ్ పూర్తి అయినప్పటికీ, ఆ పనికి తట్టెడుమట్టికూడ పోయకుండానే మార్చి నెలలో అదే పనికి ఎస్టిమేషన్ సరిపోదంటు మరో రూ.160 కోట్లు పెంచుతూ. రీటెండర్స్ పిలవడంలో మతలాబేంటంటు కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒక కాలువ నిర్మాణంలో సుమారు రూ.160 కోట్ల దోపిడీకి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు తెరలేపారని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే దోపిడి అని, ఆ దండుపాళ్యం మూఠా ఆటలు ఆడనివ్వమంటు కాంగ్రెస్ నాయకులపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. ఓరుగల్లుకు తల మానికమైన ఆజాంజాహీ మిల్లు గత పాలకుల పుణ్యమా అని మూతపడిందన్నారు. ఎంతో నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులు ఆజాంజాహి మిల్లు మూతపడ్డాక, పొట్ట చేత పట్టుకుని ఇతర రాష్ట్రాలకు వలస పోయిన చరిత్రను మరువలేమన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత చేనేత కార్మికుల నైపుణ్యాని గుర్తించి, వలసలు నివారించాలని, స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పం వరంగల్ కేంద్రంగా ఆజాం జాహీ మిల్లుకు బదులుగా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నిర్మించుకోవడం జరిగిందన్నారు. అప్పటి ఎమ్మెల్యేగా ధర్మారెడ్డి టెక్స్టైల్ పార్క్ నిర్మాణం కోసం రైతులను ఒప్పించి 1500 ఎకరాల భూమి సేకరించడం జరిగిందంటూ ధర్మారెడ్డి కృషిని కొనియాడారు. 2023లో తీవ్ర కరోనా కాలమైనప్పటికి, అనేక కంపెనీలతో చర్చించి కైటెక్స్, యంగ్ ఇండియా, గణేశా వంటి ఎన్నో కంపెనీలను ఒప్పించు టెక్స్టైల్ పార్క్ కు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో పలు కంపెనీలలో 25వేల మందికి ఉద్యోగ కల్పించనున్నట్లు కంపెనీలు ప్రకటిస్తే, కాంగ్రెస్ నాయకులు పైరవీల పేరుతో చేస్తున్న బెదిరింపులను తట్టుకోలేక కంపెనీలు పారిపోతున్నాయన్నారు. అధికారంలోకి రావడానికి ముందు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో అనేక హామీలు ఇచ్చి, ఏ ఒక్కటి నెరవేర్చని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. వ్యవసాయ కూలీ మహిళలకు రూ. 2500, రూ.4 వేల పెన్షన్, తులం బంగారం, ఉచిత గ్యాస్ పంపిణీ, అన్నీ ఉత్త మాటలు గానే మిగిలాయన్నారు. ఉచిత బస్సు మాత్రం అమలు చేసి మొత్తం ఎగవేస్తామంటే చూస్తూ ఊరుకోకూడదంటు మహిళలనుద్దేశించి ప్రసంగించారు. జరుగబోయె స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ఆదరించి అక్కున చేర్చుకోవల్సిన అవసరం ఉందన్నారు. మీరు చూపించే ఆదరణ చూసిన కాంగ్రెసు నాయకులకు దిమ్మ తిరిగి ఒళ్ళు దగ్గర పెట్టుకోని పనిచేసేలా ఉండాలన్నారు. ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, దాస్యం వినయ్ భాస్కర్, శంకర్ నాయక్, నన్నపనేని నరేందర్, గండ్ర వెంకటరమణారెడ్డి ,మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మరావు, ఏనుగు రాకేష్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుర్ల వెంకన్న, మేడిపెల్లి శోభన్, మాజీ ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం, పరకాల మాజీ ఏఎంసీ చైర్మన్ బండి సారంగపాణి, కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు పరకాల మండలం అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్, మాజీ జడ్పీటిసి సిలువేరు మొగిలి, బిఆర్ఎస్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి**

హనుమకొండ, జూలై 27(వుదయం జిల్లా ప్రతినిధి) : భూభారతి దరఖాస్తులను ఆన్లైన్ చేసిన తర్వాత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం హసన్ పర్తి తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు ఆన్లైన్ చేసిన భూభారతి దరఖాస్తులను గురించి స్థానిక తహసిల్దార్ చల్లా ప్రసాద్ ను అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులు ఆన్లైన్ పూర్తయిన వెంటనే సంబంధిత రైతులకు నోటీసులు అందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చల్లా ప్రసాద్, నాయబ్ తహసిల్దార్ రహీం పాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు. గురుకుల విద్యాలయం సందర్శన హసన్పర్తి ఎర్రగట్టు గుట్ట సమీపంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. పలు తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. వంటగదిని తనిఖీ చేసి విద్యార్థినులకు వండుతున్న భోజన పదార్థాలను పరిశీలించారు. స్టోర్ రూమ్ లోని బియ్యం తదితర వస్తువులను తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రం సందర్శన హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రామ పాలన అధికారులు, లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి వాటి వివరాలను అధికారులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



# తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చని బిఆర్ఎస్ నాయకులకు మాట్లాడే నైతిక హక్కు లేదు.

**-నీ చెల్లెను లిక్కర్ కేసు నుండి విడిపించుకోవడానికి బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలనం చేస్తానని సీఎం రమేష్ ఇంటికి వెళ్లి చెప్పింది వాస్తవంకాదా, అంటూ ప్రశ్నించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి.**

పరకాల జులై 27 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పత్రికా మీడియా మిత్రుల సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్ సంస్కారహీనంగా మాట్లాడుతున్నారు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంట్రాక్టు పనుల కోసం దోపిడి వాస్తవం కాదా,సీఎంఆర్ఎఫ్ నిధులను దోచుకున్నది వాస్తవం కాదా, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని కైటెక్స్ వారిని బ్లాక్ మెల్ చేసి 15 కోట్లు బి ఆర్ ఎస్ పార్టీ కోట్టి వేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కాళ్లకు చెప్పులు లేని అయ్యకు ఇన్ని వేల కోట్లు ఎక్కడ నుండి వచ్చాయి, అభివృద్ధి ముసుగులో రాష్ట్రాన్ని దోచుకుతున్నారు.మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రోడ్డు తన కాంట్రాక్టు పనుల కోసం వెడల్పు పేరుతో ఇండ్లు కూల్చి రోడ్లు వేసి కోట్లు దోచుకున్నారు.గృహలక్ష్మి పథకం పేరుతో పేదలకు నిలువ నీడ లేకుండా చేసి, వారిని మోసం చేసింది వాస్తవం కాదా. ఫామ్ హౌస్ లో జరిగిన పాపాలు కడుక్కోవడానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టి ఇబ్బంది గురి చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వారికి బిల్లులు ఇప్పిస్తున్నాం అన్నారు.అభయ హస్తం క్రింద మీరు దోచుకున్నది,మేము తిరిగి ఇచ్చాము, ఇప్పటి వరకు పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 6 కోట్ల పావుల వడ్డీ రుణాలు మహిళలకు ఇచ్చాము.ప్రతి నెలకు దాదాపు 6500 కోట్ల అప్పు కట్టుకుంటూ ఆరు గ్యారెంటీ హామీలను అంచెలంచెలుగా నెరవేరుస్తున్నాం.10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా 5.98వేల పైచిలుకు రేషన్ కార్డులను ఇచ్చామని, నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అన్నారు.మూడు నెలల ముందు ఇండ్లు ఇచ్చి మోసం చేసింది మీరు కాదా, ప్రగతి భవన్ సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానన్నది వాస్తవం కాదా.మొరం దోపిడీ చేసిన పెద్ద దొంగ మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మ రెడ్డి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లకు మోరాన్ని అందజేస్తున్నాం.పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, తదితర సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేస్తున్నాం. అవినీతి రహిత పాలన మేము చేస్తున్నాం. గోదాం నుండి రాత్రి 11.30 గంటలకు యూరియాని దొంగిలించిన వారిని పోలీసులు కేసులు పెడితే తప్పా,బీసీల గురించి మాట్లాడే నైతికత మీకు లేదు, నీ పాలనలో బీసీ మంత్రిగా కెప్టెన్ లక్ష్మీకాంతారావు కాదా.. ఎన్నికల ముందు రైతు భరోసా ఎగగొడితే మేము ఇచ్చాం, రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదు.ప్రగతి భవన్ సాక్షిగా రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానన్నారు,బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు సబ్సిడీ రద్దు చేసారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీలు ఇస్తున్నాం అని అన్నారు.



# లక్ష కోట్లతో అభివృద్ధి ఏమైంది రేవంత్

**-కొడంగల్ కు 10000 కోట్లు ఇస్తానంటివి**
**-మాట తప్పిన ముఖ్యమంత్రిని పాలమూరు ప్రజలు నిలదీయాలి**
**-బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు**




నాగర్ కర్నూల్ జూలై 27 (వుదయం ప్రతినిధి): సొంత జిల్లా పాలమూరును లక్ష కోట్లతో అభివృద్ధి చేస్తానంటివి. కొడంగల్ నియోజకవర్గానికే 10,000 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలోని అభివృద్ధిలో అగ్ర భాగాన నిలబెడతానని హామీ ఇచ్చావు. ఇప్పుడు ఖజానా ఖాళీ అయిందని చెబుతూ మాట తప్పిన ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుంటున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రారావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్లో జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని చెబుతున్న సీఎం, హాస్టల్లో చదువుతున్న బిసి బిడ్డలు ఫుడ్ పాయిజన్ తో మంచం పడుతుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమరంగం బీటలు వారుతోందని ఆయన మండిపడ్డారు. తాండూరులో హైదరాబాదులో మీ సంక్షేమ హాస్టల్లో గురుకులాలలో అనేకమంది విద్యార్థులు అస్వస్థకు గురై ఆస్పత్రి పాలవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఫుడ్ పాయిజన్ కారణాలను వెలికి తీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అంతేకానీ మీ ఊరికి రోడ్డు వేసుకొని ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించుకొని ఇదే రాష్ట్ర అభివృద్ధి అని చెప్పుకోవడం ఆయనకే చెల్లిందన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఆచారి జిల్లా నాయకులు దిలీపాచారి అధ్యక్షులు నరేంద్రరావు మాజీ ఎంపీ పోతుగంటి రాములు పోతుగంటి భరత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలను హామీల పేరుతో ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

**-ఒక్క కాలువ నిర్మాణంలో రూ.160 కోట్ల దోపిడీకి తెరతీసిన జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు**
**-కాంగ్రెస్ నాయకుల తీరుతో కంపెనీలు పారిపోతున్నాయి. మళ్లీ తెలంగాణలో బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం.**
**-బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.**





పరకాల జులై 27 (వుదయం ప్రతినిధి): పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్థాపించిన పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500మంది మహిళలకు గతంలో కుట్టు శిక్షణ ఇవ్వడం జరిగింది. వారందరికి ఆదివారం పరకాల లలిత కన్వెన్షన్ హాల్లో పరకాల, నడికూడ మండలాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్లు పపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. మెగా టెక్స్టైల్ పార్క్ సమీపంలో కాలువ నిర్మించడానికి జనవరి నెలలో రూ.137 కోట్లతో టెండర్లు పిలిచి టెండరింగ్ పూర్తి అయినప్పటికీ, ఆ పనికి తట్టెడుమట్టికూడ పోయకుండానే మార్చి నెలలో అదే పనికి ఎస్టిమేషన్ సరిపోదంటు మరో రూ.160 కోట్లు పెంచుతూ రీటెండర్స్ పిలవడంలో మతలాబేంటంటు కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒక కాలువ నిర్మాణంలో సుమారు రూ.160 కోట్ల దోపిడీకి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు తెరలేపారని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే దోపిడి అని ఆ దండుపాళ్యం మూఠా ఆటలు ఆడనివ్వమంటు కాంగ్రెస్ నాయకులపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. ఓరుగల్లుకు తల మానికమైన ఆజాంజాహీ మిల్లు గత పాలకుల పుణ్యమా అని మూతపడిందన్నారు.ఎంతో నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులు ఆజాంజాహి మిల్లు మూతపడ్డాక, పొట్ట చేత పట్టుకుని ఇతర రాష్ట్రాలకు వలస పోయిన చరిత్రను మరువలేమన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత చేనేత కార్మికుల నైపుణ్యాని గుర్తించి, వలసలు నివారించాలని, స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పం వరంగల్ కేంద్రంగా ఆజాం జాహీ మిల్లుకు బదులుగా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నిర్మించుకోవడం జరిగిందన్నారు. అప్పటి ఎమ్మెల్యేగా ధర్మారెడ్డి టెక్స్టైల్ పార్క్ నిర్మాణం కోసం రైతులను ఒప్పించి 1500 ఎకరాల భూమి సేకరించడం జరిగిందంటూ ధర్మారెడ్డి కృషిని కొనియాడారు. 2023లో తీవ్ర కరోనా కాలమైనప్పటికి, అనేక కంపెనీలతో చర్చించి కైటెక్స్, యంగ్ ఇండియా, గణేశా వంటి ఎన్నో కంపెనీలను ఒప్పించు టెక్స్టైల్ పార్క్ కు తీసుకురావడం జరిగిందన్నారు.ప్రస్తుతం కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో పలు కంపెనీలలో 25వేల మందికి ఉద్యోగ కల్పించనున్నట్లు కంపెనీలు ప్రకటిస్తే, కాంగ్రెస్ నాయకులు పైరవీల పేరుతో చేస్తున్న బెదిరింపులను తట్టుకోలేక కంపెనీలు పారిపోతున్నాయన్నారు. అధికారంలోకి రావడానికి ముందు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో అనేక హామీలు ఇచ్చి, ఏ ఒక్కటి నెరవేర్చని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. వ్యవసాయ కూలీ మహిళలకు రూ. 2500, రూ.4 వేల పెన్షన్, తులం బంగారం, ఉచిత గ్యాస్ పంపిణీ, అన్నీ ఉత్త మాటలు గానే మిగిలాయన్నారు. ఉచిత బస్సు మాత్రం అమలు చేసి మొత్తం ఎగవేస్తామంటే చూస్తూ ఊరుకోకూడదంటు మహిళలనుద్దేశించి ప్రసంగించారు. జరుగబోయె స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ఆదరించి అక్కున చేర్చుకోవల్సిన అవసరం ఉందన్నారు.మీరు చూపించే ఆదరణ చూసిన కాంగ్రెసు నాయకులకు దిమ్మ తిరిగి ఒళ్ళు దగ్గర పెట్టుకోని పనిచేసేలా ఉండాలన్నారు. ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, దాస్యం వినయ్ భాస్కర్, శంకర్ నాయక్, నన్నపనేని నరేందర్, గండ్ర వెంకటరమణారెడ్డి ,మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మరావు, ఏనుగు రాకేష్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుర్ల వెంకన్న, మేడిపెల్లి శోభన్, మాజీ ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం, పరకాల మాజీ ఏఎంసీ చైర్మన్ బండి సారంగపాణి, కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు పరకాల మండలం అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్, మాజీ జడ్పీటిసి సిలువేరు మొగిలి, బిఆర్ఎస్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం.

**-స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి.**

పరకాల జులై 27 ( వుదయం ప్రతినిధి ): నర్సక్కపల్లి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు జంక్కాజువ్వ కుమారస్వామి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం అయినది, ఈ సమావేశానికి నడికుడా మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మండల సమన్వయ కమిటీ సభ్యులు, కుండ్ల మలహాల్ రావు ఈర్లచిన్ని, మాజీ జడ్పీటీసీ కోడెపాక కర్ణాకర్ హాజరు అయ్యారు. ఈ కార్యక్రమం లో నర్సక్కపల్లి ప్రధాన కార్యదర్శి రాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు సాంబారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఆవుల సుమన్, తిరుపతి రెడ్డి, సురేందర్, కోడెపాక ప్రశాంత్, రవి, సాంబారెడ్డి, సదయ్య, రాజు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాబోవు స్థానిక సంస్థలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరు ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారంగా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి ప్రతి కార్యకర్త కార్యనిర్వాహకరణలో భాగంగా కృషి చేయాలని కోరారు.గత 19 నెలలలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన పథకాల ను ప్రతి ఇంటికి చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని చర్చించడం అయినది, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200యూనిట్ల కరెంట్2లక్షల రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇళ్ళు. ఇలా ప్రభుత్వం చేపట్టిన ప్రతి పతాకం గూర్చి చేర్చడం జరిగింది.

# పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ. కేటీఆర్ కి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు.



పరకాలజులై 27 (వుదయం ప్రతినిధి: ఆదివారం రోజున పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో లలిత కన్వెన్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు కేటీఆర్ , పోచంపల్లి ఫౌండేషన్ చైర్మన్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ 8వవార్డ్ మాజీ కౌన్సిలర్ అడప రాము చేతుల మీదుగా 8వ వార్డుకు చెందిన శిక్షణ అభ్యర్థులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.. లబ్దిదారులు మాట్లాడుతూ వారి కుటుంబానికి చేయూతగా ఈ కుట్టు మిషన్లు ఇచ్చినందుకు గాను మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ కి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కి, మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కి, స్థానిక మాజీ కౌన్సిలర్ అడప రాము కి కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ అధ్యక్షుడు అడప రఘుపతి, బాధరగాని రాకేష్, లాండే రాజు, అడపసురేష్ మరియు వార్డు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# పునరావృత్తమావుతే సహించేది లేదు.

## –గురుకులాలలో కేర్ టేకర్ల వైఫల్యం.
## –బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు.



నాగర్ కర్నూల్ జూలై 27(వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలో కూత వేటు దూరంలో ఉన్న బీసీ గురుకుల పాఠశాలలో సుమారు 100 మంది విద్యార్థుల వరకు కలిసిత ఆహారం తినడం వల్ల అస్వస్థతకు గురి కావడం జరిగిందని ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతే సహించేది లేదని బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు అన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాష్ట్ర అధికార ప్రతినిధులు దిలీప్ ఆచారి కట్టా సుధాకర్ రెడ్డి తో పాటు స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని దీనివల్ల ప్రతినిత్యం ఎక్కడో ఒకచోట ఇలాంటి సంఘటనలో చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు చెల్లించి గురుకులాలలో కేర్ టేకర్లను నియమించిన వారు నిర్లక్ష్యం చేయడం పులిసిన ఆహార పదార్థాలను అందించడం వల్లే ఒక్కసారిగా విద్యార్థులు కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రిలో చేరినట్లు తమ దృష్టికి తీసుకువచ్చారని వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పట్టణ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ నాయకులు నరేష్ చారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# ఉయ్యాలవాడ గురుకుల పాఠశాల ఘటనపై కఠిన చర్యలు,

## –జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ జూలై 27 (వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి భోజనం చేసిన అనంతరం విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటనపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రాథమిక విచారణ ఆధారంగా క్యాటరింగ్ కాంట్రాక్టును రద్దు చేస్తూ, డిప్యూటీ వార్డెన్‌పై శాఖాపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. పాఠశాల సమర్థవంతమైన నిర్వహణ కోసం త్వరలోనే కొత్త ప్రిన్సిపల్‌ను నియమించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి అవసరమైన అన్ని చర్యలను జిల్లా యంత్రాంగం చేపట్టిందని కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సుప్రీంకోర్టులో అప్పీలు చేస్తాం.



జగిత్యాల జులై 27 (వుదయం ప్రతినిధి) పెన్షన్ మొత్తంలో కమ్యుటేషన్ పెన్షన్ కింద ముందే తీసుకున్న ఎక్కువ మొత్తం రికవరీకి 15 ఏళ్ల సమయాన్ని నిర్దేశించే ప్రభుత్వ నిబంధనను సవాల్ చేస్తూ పెన్షనర్లు (రిటైర్డ్ ఉద్యోగులు) దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసిందని దీనిపై సుప్రీంకోర్టు లో అప్పీలు చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తెలిపారు 11 ఏళ్ల 3 నెలల కాలంలోనే అసలు వడ్డీని రికవరీ చేయాలన్న పెన్షనర్ల అభ్యర్ధనను హైకోర్టు తిరస్కరించిన నేపథ్యంలో సుప్రీంకోర్టు లో అప్పీలు చేస్తామని పెన్షనర్ల సమాచారం కోసం తెలిపారు

# సివిఆర్ భవనంలో నేడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



జులై 27 (వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్ర సివిఆర్ భవన్ లో నేడు జరిగే పంచాయతీ రాజ్ సంఘటన్ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ హాజరై విజయవంతంగా చేయాలని ధన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరి సోమవారం నారాయణపేట జిల్లా సివిఆర్ భవన్ లో జరిగే సమావేశానికి నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి పేట మాజీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి జిల్లా అధ్యక్షులు కే ప్రశాంత్ రెడ్డి పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ కోఆర్డినేటర్ రవికుమార్ హాజరవుతారని ఆయన అన్నారు గతంలో ఎంపిటిసిలు జెడ్పిటిసిలు గ్రామ సర్పంచులు ఉప సర్పంచ్లు సింగల్ విండో మరియు వార్డ్ మెంబర్స్ తో పటు కాంగ్రెస్ కార్యకర్తలు అందరు హాజరు అయ్యి సమావేశాన్ని విజయవంతంగా చేయాలని కోరారు

# గల్ఫ్ కార్మికునికి కాంగ్రెస్ శ్రేణుల ఆర్థిక చేయూత



ధర్మపురి జులై 27(వుదయం విలేకరి): మండలంలోని నేరెళ్ళ గ్రామానికి చెందిన ఎలిగేటి నాగరాజు గల్ఫ్ లో ప్రమాదవశాత్తు పడిపోవడంతో కాలు,చేతికి గాయాలకు గురై నేరెళ్ల లో తమ నివసంకి చేరుకోగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసారపు బాలగౌడ్, మండల అధికార ప్రతినిధి జాజాల రమేష్,బైరి గణేష్,మార్కెట్ కమిటి డైరెక్టర్ మెరుగు పరశు రాం,మాజీ ఎంపీటీసీ ఇంద్రాల మల్లే శం, ఉపాధ్యక్షుడు జుంజురు.అశోక్, చకినం. వెంకటే శం, మామిడిపెల్లి గోపాల్ నాగరాజు నివాసానికి వెళ్లి 20వేల500 రూపాయల నగదు, 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసారు. ఆర్థిక చేయూత అందించినందుకు నాగరాజు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దొడ్లపాలు సెంటర్ ను ప్రారంభోత్సవం చేసిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



మధిర జూలై 27 (వుదయం ప్రతినిధి):మధిర వైఎస్ఆర్ సర్కిల్, పూర్ణ ఆటోమొబైల్స్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన దొడ్లపాల సెంటర్ ను డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ప్రారంభోత్సవం చేసినారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు పాల్గొన్నారు

# మధిరలో ఘనంగా గంగమ్మ బోనాలు.



మధిర జూలై 27 (వుదయం ప్రతినిధి): సాంప్రదాయ బద్ధంగా ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో మధిర యాదవ బజార్ చెందినవారు మంచి వర్షాలు పడి పంటలు బాగా పండాలని ప్రార్థిస్తూ గంగమ్మ కు బోనాలను సమర్పిస్తారు. వారి సాంప్రదాయంలో భాగంగా శ్రావణ ఆదివారాన్ని పురస్కరించుకొని మధిర యాదవ బజార్ వారు గంగమ్మకు బోనాలు సమర్పించేందుకు బయల్దేరారు.

# దోస్త్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రారంభం




మధిర జూలై 27 (వుదయం ప్రతినిధి): డిగ్రీ బీఏ, బీఎస్సీ, బీకాం కోర్సుల్లో 2025,26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం దోస్త్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం అయిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ విద్యా సంవత్సరం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరటానికి ఇది చివరి అవకాశం అని విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.దోస్త్ ప్రత్యేక విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ జూలై 25 నుంచి జూలై 31 వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశముందని తెలిపారు. ఆగస్ట్ 3వ తేదీన దోస్త్ ప్రత్యేక విడత సీట్ల కేటాయింపు ఉంటుందని, ఆగస్ట్ 3 నుంచి 6వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని, ఆగస్ట్ 4 నుంచి 6వ తేదీ వరకు కాలేజీల్లో కన్ఫర్మేషన్ రిపోర్టు చేయాలని కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఇందిర సూచించారు.

# అప్రైజర్ల సమస్యలు పరిష్కరించాలి



జన్నారం, జూలై 27(వుదయం విలేఖరి) అప్రైజర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని శ్రీరాముల గంగాధర్ కోరారు.ఆదివారం రోజున మంచిర్యాల పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ఆవరణలో మంచిర్యాల,ఆసిఫాబాద్ జిల్లాల ఎస్ బీ ఐ ఆర్బీఓ( రీజినల్ బ్రాంచ్ ఆఫీసర్) ల బ్రాంచ్ గోల్డ్ అప్రైజర్( ప్రభుత్వ బ్యాంకులలో బంగారు నాణ్యతను పరిశీలించే నిపుణులు) ల సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో అప్రైజర్ల సంఘం అధ్యక్షులుగా శ్రీరాముల గంగాధర్,ప్రధాన కార్యదర్శి కందుకూరి సతీష్,కోశాధికారి వెలిశోజు వెంకటేశ్వర్లు,గౌరవ సలహాదారుని గా కటుకోజ్వల వేణు,ఉపాధ్యక్షులు గా నరేందర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అప్రైజర్లు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల జూలై 27 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణ విదిత్ రెడ్డి గార్డెన్ లో ఆదివారం జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు నూతన వధూవరులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# గోవిందపూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా నర్రా రాజు

శాయంపేట 27 (వుదయం ప్రతినిధి) మండలంలోని గోవిందపూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా నర్ర రాజు ఏక గ్రీవంగా ఎన్ని కయ్యారు. గతంలో ఎన్నికైన దాసి శ్రవణ్ సోషల్ మీడియా కన్వీనర్ గా నియమితులు కావడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి అధ్యక్షురాలు జ్యోతి, పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాజు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, కొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు మేకల వెంకన్న, నాయకులు గజ్జెల రాజు, ఆకుల లక్ష్మణ్, అమ్మ అశోక్, కొమ్ముల శివ, ఆకుతోట రవి, చింత నిప్పుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) అధ్యక్షునిగా మిరియాల రాజయ్య

వెల్దండ జూలై 27( వు దయం ప్రతినిధి) టీయూడబ్ల్యూజే (ఐజేయు) మండల నూతన కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ జిల్లా టీయూడబ్ల్యూజే( ఐజేయు) అధ్యక్షులు విజయకుమార్ అధ్యక్షతన నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా మిర్యాల రాజయ్య (వుదయం పత్రిక విలేఖరి,) ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి శ్రీనివాస్( మన తెలంగాణ) ఉపాధ్యక్షులు వెల్దండ రామకృష్ణ( వార్త) కోశాధికారి పూరి రమేష్( ఆదాబ్ హైదరాబాద్) కార్యవర్గ సభ్యులు బికుమాండ్ల శ్రీనివాస్ (ప్రజా దర్బార్), నరసింహ (దిశా) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు వార్త ఉమ్మడి జిల్లా స్టాపర్ బచ్చు రామకృష్ణ,, ఐజేయు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చేగురి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు మోహన్, పాశం యాదగిరి, జిల్లా ఈసీ నెంబర్ గంగ దారి మల్లేష్ (మెట్రో) తంబాలు యాదవ్ (సూర్య) నూకం శ్రీనివాస్ (సాక్షి) తోపాటు పలువురు పాల్గొన్నారు అనంతరం నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శి కార్యవర్గ సభ్యులను జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ నాయకులు బచ్చురామకృష్ణ లు మార్కెట్ చైర్మన్ ఉమామల మనీలా సంజీవ యాదవ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు అభినందించారు పాత్రికేయుల సమస్యల పట్ల కృషి చేయాలని మండల కమిటీ కార్యవర్గానికి సంపూర్ణ సహకారం అందజేస్తామని వారు పేర్కొన్నారు



# తిరుమలమ్మకు నివాళు లర్పించిన రాజ్ కుమార్ రెడ్డి

నారాయణపేట జూలై 27(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుజ్జురు హన్మిరెడ్డి మాతృమూర్తి కీ.శే. తిరుమలమ్మ దశదినకర్మ ఆదివారం నారాయణపేట నియోజకవర్గం కోయిలకొండ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోని వారి స్వగృహం వద్ద జరిగింది. దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి కీ.శే. తిరుమలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో హన్మిరెడ్డి, కుటుంబ సభ్యులు రాము, ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నర్సింహనాయుడు, మన్నె గోపాల్, ఎం.సంతోష్, నందుకుమార్, అశోక్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా కాలా సుమేర్ జైన్ జన్మదిన వేడుకలు.


మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి): డోర్నకల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కాలా సుమేర్ జైన్, జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలా సుమేర్ జైన్, అబిమానులు కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా కాలా సుమేర్ జైన్ మాట్లాడుతూ... నా 65,వ జన్మదిన సందర్భంగా, సోషల్ మీడియా ద్వారా వాట్సాప్ గ్రూప్ లో, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు మీరు నా మీద చూపిన ప్రేమ జీవితాంతం మర్చిపోను అన్నారు.. నా చివరి శ్వాస వరకు నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా వంతుగా సహయ సహకారాలు అందచేస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా. కాంగ్రెస్ నాయకులు తారాచందు. మాదా శ్రీనివాస్. మైన్ పాషా. స్వామి. మనోజ్ కుమార్ జైన్. ఏపూరి రమణ. సర్వయ్య. సుశీల్ కుమార్ జైన్. కిషన్. బుట్టి విజయ్. దాసరి నాని. కొత్త యాకయ్య. ఆనంద్ కుమార్ జైన్. ఆకాష్. తదితరులు పాల్గొన్నారు



# కోరుట్ల ఎమ్మెల్యే ను పదవి నుండి తొలగించి ప్రాసిక్యూట్ చేయాలి.

-తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ కు ఫిర్యాదు.
-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు





కోరుట్ల జూలై 27 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని అసభ్య పదజాలంతో దూషించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని వెంటనే పదవి నుంచి తొలగించి ప్రాసిక్యూట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు పాక్స్ ద్వారా ఫిర్యాదు చేశారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోషల్ మీడియాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ని ఉద్దేశంచి అసభ్య పదజాలంతో మాట్లాడుతూ వీడియో పోస్ట్ చేశారని శాసనసభ్యుడు రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఈ విధంగా మాట్లాడడం అత్యంత దురదృష్టకరమైన విషయమని కల్వకుంట్ల కుటుంబం మొత్తం తెలంగాణ సంస్కృతి భాషకు బద్ధ శత్రువులుగా మారారన్నారు టిఆర్ఎస్ నాయకుల టెలిఫోన్లు ఈ ప్రభుత్వం టాపింగ్ చేస్తుందని సంజయ్ అసత్య ఆరోపణలు చేస్తున్నాడని తెలంగాణ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల టెలిఫోన్ టా పింగ్ చేసింది ఎవరు అనేది జగమెరిగిన సత్యం అని టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నాయకులతో పాటు ప్రభుత్వ ఉన్నత అధికారులు సినిమా పరిశ్రమకు సంబంధించిన వాళ్ళ టెలిఫోన్లు కూడా టాపింగ్ చేసిన కేసు బయటకు వచ్చిందని కానీ ఈరోజు కల్వకుంట్ల సంజయ్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం టెలిఫోన్ టాపింగ్ చేస్తుందని ఆరోపించడం దొంగే దొంగగా పట్టుబడి దొంగా దొంగా అని అరిచినట్టు ఉందన్నారు ముఖ్యమంత్రి గురించి మాట్లాడే భాషా పరిజ్ఞానం లేదా మీకు నెలలో కనీసం ఐదు రోజులైనా నియోజకవర్గంలో ఉండకుండా హైదరాబాదులోనే గడిపే నువ్వా మాట్లాడేది అని అన్నారు ఎన్నికలకు ముందు కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికలు నెగ్గిన అనంతరం నీ నిజ స్వరూపాన్ని బయట పెట్టుకుంటున్నావ్ సంజయ్ అని అన్నారు నియోజకవర్గానికి కేవలం చుట్టపు చూపుగా వస్తున్నావని అన్నారు భారత రాజ్యాంగం పట్ల కల్వకుంట్ల సంజయ్ కి ఏమాత్రం అవగాహన లేదని శాసనసభ్యుడిగా తన విధులు ఏమిటో ఈరోజు వరకు అయన కు తెలువయదని నియోజకవర్గంలో సమస్యలు అభివృద్ధి పట్ల ఏమాత్రం అవగాహన లేదని దాంతో పాటు నోరు తెరిస్తే అసభ్య పదజాలంతో మాట్లాడుతాడని ఒక ముఖ్యమంత్రి పట్ల ఒక ఎమ్మెల్యే ఏ విధంగా మాట్లాడాలో కూడా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కి తెలయదని ఇలా ముఖ్యమంత్రిని ఉద్దేశించి అసభ్య పదజాలంతో మాట్లాడి అ గౌరవ పరిచిన ఎమ్మెల్యే సంజయ్ ని వెంటనే పదవి నుండి తొలగించి ప్రాసిక్యూట్ చేయాలని పిర్యాదు లో జువ్వాడి కృష్ణారావు తెలంగాణ శాసనసభ స్పీకర్ ను కోరారు ఈసమావేశంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎంఎ నయి యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్ పాషా వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏఆర్ అక్బర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నజ్జు చిట్యాల లక్ష్మీనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాసిద్ కాంగ్రెస్ పార్టీకి వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హుస్నాబాద్ పట్టణంలో నూతన రేషన్ కార్డులు, CMRF, కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ.

-బీసీ రవాణా శాఖ మినిస్టర్ పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ (వుదయం)జూలై: 27 సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శుభం గార్డెన్ లో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా హుస్నాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, %జవీ=ఖీ%, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ "గత 10 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లాకు 26 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసింది. హుస్నాబాద్ మండలంలో 1279 మందికి కొత్త కార్డులు మంజూరయ్యాయి. పాత కార్డుల్లో కలిపి 5600 మందికి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించబోతున్నాం," అని తెలిపారు.గత పదేళ్లలో హుస్నాబాద్ మండలంలో ఒక్క ఇల్లు కూడా రాకపోగా, ఇప్పుడు 310 ఇండ్లు మంజూరయ్యాయి. అవసరమైన వారికి మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆడబిడ్డల కోసం ఉచిత కరెంట్, సోలార్ యూనిట్లు, ఇందిరమ్మ క్యాంటీన్లు, %=జ% బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఆరోగ్య రక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేశారు. హుస్నాబాద్ మండలంలోని 21 సంఘాలకు 13 రకాల స్టీల్ సామగ్రి పంపిణీ చేశారు. వనమహోత్సవం ద్వారా ప్రతి ఇంట్లో తులసి, జమ, నిమ్మ, మునగ, కరివేపాకు మొక్కలు నాటాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. హైమవతి మాట్లాడుతూ "ఇందిరమ్మ ఇండ్ల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూసిన లబ్ధిదారులు ఇప్పుడు ఇంటి నిర్మాణం ప్రారంభించారు. త్వరగా నిర్మాణం పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు జరపాలి, అని సూచించారు. అలాగే, మహిళా సంఘాలకు రూ. 8 కోట్ల విలువైన సోలార్ యూనిట్లు, రూ. 44 లక్షల వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కె. హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీఓ రామ్మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బలిశెట్టి శివయ్య, పౌర సరఫరాల అధికారి తనూజా, డిఆర్డీఏ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్ పట్టణంలోని శుభం గార్డెన్ లో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా హుస్నాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, %జవీ=ఖీ%, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లాకు 26 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసింది. హుస్నాబాద్ మండలంలో 1279 మందికి కొత్త కార్డులు మంజూరయ్యాయి. పాత కార్డుల్లో కలిపి 5600 మందికి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించబోతున్నాం," అని తెలిపారు. గత పదేళ్లలో హుస్నాబాద్ మండలంలో ఒక్క ఇల్లు కూడా రాకపోగా, ఇప్పుడు 310 ఇండ్లు మంజూరయ్యాయి. అవసరమైన వారికి మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆడబిడ్డల కోసం ఉచిత కరెంట్, సోలార్ యూనిట్లు, ఇందిరమ్మ క్యాంటీన్లు, %=జ% బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఆరోగ్య రక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేశారు. హుస్నాబాద్ మండలంలోని 21 సంఘాలకు 13 రకాల స్టీల్ సామగ్రి పంపిణీ చేశారు. వనమహోత్సవం ద్వారా ప్రతి ఇంట్లో తులసి, జమ, నిమ్మ, మునగ, కరివేపాకు మొక్కలు నాటాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. హైమవతి మాట్లాడుతూ "ఇందిరమ్మ ఇండ్ల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూసిన లబ్ధిదారులు ఇప్పుడు ఇంటి నిర్మాణం ప్రారంభించారు. త్వరగా నిర్మాణం పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు జరపాలి," అని సూచించారు. అలాగే, మహిళా సంఘాలకు రూ. 8 కోట్ల విలువైన సోలార్ యూనిట్లు, రూ. 44 లక్షల వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కె. హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీఓ రామ్మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బలిశెట్టి శివయ్య, పౌర సరఫరాల అధికారి తనూజా, డిఆర్డీఏ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రాధాన్యతతో కూడిన పదవులు దక్కుతాయి

-మంత్రి శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి జులై 27(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీలో ప్రాధాన్యత కలిగి పదవులు దక్కుతాయని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు ఆదివారం రాత్రి నూతనంగా నియమితులైన కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతగాని తిరుమల సమ్మయ్య తోపాటు కమిటీ సభ్యులు మంత్రిని కలిసి సన్మానించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు రాబోయే కాలంలో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుందని కాంగ్రెస్ శ్రేణులకు తెలిపారు పదవులు ఆశించిన నాయకుల ఇంటి వద్దకు వెళ్లి వారితో కలిసి మాట్లాడాలని పదవులు వచ్చిన సమయంలో అందరిని హుందాగా కలుపుకొని పార్టీ కోసం పనిచేయాలని సూచించారు ప్రతిపక్ష పార్టీ నాయకులు విమర్శించినప్పుడు అదే స్థాయిలో నాయకులు కార్యకర్తలు మాట్లాడాలని ఆదేశించినట్లు తెలిసింది ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు,,మహాదేవపూర్ పి, ఏ,సి,ఎస్, చైర్మన్ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కూ0 అశోక్, నూతనంగా నియమికులైన కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్రహ్మ రెడ్డి, డైరెక్టర్లు ఇర్షాద్, పోతా రామకృష్ణ, ములకల శ్రీనివాసరెడ్డి, గోమాస సడవలి, దాసరి సంతోష్, రామగుండం శ్రీనివాస్, పిల్లమారి రమేష్, మహేష్, తిరుపతిరావు, జటోత్ రాజారాం నాయక్, పాగే రాజయ్య, ముక్క శ్రీనివాస్, నడిపెల్లి భారతి లు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పరిశీలించిన,

-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి,

నాగర్ కర్నూల్ జూలై 27 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి ఆదివారం సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. అస్వస్థతకు గురైన విద్యార్థుల వివరాలను తెలుసుకొని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు.విద్యార్థులకు ఇలాంటి సమస్యలు మళ్లీ రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌కు సూచించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం అందించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థుల వసతులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని డిఎంహెచ్వో స్వరాజ్యలక్ష్మికి ఆదేశించారు. ఈ సందర్శనలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, బీసీ గురుకుల పాఠశాలల కార్యదర్శి సైదులు, డిఎంహెచ్వో స్వరాజ్యలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలోపాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

-అర్హులైన పేదవారి సొంతింటి కలను నెరవేర్చడమే ధ్యేయంగా.



రాయపర్తి జులై 27 (వుదయం ప్రతినిధి): పట్టణానికి చెందిన మచ్చస్వరూప,మల్యాలశోభారాణి,ఎనగందుల కవిత,జంపాల లక్ష్మి,సరికినేని నర్సమ్మ లకు మంజూరైన ప్రజాపాలన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమం పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విన రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులు,స్థానిక నాయకులతో కలిసి మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు,ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరగకుండా ప్రభుత్వం పని చేస్తుందన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలలు నిజం చేస్తుందని,అర్హులు ఎవ్వరైనా ఇండ్ల మంజూరు కాకపోతే ఆందోళన చెందవలసిన అవసరం లేదని అర్హులందరికీ ప్రభుత్వం తప్పక ఇండ్లు మంజూరు చేస్తుందనిఆయనపేర్కొన్నారు,నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని ఎంతో కృషి చేస్తున్నారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు చారిత్రాత్మకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మచ్చ నిలయ్య,ఆకుల సురేందర్రావు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్,పిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,మాజీ రాయపర్తి పట్టణ ఉప సర్పంచ్ ఎండి మహిమూద్,గారే బిక్షపతి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఎండి నయీమ్,మండల నాయకురాలు కాంచనపల్లి వనజరాణి, ఎండి ఉస్మాన్, మల్యాల నరసింహామూర్తి, ఉబ్బనిఅశోక్,కసరబోయినసాయిలు,శ్రీనివాస్,ముద్రబోయిన వెంకన్న, రాయపర్తి పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్,గుండమాల వెంకన్న సరికినేని సోమన్న మరియు లబ్ధిదారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు మా బాధ్యత, విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థితిలోకి రాణించాలి,

-రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,

నాగర్ కర్నూల్ జూలై 27(వుదయం ప్రతినిధి): ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థినులు శృతి, మమత, దీపిక లను, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లతో కలిసి పరామర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు. ఎఈ సందర్భంగా మంత్రి విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత విద్యార్థినులకు ఉత్తమ వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు మంత్రి ఆదేశించారు. విద్యార్థినిల తల్లిదండ్రులతో మాట్లాడిన మంత్రి, ప్రభుత్వం వారి పిల్లల ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ వహిస్తుందని భరోసా ఇచ్చారు. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు ఉయ్యాలవాడ లో ఉన్న మహాత్మ జ్యోతిబా గురుకుల పాఠశాలను సందర్శించారు.పాఠశాల వంటగది, పరిసరాలను వంట సామాగ్రిని, ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు గురుకుల పాఠశాలలో విద్యార్థినీలతో మాట్లాడుతూ, విద్యార్థినీలు అసూయ, భయాలు దూరం చేసి భవిష్యత్తుపై దృష్టి సారించాలని, ప్రభుత్వంగా మేము మీతో ఉన్నాము. మీ ఆరోగ్యం, విద్య రెండు మాకెంతో ప్రాధాన్యతైనవి మీరు బలంగా ఉండాలి, చదువులో మెరుగ్గా ఉండాలని విద్యార్థినులకు స్ఫూర్తిదాయక గీతాలను తన చరవాణి ద్వారా వినిపించి ఉత్సాహం కలిగించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ. విద్యార్థుల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు మా ప్రభుత్వ బాధ్యత అని, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.గురుకుల పాఠశాలలో జరిగిన ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను పెంచి, ఎంత ఖర్చు చేస్తుందని, స్థానిక సిబ్బంది అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మెరుగైన భోజన వసతులు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. పరిశుభ్రత వాతావరణం లో వంటలు వండి విద్యార్థులకు మెరుగైన వసతులు నాణ్యమైన భోజనం వసతిని కల్పించాలని మంత్రి అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ గా చర్యలు చేపట్టాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు వెంట బీసీ గురుకులాల సెక్రటరీ సైదులు, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, డిఎంహెచ్ఓ, స్వరాజ్యలక్ష్మి, డిఇఓ రమేష్ కుమార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.



# నాగపంచని వేడుకలు ఆహ్వాన పత్రిక అందజేత.

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జూలై 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ మహాదేవ స్వామి దేవాలయంలో తేదీ 29 7 2025 మంగళవారం నిర్వహించే నాగపంచమి వేడుకల్లో పాల్గొనాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కు ఆహ్వాన పత్రాన్ని అందజేసిన ఆలయ కమిటీ చైర్మన్ నరేష్ వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య మహాదేవ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కార్తిక భరద్వాజ శర్మ శ్రీనివాస్ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏ ఆర్ అక్బర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం చేతగానితనం, నిర్లక్ష్యం వల్లే ఫుడ్ పాయిజన్ కేసులు

**-మాజీ మంత్రి హరీష్ రావు**



నాగర్ కర్నూల్ జూలై 27(ప్రజాప్రభ ప్రతినిధి) ప్రభుత్వం చేతగానితనం, నిర్లక్ష్యం వల్లే ఫుడ్ పాయిజన్ కేసులు జరుగుతున్నాయని మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఆదివారం నాడు జిల్లా కేంద్రం లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి కలుషితాహారంతో అస్వస్థతకు గురైన విద్యార్థినిలను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితినిఅడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తినడం వల్ల 111 మంది పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరం, దురదృష్టకరం.ప్రభుత్వం చేతగానితనం వల్ల, నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. మేము వస్తున్న విషయం తెలుసుకొని హడావుడిగా పోలీసులను పెట్టి పిల్లలను తీసుకొచ్చి హాస్పిటల్లో చేర్పించారు. ఇంకొంతమంది విద్యార్థులకు చేతికి క్యానులు తోనే చెట్టు కింద కుర్చీలో కూర్చోబెట్టి చికిత్స అందిస్తున్నారు. ఎందుకు దాచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. పిల్లలకు మంచి భోజనం పెట్టకుండా, వారికి సరైన వైద్యం అందించకుండా ఎందుకు హడావిడిగా తీసుకొచ్చారు. ఈ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇలాంటి ఘటనలే జరుగుతున్నాయి. ఇదే నాగర్ కర్నూలు జిల్లాలో మొన్న పెద్దకొత్తపల్లి హాస్టల్లో విషపూరిత ఆహారం తిని ఆసుపత్రి పాలయ్యారు.జగిత్యాల, భద్రాద్రి కొత్తగూడెంలో విషాహారం తిని ఆసుపత్రిపాలయ్యారు. హుస్నాబాద్ బీసీ గురుకుల పాఠశాలలో ఎలుకలు కొరికి విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారు. ప్రతిరోజు పేపర్లో, టీవీల్లో ఏదోచోట గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆసుపత్రుల పాలైన వార్తలు చూడవలసి వస్తున్నది. 20 నెలల రేవంత్ రెడ్డి పాలనలో వందమంది గురుకుల విద్యార్థులు చనిపోయారు.వందమంది విద్యార్థులు చనిపోయినా మీ గుండె కరగదా రేవంత్ రెడ్డి. గురుకుల విద్యార్థుల గురించి పట్టించుకోవా? బావి భారత పౌరులైన ఈ విద్యార్థుల భవిష్యత్తుపైన మీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా?పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టడం కూడా చేతకాదా ఈ ప్రభుత్వానికి.రేవంత్ రెడ్డి బాలల దినోత్సవం నాడు ఎక్కడైనా ఫుడ్ పాయిజన్ అయితే అధికారులను సస్పెండ్ చేస్తా అని ప్రగల్భాలు పలికాడు. రేవంత్ రెడ్డి.. నువ్వే విద్యాశాఖ మంత్రివి. నీ సొంత జిల్లా మహబూబ్ నగర్ లో విద్యార్థులు ఆస్పత్రి పాలైతే కూడా స్పందించవా.అందాల పోటీల్లో లక్ష రూపాయలకు ప్లేట్ భోజనం పెట్టావు. అందాల భామలను చూడడానికి అందాల పోటీలకు ఐదుసార్లు పోయావు. మరి అనారోగ్యానికి గురైన ఈ పిల్లలను చూడడానికి ఆసుపత్రికి రావా..ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలు ఆసుపత్రి పాలైతుంటే వాళ్ళని పరామర్శించాలని ఎందుకు మీకు అనిపించదు రేవంత్ రెడ్డి. వారికి మంచి భోజనం పెట్టాలని ఎందుకు నీకు అనిపించదు. కేసీఆర్ అనవాళ్ళు మారుస్తా అంటే ఏమిటి రేవంత్ రెడ్డి. ఆనవాళ్లు మార్చడం అంటే విద్యార్థుల గురుకుల నుండి టీసీలు తీసుకుని వెళ్లిపోవడమా.ఆనవాళ్లు మార్చడం అంటే గురుకుల పిల్లలను ఆసుపత్రి పాలు చేయడమా? ఈ పిల్లలను పొట్టన పెట్టుకోవడమా? కేసీఆర్ 284 గా ఉన్న గురుకులాలను 1,023 గురుకులాలకు పెంచింది. 1,60,000 మంది ఉన్న గురుకులాల్లో కేసీఆర్ ఆరు లక్షల మంది విద్యార్థులు చదివే సౌకర్యాలు కల్పించారు. రేవంత్ రెడ్డి గురుకులాలను ఆగం చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు పెడతా అని డబ్బా కొట్టిన రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాల్లో ఒక ఇటుక పెట్టింది లేదు. ఒక స్కూల్ కట్టింది లేదు. ఉన్న గురుకుల విద్యార్థులకు అన్నం పెట్టకుండా ఏడిపించే పరిస్థితి ఉంది రాష్ట్రంలో.ఒక విద్యార్థి తల్లి రూప అనే మహిళ నన్ను కలిశారు. వారు బండెై గుట్ట గ్రామం కొల్లాపూర్ నుంచి వచ్చారు.నిన్న వారి బిడ్డ కలుషిత ఆహారం తిని ఆసుపత్రిపాలైందని తెలిసి వచ్చింది. ఆదివారం రోజు విద్యార్థులకు పెట్టవలసింది పూరి, చపాతీ. కానీ ఉదయం పెట్టింది సాంబారు అన్నం. ఆ సాంబార్లో కూడా పురుగులు వచ్చాయని ఆ తల్లి స్వయంగా చూసి చెప్పింది. గురుకులాల్లో మెనూ కూడా ఈ ప్రభుత్వం పాటించడం లేదు.ప్రతిరోజు ఏదో ఒక జిల్లాలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు అన్ని జిల్లాలో రోజుకి 100 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన సంఘటన.ఆరు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేసి వారి జీవితాలతో రేవంత్ రెడ్డి చెలగాటమాడుతున్నాడు. పిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడకండి. బీఆర్ఎస్ మీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూస్తూ ఊరుకోదు..మళ్ళీ గురుకుల బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం.హ్యూమన్ రైట్స్ కమిషన్ వారు సుమోటోగా తీసుకొని రాష్ట్రంలో గురుకుల హాస్టల్స్ లో జరుగుతున్న సంఘటనలపై విచారణ చేయాలి. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రెండు చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాం.. సుమోటో గా కేసు తీసుకోండి.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోండి. బీసీ హాస్టల్లో ఇంకా బెడ్ షీట్స్ రాలేదు. కాస్మోటిక్ బిల్లులు రాలేదు. కొన్ని హాస్టల్లో ఇంకా విద్యార్థులకు బట్టలు కూడా రాలేదు.ప్రభుత్వ పాఠశాలలో రేవంత్ రెడ్డి హయాంలో విద్యార్థుల సంఖ్య తగ్గింది.ఆత్మ విమర్శ చేసుకో రేవంత్ రెడ్డి.. రాజకీయాలు ఉంటే ఎన్నికలప్పుడు చేసుకుందాం. కేసీఆర్ మీద, మా మీదన కోపం ఉంటే కేసులు పెట్టు కానీ విద్యార్థులను ఇబ్బంది పెట్టకు.నీ రాజకీయాల కోసం పిల్లల భవిష్యత్తుతో ఆడుకోవద్దని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అన్నారు ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే లు మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజు, లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# వరంగల్, హనుమకొండ జిల్లాలను ఒకే జిల్లాగా ఏర్పాటు చేయాలి

**- ఉత్తర తెలంగాణ అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దాలి**
**- పౌర సమాజం, రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు డిమాండ్**



హనుమకొండ, జూలై 27(ప్రజాప్రభ జిల్లా ప్రతినిధి) : హనుమకొండ, వరంగల్ జిల్లాలను కలిపి ఒకే వరంగల్ జిల్లాగా ప్రకటించాలని కోరుతూ ఆదివారం హనుమకొండ నక్కలగుట్ట హరిత కాకతీయ హోటల్ లో తెలంగాణ ఉద్యమకారుల వేదిక, ఫోరం ఫర్ బెటర్ వరంగల్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన చర్చా వేదికలో జాతీయ పార్టీల జిల్లాల నాయకులు, పుర ప్రముఖులు మేధావులు పాల్గొన్నారు. సభకు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ అధ్యక్షత వహించగా పుల్లూరు సుధాకర్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ వరంగల్ హనుమకొండ రెండు పరస్పరం పూరకాలని రాష్ట్ర అభివృద్ధిలో వరంగల్ ఆరు జిల్లాలన్నీ వెనుకబడి పోయాయని రాజకీయ నాయకులు చొరవ చూపాలని అన్నారు. వరంగల్, హనుమకొండ లు ఒకదాని అభివృద్ధితో మరొకటి ముడిపడి ఉన్నాయని చెప్పారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాను అభివృద్ధి కాకుండా రాజకీయ చైతన్యం ఎదగకుండా గత పాలకులు విభజించారని అన్నారు. పౌర సమాజం చైతన్యంతో హనుమకొండ జిల్లాను వరంగల్ జిల్లాలో కలపాలన్నారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలిపి వరంగల్ జిల్లాగా మార్చాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వాలని మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ డాక్టర్ టి. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వాసులు వరంగల్ జిల్లా గతం, వర్తమానం, భవిష్యత్తు ను గుర్తుంచుకోవాలని దాని రాజకీయ చైతన్యాన్ని ఉనికిని చరిత్రను అభివృద్ధి గతిని కాపాడుకోవాలని గత పాలకులు జిల్లాను ఆశాస్త్రీయంగా విభజించి అభివృద్ధిని అడ్డు కున్నారన్నారు.సీనియర్ రాజకీయ నాయకులు, సామాజిక విశ్లేషకులు కన్నెబోయిన రాజయ్య యాదవ్ మాట్లాడుతూ గత పాలకులు కొంటెతనంతో కుట్రబుద్ధితో వరంగల్ ఉమ్మడి జిల్లాను అశాస్త్రీయంగా విభజించి దీని సమగ్ర అభివృద్ధిని అడ్డుకున్నారనీ అన్నారు. అన్ని జిల్లాల కంటే వరంగల్ నగరం వెనుకబడిందన్నారు. వరంగల్ వాసులు పట్టాదారులని, హనుమకొండ వాసులు ఉమ్మడి రాష్ట్రంలో చుట్టు ప్రక్కల నాలుగు జిల్లాల నుండి వలస వచ్చినవారని గుర్తుంచుకోవాలని అన్నారు. వరంగల్ వ్యాపార పారిశ్రామిక కేంద్రమని హనుమకొండ ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థల కేంద్రమని అర్థం చేసుకోవాలన్నారు. వరంగల్, హనుమకొండ విభజించడం వలన వరంగల్ ఉమ్మడి జిల్లాకు ఉన్న న్యాయ వ్యవస్థ తన శక్తిని కోల్పోయిందని అన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి హనుమకొండ వరంగల్ జిల్లాలను కలపడమే ఏకైక మార్గమని అన్నారు. జిల్లా మార్క్సిస్టు కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు ఎం. చుక్కయ్య మాట్లాడుతూ వరంగల్ హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజలలో గూడు కట్టుకొని ఉన్నదని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పరిసరాల ప్రాంతాల్లో వివిధ రకాల పరిశ్రమలను అభివృద్ధి చేయాలని రెండు జిల్లాలను కలపాలని అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తున్నదని వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపడం ప్రజల కోరిక అని భాజపా హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అన్నారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలిపి కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేయాలని న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు నూనె అప్పారావు అన్నారు. సీనియర్ కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకులు అబూబకర్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు రెండు జిల్లాలను కలపడానికి ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్ నాయకత్వం సహకరిస్తుందని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ సీనియర్ అధ్యాపకులు, చరిత్రకారుడు ప్రొఫెసర్ విజయబాబు మాట్లాడుతూ ప్రపంచ గుర్తింపు పొందిన చరిత్ర సంస్కృతి కలిగిన వరంగల్ ట్రైసిటీని ఒకే జిల్లాలో తిరిగి నిర్మాణం చేయడం ఆ విధంగా అభివృద్ధి చేయడం అవసరమన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకులు చిల్ల రాజేంద్రప్రసాద్ అడ్వకేట్, ప్రముఖ రచయిత తెలంగాణ మేధావి పొట్టపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వరంగల్ జిల్లా ప్రాధాన్యతను పునరుద్ధరించాలనీ అన్నారు. డాక్టర్ చింతం ప్రవీణ్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యాపకులు మాట్లాడుతూ రెండు జిల్లాల కలిపి వరంగల్ జిల్లాగా మార్చడానికి ముందు ఈస్ట్ వరంగల్ అభివృద్ధి ప్రణాళికను ప్రజల ముందు పెట్టాలని కోరారు. ప్రముఖ విద్యావేత్త గంటా రామ్ రెడ్డి మాట్లాడుతూ పౌర సమాజం వివేకవంతంగా ఆలోచించి విభజించబడిన పట్టణాన్ని తిరిగి ఒకే జిల్లాగా మార్చాలని కోరారు. వరంగల్ పారిశ్రామికంగా వ్యాపార పరంగా అభివృద్ధి చెందిందని, దానిని మరింత ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని కోరారు. చాపర్తి కుమార్ మాట్లాడుతూ వరంగల్ ఈస్ట్ అభివృద్ధి ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలనీ అన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ రెడ్ క్రాస్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రిటైర్డ్ అధ్యాపకులు బాబురావు, సామాజికవేత్త సోమ రామమూర్తి, సాయిని నరేందర్, రైతు సంఘం నాయకులు సోమిడి శ్రీనివాస్ తో పాటు అనేకమంది ఉద్యమకారులు సామాజికవేత్తలు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా రైతులు అప్రమత్తంగా ఉండాలి



జయశంకర్ భూపాలపల్లి జులై 27(ప్రజాప్రభ ప్రతినిధి) భూపాలపల్లి జిల్లాలోని రైతులు వాతావరణ ఆధారిత వ్యవసాయనికి సంబంధించి అప్రమత్తంగా ఉండాలని రైతులకు భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి బాబు సూచనలను తెలుపుతూ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని వీలైనంత వరకూ త్వరగా పొలం నుండి తీయవలని తెలిపారు రానున్న రెండు రోజులలో తేలికపాటి నుండి ఓ మోస్తరు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో పురుగు మరియు కలుపు మందుల పిచికారీ, పై పాటు ఎరువులను అంధించటం మరియు పంట పెట్టుకోవడం తాత్కాలికంగా వాయిదా వేయాలి అన్నారు.భారీ వర్షాల సూచన ఉన్నందున మురుగు నీటి కాలువలను ఏర్పాటు చేసుకోవాలి.ఉరుములు మరియు మెరుపులతో కూడిన అధిక వర్ష సూచనలు ఉన్నందున రైతులు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలని తెలిపారు అదేవిధంగా రైతుల చెట్ల కింద నిలబడరాదు మరియు మేకలు గొర్రెలు పశువులను కూడా చెట్ల కింద ఉంచరాదని పేర్కొన్నారు ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకున్న రైతులు పచ్చిరొట్టు పంటలను భూమిలో కలియదున్ని దమ్ము చేసుకోవడం ప్రారంభించుకోవాలి. దుమ్ము చేసుకున్న సమయంలో ఒక 50 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్ వేసినట్టయితే అది తొందరగా కుల్లడానికి అవకాశం ఉంటుంది కావున రైతు సోదరులు గమనించగలరు అని సూచించారు వర్షాలు తగ్గిన తరువాత, ఇప్పటి వరకు నారు వేసుకోని రైతాంగం ఇప్పుడు కురిసిన వర్షాలను సద్వని వినియోగం చేసుకొని పొలాలను దమ్ము చేసి నేరుగా వరి వెదజల్లే పద్ధతిలో గాని లేదా డ్రం సీడర్ ద్వారా వరి పంటను నేరుగా విత్తే పద్ధతిలో వరిని వేయవలెను. దీని ద్వారా 10 నుంచి 15 రోజుల ముందుగానే పంట కోతకు వస్తుంది అంతేకాకుండా 12 కిలోలు విత్తనం ఎకరానికి సరిపోతుందని నేరుగా విత్తె పద్ధతిలో స్వల్ప కాలిక సన్నగింజ రకాలను (120-125 రోజులు) ఎంచుకోవాలి అని ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన ప్రత్తిలో వడ తెగులు తేలికగా ఆశించవచ్చు.వర్షాలు తగ్గిన తరువాత వడ తెగులు సోకిన మొక్కల మొద్దల్ల దగ్గర 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం వారం వ్యవధిలో రెండుసార్లు మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి. అలాగే పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన మల్టీ కె ఒక కిలో ఎకరానికి లేదా 500 ఎంఎల్ నానో యూరియా ఎకరానికి 200 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసినట్టే తగిన ఫలితం ఉంటుందని రైతులు గమనించాలని సూచించారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

బెల్లంపల్లి, జూలై 27 (ప్రజాప్రభ ప్రతినిధి): ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఆర్. పి. గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సంబరాలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, బెల్లంపల్లి మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డు గల అభ్యర్థులు పథకాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, రేషన్ కార్డు లేని వారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వాటితో పాటు కార్డులో సభ్యుల చేర్పుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. మీ -సేవా కేంద్రాల ద్వారా నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. పాత రేషన్ కార్డులలో పేర్లు కలిగి ఉండి, వివాహం అనంతరం నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా ముందు తమ పాత రేషన్ కార్డులో వివరాలు తొలగించుకోవాలని తెలిపారు. వివరాల తొలగింపు అనంతరం నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను ఆర్.ఐ., తహసిల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ స్థాయిలలో పరిశీలించి మంజూరు కొరకు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మండలంలో 1 వేయి 509 నూతన రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, 2 వేల 806 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్పించడం జరిగిందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అందని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఒక రేషన్ కార్డు నుండి ఒక విద్యుత్ కనెక్షన్ కు మాత్రమే పథకం వర్తిస్తుందని తెలిపారు. 500 రూపాయలకు రాయితీ సిలిండర్ పథకంలో ఆధార్ అనుసంధానమైన బ్యాంకు ఖాతాలో రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రస్తుతం 70 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థుల హాజరు శాతాన్ని 100 శాతానికి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 3 వేల నుండి 3 వేల 500 మంది విద్యార్థులు పాఠశాలలలో చేరుతుండగా, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది పిల్లలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళలను సమన్వయం చేసుకుంటూ పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయాలలోని హాల్ ను స్వయం సహాయక సంఘాల సభ్యులు అవసరం మేరకు వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు.



రాష్ట్రంలోని మిగతా జిల్లాల కంటే మహిళా శక్తి భవన్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారతకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బెల్లంపల్లిలో 25 కోట్ల రూపాయలు స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని, 2024- 25 సంవత్సరానికి గాను 6.76 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు,రుణభీమా పథకంలో 13 మందికి 30.17 లక్షల రూపాయలు, ప్రమాద భీమా క్రింద 4 మందికి 40 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. స్త్రీ నిధి పథకంలో 16.49 కోట్ల రూపాలు లక్ష్యం కాగా 6.8 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో బెల్లంపల్లిలోని 47 వేల 500 మంది రైతుల ఖాతాలను 70 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. గృహ జ్యోతి పథకంలో 32 వేల 891 మందికి లబ్ధి చేకూరిందని, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు పథకం కొరకు 300 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, 4 వేల 565 రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలుచేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందించి ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామని తెలిపారు.అనంతరం స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం చెక్కులు, రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు, గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేశారు. అంతకుముందు స్వయం సహాయక సంఘాల మహిళల చే ఏర్పాటు చేసిన వివిధ వంటకాల స్టాల్స్ ను పరిశీలించారు.తదనంతరం జిల్లా కలెక్టర్ బెల్లంపల్లి మండల కేంద్రంలోని 100 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్ లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి జులై 27( ప్రజాప్రభ ప్రతినిధి): మండల కేంద్రంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి బాల్యమిత్రుడు అయిత యాకయ్య తల్లి అయిత కంతల సోమక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఫౌండేషన్' ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యం, 5కేజీ ఆయిల్ క్యాన్ ను, నిరుపేద కుటుంబనికి చెందిన ఉడుంబా రాణి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్' ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను, పానేషి తండ గ్రామపంచాయతీలో బాలు నాయక్ ఇటీవల మరణించగా వారి కుటుంబానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం 5కేజీ ఆయిల్ కాన్, పేర్కవేడు గ్రామంలో గారే పెద్ద కొమురయ్య ఇటీవల మరణించగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యము 5 కేజీ ఆయిల్ క్యాన్,ఇటీవల అనారోగ్యం తో హాస్పిటల్ లో చికిత్స తీసుకొన్న గద్దల ఎల్లయ్య ను పరామర్శించి, ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం నాలుగు కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, మండల నాయకులు బందెల బాలరాజ్,గాదె రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్, భూక్య బద్రు నాయక్, చిన్నాల రాజబాబు, గజావెల్లి ప్రసాద్, సుధాకర్, రామ్, ఎండి యూసఫ్, సంకినేని ఎల్లస్వామి,ఉబ్బని సింహాద్రి చిన్నల ఉప్పలయ్య, పోగులకొండ వేణు, ఎండీ అక్బర్, చందు మల్లేష్, చందు సతీష్, కుంటా రాంబాబు, పెద్దగోళ్ళ రాజు, పీరని వెంకన్న, రాజు, బండారి అశోక్, కస్రాబోయిన కుమార్, ఎండీ యకూబ్, మైస వెంకటేశం,ఉబ్బని మధు, పిరని రాజా రమేష్, గారే నరేష్, గుండె రాకేష్,గారే విష్ణు ,లి తదితరులు పాల్గొన్నారు.

# రైతుబీమా పథకంలో సీనియర్ సిటీజెన్లనూ చేర్చాలి.

### –సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



జగిత్యాల జులై 27 (వుదయం ప్రతినిధి) రైతు బీమా పథకంలో సీనియర్ సిటీజన్స్ రైతులను సైతం చేర్చాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు రైతు భరోసా పోర్టల్ ప్రకారం జగిత్యాల జిల్లాలో 2.48 మంది రైతులున్నారని కాగా రైతు బీమా పథకంలో మాత్రం ఆ సంఖ్య చాలా తక్కువగా ఉందన్నారు జిల్లాలో ఏటా రైతు బీమా పథకంలో 19 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకున్న రైతులే అర్హులు కాగా 60 నుంచి 80 ఏళ్ల వరకున్న సీనియర్ సిటిజెన్లయిన రైతులను సైతం ఈ సారి చేర్చేలా చర్యలు తీసుకుంటే రైతులకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు వినతిపత్రం సమర్పించామన్నారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి ఎండి యాకూబ్ కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శి పి ఆశోక్ రావు కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం సంయుక్త కార్యదర్శులు రాజ్ గోపాల్ చారి దిండిగాల విఠల్ రైతు నాయకురాళ్ళు జలజ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# స్వయం ఉపాధి కల్పించుకొని ఆర్థికంగా ఎదగాలి

### –కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



వెల్దండ జూలై 27 (వు దయం ప్రతినిధి) యువత స్వయం ఉపాధి కల్పించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలో ని బొల్లంపల్లి చౌరస్తా ప్రక్కన నూతనంగా నిర్మి స్తున్న ఫంక్షన్ హాల్ కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు..యువత సోయం ఉపాధి ద్వారా ఆర్థికంగా పైకి ఎదగాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా ఉం టుందని అన్నారు.ఫంక్షనల్ నిర్వాహకులు ఆలంపల్లి కృష్ణ, శ్రీనివాస్, రాజ్ మహమ్మద్, రమేష్ లను ఎమ్మెల్యే అభినందించి శాలువాలతో సన్మానించారు.ఈ కార్య క్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ ఉమా సంజీవ్ కుమార్ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతి రెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాజీ ఎంపీపీ జయప్రకాష్ కాంగ్రెస్ నాయకులు పర్వత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి మట్ట వెంకటయ్య గౌడ్ మాజీ సర్పంచ్ అపర్ణ తిరు మల్ రావు మాజీ ఎంపిటిసి హనుమంత్ నాయ క్ నాయ కులు పుల్లయ్య శేఖర్ కృష్ణారెడ్డి శంకర్ నాయక్ ఎండి రషీద్ హరికిషన్ నాయక్ కార్డు రామ్ అరుణ్ నాయక్ ఆంజనే యులు లక్ష్మణ్ తిరుపతి రెడ్డి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశానికి అబ్దుల్ కలాం చేసిన సేవలు స్పూర్తిదాయకం



జయశంకర్ భూపాలపల్లి జులై 27(వుదయం ప్రతినిధి) భారతదేశానికి అబ్దుల్ కలాం చేసిన సేవలు స్పూర్తిదాయకం అని ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు ముజాహిద్ ఖాన్, అమీన్, ఖమర్ పాషా, అన్నారు ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి వేడుకలను మహాదేవపూర్ మండల ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలో ని వివేకానంద విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశానికి చేసిన సేవలు ఆయన జీవితం నిజంగా స్పూర్తిదాయకమని అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం నిరుపేద తమిళ్ ముస్లిం కుటుంబంలో జన్మించి శాస్త్రవేత్తగా భారత రాష్ట్రపతిగా దేశానికి విశిష్టమైన సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు.డాక్టర్ కలాం భారతదేశంలో అత్యున్నత పౌర పురస్కారాలతో అనేక అవార్డులు, గౌరవాలు అందుకున్నారు. పద్మభూషణ్, పద్మ విభూషణ్ ,భారతరత్న అనే అత్యున్నతమైన పౌర పురస్కారాలు ఆయనకు దక్కాయి అని అన్నారు. చివరగా 2017 జూలై 27న షిల్లాంగ్లో ఒక ఉపన్యాసం చేస్తూనే ఆయన తుది శ్వాస విడిచారని ఆయన జీవితం, దేశానికి చేసిన సేవలు భారతీయ యువతకు ఎప్పటికీ స్పూర్తినిస్తూనే ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం అభిమాని ఇర్షాద్ కురైషి,మైనారిటీ నాయకులు అజ్మత్ అలీ, సాజిద్ అలీ.ఇంతియాజ్ బేగ్. రెహ్మాన్ ఖాన్ .సయ్యద్ షమీమ్, తదితరులు పాల్గొన్నారు.

# బుధరావుపేట గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక.

### –గ్రామ పార్టీ అధ్యక్షుడిగా లింగిడి వెంకటేశ్వర్లు.



ఖానాపురం జూలై 27 (వుదయం ప్రతినిది): నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల అనుసారం మండలంలోని బుధరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా లింగిడి వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు తెలిపారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు,.గౌరవ అధ్యక్షులుగా బిక్కి మురళి, పసునూరి సోమయ్య, గుండు సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడుగా లింగిడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎస్.కె ఖాదర్ పాషా, చెడిపాక చిన్నయకయ్య, ప్రధాన కార్యదర్శి నరగోని సమ్మయ్య, కార్యదర్శి కోడి శ్రీశేలం, కోశాధికారులు ఓర్సు యకాంతం, ఒరుగంటి శ్రీను వీరితోపాటు 15 మందిని కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, మండల కార్యనిర్వాహణ అధ్యక్షుడు వల్లే శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.కె లాల్ సాహెబ్, కార్యదర్శి పులిగిల్లా నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ సభ్యుడు గిరగని నర్సయ్య, నాయకులు దేవినేని వేణుకృష్ణ, కార్యదర్శి పల్స ప్రశాంత్, బొల్లం హరీష్, నగరబోయిన మహేష్ యాదవ్, ఎస్.కె నజీర్, కట్లోజు శివచారి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

### –ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి జూలై 27 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ పాత బస్టాండ్ కూడలి వద్ద జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ సేవాదళ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హిమాలయ రెడ్డి మిక్స్ కాంక్రీట్ వర్క్స్ ను ప్రారంభోత్సవం.

### –కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు





మెట్ పల్లి జూలై 27 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మండలం మారుతి నగర్ లో హిమాలయ రెడీమిక్స్ కాంక్రీట్ వర్క్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా విచ్చేసిన జువ్వాడి నర్సింగరావును హిమాలయ రెడీమిక్స్ కాంక్రీట్ వర్క్స్ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు హిమాలయ రెడీమిక్స్ కాంక్రీట్ వర్క్స్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల నియోజకవర్గ రాజకీయ పద్మశాలి ఐక్యత సమావేశం.

### –ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి జూలై 27 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గ రాజకీయ పద్మశాలి ఐక్యత సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగనన ద్వారా అది సాధ్యమవుతుందన్నారు కావున ప్రతి బీసీ కులగణనకు మద్దతు ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ హొదాల నాయకులు కార్యకర్తలు పద్మశాలి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి జూలై 27 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆడెపు రమణ కుమారుడి వివాహం ఆదివార జరగగా ఇట్టి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ఇట్టి వివాహ వేడుకల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు యూనియన్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



వెల్దండ జూలై 27 (వు దయం ప్రతినిధి) టీయూడబ్ల్యూజే( ఐజేయు) నూతనంగా ఎన్నుకున్న మండల నూతన కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభినందించారు ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులుగా మిర్యాల రాజయ్య, ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెల్దండ రామకృష్ణ, కోశాధికారి పూరి రమేష్, జిల్లా యూనియన్ ఈసీ మెంబర్ గంగాధర్ మల్లేష్, సీనియర్ జర్నలిస్టులు, తంబాలు యాదవ్, నూకం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు బికుమాండ్ల శ్రీనివాస్, నరసింహ ముదిరాజులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మార్కెట్ చైర్మన్ సంజీవ్ కుమార్, తో కలిసి శాలువాలు కప్పి అభినందించారు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య రథసారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్ట్ అందరూ ప్రజా సమస్యలను పత్రికల ద్వారా నిష్పక్షపాతంగా రాయాలని సూచించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వత్ రెడ్డి, జయప్రకాష్, వెంకట్ రెడ్డి,, పుల్లయ్య, హరి కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



జయశంకర్ భూపాలపల్లి జూలై 27(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి విలాస్ రావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఐటీ పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు అంబటిపల్లి గ్రామానికి చెందిన,పుట్ట రాజయ్య,రాజనాల స్వామి,అర్కా ధర్మక్క, ఇటీవల మరణించాగా వారి మూడు కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 5000/–రూపాయల చొప్పున మొత్తం 15000/ –రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు ఈ సమస్య వచ్చినా కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుంద బాధితులకు భరోసా కల్పించినట్లు తెలిపారు

# కేంద్ర ప్రభుత్వ పథకాల సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



జులై 27 అశ్వరావుపేట, (వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా వినియోగించుకోవడం కోసం జిల్లా అభివృద్ధి సమన్వయ పరిశీలన కమిటీ సమావేశం కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడింది ఈ సమావేశంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రాఘురామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ , పలువురు ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఈ సమావేశంలో గ్రామీణాభివృద్ధి, రహదారులు, విద్య, ఆరోగ్య రంగాల్లో పురోగతిపై అధికారులు ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు ప్రతి పథకం గ్రామస్థాయికి చేరేలా సమన్వయ చర్యలు తీసుకుంటున్నామని ప్రజల అవసరాలను అర్థం చేసుకొని సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తున్నామని పేర్కొన్నారు ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత మరింత వేగం పెంచాలని అధికారులకు సూచించారు విభిన్న శాఖల మధ్య సమన్వయం ద్వారా అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుంతుందని అన్ని శాఖల అధికారుల మధ్య సమన్వయం ఉండాలన్నారు ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే అధికారుల సహకారం చాలా అవసరం ఉందన్నారు.

# అక్రమ చొరబాటుదారుల ఓట్ల తొలగింపు హర్షనీయం

### –బిజెపి పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్



నారాయణపేట టౌన్ జూలై 27(వుదయం ప్రతినిధి): రోహింగ్యాల, బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారుల ఓట్లు తొలగించడం పట్ల నారాయణపేట పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.తొలగించిన రోహింగ్యాల ఓట్లకు నిరసనగా కాంగ్రెస్ ఎంపీలు ప్లకార్డులు పట్టుకొని నిరసన చేయడం పై దేశభద్రతపై కాంగ్రెస్ పార్టీకున్న చిత్తశుద్ధిని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ తీవ్రంగా ఖండించారు.దేశంలోని నలుమూలల అల్లర్లు రేకెత్తించడానికి రోహింగ్యాలను కాంగ్రెస్ పార్టీ, తృణముల్ కాంగ్రెస్ లే పెంచి పోషించి ఇట్టి ఓటు బ్యాంకు ద్వారా బెంగాల్, అస్సాం తదితర రాష్ట్రాలలో అధికారంలోకి రావాలనే హేయమైన చర్యలను అవలంబించడం కాంగ్రెస్ పార్టీ డిఎన్ఏ లోనే ఉందని పేర్కొన్నారు. ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ కుటిల నీతిని తిప్పి కొట్టడానికి,దేశ ప్రజల భద్రతా దృష్ట్యా ఎన్ ఆర్ సి,యు సి సి లాంటి చట్టాల ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వీటిని దేశ ప్రజలంతా స్వాగతిస్తున్నారని, రాబోవు రోజుల్లో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలు, బంగ్లాదేశ్ చొరబాటు దారులను గుర్తించి దేశ ప్రక్షాళన చేయడం తథ్యమని పేర్కొన్నారు. అక్రమంగా చొరబాట్ల ద్వారా దేశమంతా నివసిస్తున్న రోహింగ్యాల ఫేక్ ఓట్లను ఎన్నికల కమిషన్ గుర్తించి వాటిని తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దేశాన్ని కాపాడాలంటే అక్రమ చొరబాటు దారులను గెంటివేయడానికి ప్రతి ఒక్కరు నడుము బిగించి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# హిమాలయ రెడ్డి మిక్స్ కాంక్రీట్ వర్క్స్ ను ప్రారంభోత్సవం.

### –కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి జూలై 27 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మండలం మారుతి నగర్ లో హిమాలయ రెడీమిక్స్ కాంక్రీట్ వర్క్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విచ్చేసియగా హిమాలయ రెడీమిక్స్ కాంక్రీట్ వర్క్స్ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు హిమాలయ రెడీమిక్స్ కాంక్రీట్ వర్క్స్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# చక్కని ఆరోగ్యం

## ప్రతి వర్కింగ్ మదర్ ఎందుకు స్పా సమయం కలిగి ఉండాలి



తల్లిగా రేపు చేయాల్సిన పనుల కోసమే ఈరోజు సగం రాత్రి సమయం గడిచిపోతుంది. మీ కుటుంబానికి ఉదయం తినే ఇడ్లీకి కావాల్సిన పదార్థాలను కూడా రాత్రే సిద్ధం చేసుకోవాలి. ఉన్న కొద్ది సమయంలోనే చాలావరకు మీ పిల్లల హోమ్ వర్క్, ఇతర ప్రాజెక్టులకు సమయం కేటాయించాల్సి వస్తుంది. ఇక మీకు నచ్చిన టీవీ కార్యక్రమం చూడాలని అనుకున్నా, మీ జీవిత భాగస్వామితో మాట్లాడాలని అనుకున్నా మీకు ఉండే సమయం కొద్ది నిమిషాలు మాత్రమే. ఉద్యోగం, కుటుంబం... ఈ రెండే ప్రపంచంగా చూసుకునే ప్రతి భారతీయ మహిళ కూడా పరాక్రమం చూపించే ఎనిమిది చేతులు ఉన్న దేవతలే అని చెబుతూ ఉంటారు. నిజమే, ఆ దేవతల తరహాలోనే ఏక కాలంలో అన్ని పనులు ఈ వర్కింగ్ మదర్స్ చక్కబెడుతూ ఉంటారు. అయితే దేవతలు అయినా సరే, నిరంతరం తమ పరాక్రమం చూపించాలంటే మధ్య మధ్యలో కాస్త విశ్రాంతి, ఉత్తేజం కలిగించే సమయం కీలకం. వర్కింగ్ మదర్స్ నిరంతరం పనిలో పడి అలసిపోకుండా రాత్రి లేదా ఉదయం తమను తాము ఉత్సాహపరుచుకోవడానికి తగిన సమయం కేటాయించుకోవాలి. ఉన్న కొద్ది సమయంలోనే ఈ చిన్న చిట్కాలు పాటిస్తే ఖచ్చితంగా వారికి ఉపశమనం లభిస్తుంది.నిర్మలంగా (ప్రశాంతంగా) మొదలుపెట్టండిఉదయం పూట కొద్ది నిమిషాల పాటు ధ్యానం (మెడిటేషన్) చేస్తే రోజు మొత్తం మీరు ప్రశాంతంగా, నిర్మలంగా పని చేసుకుంటారు. శ్వాస వ్యాయామాలు, కొద్ది నిమిషాల పాటు యోగ మరియు ఏకాగ్రతతో దీర్ఘంగా శ్వాస పీల్చి వదలడం ద్వారా ఒత్తిడిని జయిస్తారు. చాలా కాలంగా వస్తున్న ఈ పాత పద్ధతుల ద్వారా మెడ, నడుము, భుజం వంటి నొప్పులు కూడా దూరం అవుతాయి. అంతే కాదు, జుట్టుతో పాటు చర్మ సౌందర్యాన్ని మెరుగు పరుస్తాయి. ముడతలు, మచ్చల నుంచి శరీరాన్ని కాపాడుతాయి. వీటితో పాటు కుటుంబ సభ్యులు, ఆఫీసులో ఉండే సహచరులతో మాట్లాడే తీరులో ఆహ్లాదించదగ్గ మార్పును మీలో గమనిస్తారు.ప్రతిరోజూ, 90 సెకండ్ల పాటు ముఖానికి మర్దన (మసాజ్) చేయండి. చేతి వేళ్లతో కళ్ల చుట్టూ జాగ్రత్తగా మర్దన చేయండి. దీని వల్ల కనుబొమ్మలు మరియు బుగ్గలు రిలాక్స్ అవడంతో పాటు ముఖ భాగంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. వేప వంటి సహజ సిద్ధమైన నూనెలతో మర్దన చేయడం ద్వారా కణాల పునరుజ్జీవంతో పాటు శరీరం యొక్క పైభాగం శుభ్రం అవుతుంది.జాగ్రత్త వహించండివర్కింగ్ మదర్‌గా రోజంతా పని ఒత్తిడి ఉంటుంది. అయితే నిరంతరంగా పని చేయకుండా మధ్య మధ్యలో విరామం తీసుకోండి. మధ్యాహ్న భోజన సమయంలో తులసి, వేప, కలబంద వంటి సహజసిద్ధంగా దొరికే సాధనాలతో ముఖబాగాన్ని శుభ్రపరుచుకుంటే అలసట తగ్గించడంతో పాటు, మీలో ఉత్తజాన్ని నింపుతాయి. ఇక మీరు ఎయిర్ కండిషనింగ్ సదుపాయం ఉన్న కార్యాలయంలో పని చేస్తూ ఉంటే, మీ చేతులు మృదుత్వాన్ని కోల్పోకుండా పసుపు, పాల మీగడ వంటివి వాడండి. వాటి వల్ల చర్మ సౌందర్యం పెరుగుతుంది.ఒత్తిడిని ఇలా తగ్గించుకోండి ( అన్ విండ్)గోరు వెచ్చని నీటితో స్నానం చేయడం వల్ల మీలో ఆందోళన, అలసట, ఒత్తిడి తగ్గుతాయి. మీరు స్నానానికి ఉపయోగించే నీటిలో ఆయుర్వేద సంబంధిత నూనెలు కలపండి. వీటి ద్వారా మీరు స్నానం చేసేటప్పుడు స్పా కు వెళ్లిన అనుభూతిని ఇంటిలోనే పొందుతారు. ఇవి పాటిస్తూనే మీకు ఇష్టమైన సంగీతం ఆస్వాదించండి. వారంలో ఒక రోజు మీ బాత్ టబ్‌ను గోరు వెచ్చని నీటితో నింపి అందులో ఉప్పు వేసి కలిపిన తర్వాత అందులో మీ పాదాలను పావు గంట (15 నిమిషాలు)సేపు ఉంచండి. అలసిపోయిన మీ పాదాలకు ఉపశమనం లభిస్తుంది.

మీకోసం మీరే సమయం కేటాయించుకోండిప్రత్యేకంగా సమయం కేటాయించి కాళ్లకు మర్దన చేసుకోండి.నొప్పుల నుంచి మీరు ఉపశమనం పొందే ఇతర మార్గాలను కూడా అన్వేషించండి. ఇక మీరు విశ్రాంతి తీసుకునే గదిలో మిమ్మల్ని మీరు ఉత్సాహపరుచుకునేలా అవసరమైన సదుపాయాలతో కొంత ప్రదేశాన్ని కేటాయించుకోండి.ముఖ్యంగా యోగాసనాల కోసం ఓ చాప, అవసరమైన క్రీములు లేదా మసాజ్ ఆయిల్స్ అందుబాటులో ఉంచుకోవాలి. సువాసనలు వెదజల్లే కొవ్వొత్తులు పెట్టడం ద్వారా గదిలో ప్రశాంతమైన వాతావారణం సృష్టించుకోవచ్చు.

మణికట్టు లోపలి వైపు భాగంతో పాటు, చేతి బొటనవేలు వద్ద ఉండే బంతులతో వ్యాయామం చేయడం ద్వారా అప్పటికప్పుడు ఒత్తిడిని జయించవచ్చు. ఈ చిన్న చిట్కాలు పాటించడం ద్వారా మీలోని ఒత్తిడి నుంచి ఉపశమనం పొంది రోజంతా ఉత్సాహంగా కనిపిస్తారు.ఉద్యోగం చేసే తల్లిగా (వర్కింగ్ మదర్) మీ పాత్ర అంత సులభమైనదేమీ కాదు. ఆఫీసు, ఇల్లు చూసుకోవడంలోనే సమయం గడిచిపోతుంది. అయినా ఉదయం లేదా రాత్రి కొద్ది సమయం మీకు కేటాయించుకుంటే మరుసటి రోజు ఆహ్లాదకరంగా, ఉత్సాహంగా ఉంటుంది. గుర్తుంచుకోండి, అందరి బాగోగులు చూసే దేవతైన మీరు, మీ గురించి కూడా మీ కోసం కొంత సమయం కేటాయించుకోండి.

## సంపూర్ణారోగ్యానికి 10 రకాలుగా ఉపకరించే వేపాకు



ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల అనారోగ్యాలను వేపాకు నివారించగలదని మీకు తెలుసా? లీవర్ ఆయుష్ ఆయుర్వేద నిపుణుడు, డా. మహేష్ టి.ఎస్ పంచుకున్న అభిప్రాయం ప్రకారం, "వేపాకు నోటికి చేదుగా ఉన్నప్పటికీ, అది మన శరీరానికి మాత్రం మధురంగా, సంరక్షించే విధంగా ఉంటుంది."

వాస్తవానికి, ఇప్పటి వరకు ఉన్న మొక్కల్లో వేపాకు ఒక బహుముఖ ప్రయోజనకరమైనది. ఆయుర్వేదం ప్రకారం, పలురకాల అనారోగ్యాలకు ఇది శక్తివంతమైన ఔషధం. 4500 సంవత్సరాల క్రితం నుండే దీనిని ఆరోగ్య ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారనేందుకు బలమైన ఆధారాలున్నాయి. పిత్త మరియు కఫ సంబంధిత సమస్యల నివారణకు ఆయుర్వేదం వేపాకులను ప్రధానంగా వినియోగిస్తున్నా, వీటితో మరెన్నో రకాల ముఖ్య ప్రయోజనాలున్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది, విషపదార్థాలను తొలగిస్తుంది, క్రిమి కాట్లు మరియు అల్సర్లకు చికిత్స చేస్తుంది, శరీరానికి హాని చేసే ఫ్రీ రాడికల్స్ ను నివారిస్తుంది, గాయాలు, కాలిన గాయాలు, ఇన్ఫెక్షన్లు మరియు ఇతర చర్మ సమస్యలను త్వరగా నయం చేస్తుంది, ఇన్ఫెక్షన్ కలిగించే బ్యాక్టీరియాను హతమార్చి రోగనిరోధక శక్తి కూడా పెంచుతుంది.ఇంకా చెప్పాలంటే వేపతో లెక్కలేనన్ని ప్రయోజనాలున్నాయి. వేపాకును మీ నిత్య జీవితంలో పది రకాలుగా ఉత్తమమైన రీతిలో వినియోగించి సంపూర్ణారోగ్యాన్ని ఎలా నిర్వహించుకోవచ్చు, ఆరోగ్యంగా ఎలా జీవించవచ్చనే దాని గురించి జాబితాను దిగువన ఇస్తున్నాం. 1. రోగనిరోధక శక్తి పెంచేందుకు

వేపాకు రోగనిరోధక శక్తిని అమితంగా పెంచుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుకునేందుకు వేపాకుల కషాయాన్ని తీసుకోవడం ద్వారా వాటిలోని యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీమైక్రోబియల్ లక్షణాలను పూర్తిగా గ్రహించవచ్చు. కేవలం కొన్ని వేపాకులను తీసుకుని వాటిని చితక్కొట్టి వాటికి కొంచెం వేడి నీటిని చేర్చి తాగండి. ఇది మీ సాధారణ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు సులభమైన మార్గం.2. శరీరంలో విష పదార్థాలు తొలగించుకోవడానికివిష పదార్థాలను తొలగించేదిగా అమోఘమైన పేరు తెచ్చుకున్న వేపాకు గురించి ఆయుర్వేదం చెపుతున్నదాని ప్రకారం, దానిలోని చేదు రుచి, శరీర జీవక్రియను అనుకూలపరచడం ద్వారా శరీరంలోని విష పదార్థాలను విసర్జించవేసే కాలేయం మరియు మూత్ర పిండాలను ఉద్దీపనం చేస్తుంది. . వేపాకులను పొడి చేసి, ఆవు నెయ్యితో కలుపుకుని తినవచ్చు. లేకపోతే, విషపదార్థాల తొలగింపునకు దానిని సప్లిమెంటుగా కూడా తీసుకోవచ్చు.3. ఆరోగ్యకర బ్లడ్ సుగర్ స్థాయిలను నిర్వహించుకోవడానికిమీ రక్తంలోని సుగర్ స్థాయిలను నిలకడగా ఉంచుకోవడంలో వేప ప్రభావవంతంగా ఉండగలదని మీకు తెలుసా? ఈ ఔషధంలోని రసాయన భాగాలు ఇన్సులిన్ స్వీకరణ నిర్వహణ వ్యవస్థను అనుకూలపరిచి, సరైన మోతాదులో ఇన్సులిన్ పొందేలా చేయడంలో చక్కని పాత్ర పోషిస్తాయి. కాబట్టి, వేపాకు మధుమేహులు ఇన్సులిన్ పై తక్కువగా ఆధారపడేలా చేయగలదు. ఏదేమైనా, దీని మోతాదు మరియు ఇతర అంశాలపై వైద్యుడిని సంప్రదించండి.4. జీర్ణకోశ వ్యవస్థను ఆరోగ్యకరంగా ఉంచుకోవడానికివేపాకు పేగుల్లోని వాపును తగ్గిస్తుంది, పుండ్లు, కడుపు ఉబ్బరం, తిమ్మిర్లు, మలబద్ధకంను తగ్గించి కడుపులో ఇన్ఫెక్షన్ ను నిరోధిస్తుంది. పరిపూర్ణమైన జీర్ణ, విసర్జక వ్యవస్థను మెరుగుపరుస్తుంది.5. కీళ్లవాతం చికిత్సకువేప యొక్క యాంటీ-ఇన్ఫ్లమేటరి లక్షణాలు కీళ్లవాతం చికిత్సకు గొప్పగా ఉపయోగపడతాయి. వేపాకు తైలం లేదా లేహ్యం నొప్పితో బాధించబడే కీళ్లు మరియు కండరాలపై రాయడం ద్వారా నొప్పి మరియు అసౌకర్యం నుండి ఉపశమనం కలిగించవచ్చు.6. నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి దాదాపు అన్ని నోటి ఆరోగ్య ఉత్పత్తుల్లో వేప సాధారణ దినుసు. వేప యొక్క యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు చిగుళ్ల వ్యాధులు మరియు నోటి దుర్వాసన కలిగించే బ్యాక్టీరియాను తొలగిస్తాయి. వేప నీటిని మౌత్ వాష్ గా ఉపయోగించవచ్చు. వేప పుల్లలను టూత్ బ్రష్ గా కూడా వాడుకోవచ్చు.7. చిన్నపాటి నేత్ర/దెవి సమస్యల నివారణకులేత వేపాకులను నీటిలో మరిగించి పూర్తిగా చల్లబరచండి. ఈ నీటిని మీ కళ్లను కడిగేందుకు వినియోగించడం ద్వారా మండుతున్న, ఎర్రబారిన లేదా అలసిపోయిన కళ్లకు చక్కని ఉపశమనం లభిస్తుంది. కొన్ని ఆకులను ముద్దగా చేసి దానికి తేనె జోడించి చెవి గడ్డలకు చికిత్స చేయవచ్చు. 8. అన్ని రకాల చర్మ రోగాల చికిత్సకువప్పు వేపాకులను తీసుకుని అవి మృదువుగా మరియు రంగు మారే వరకు నీటిలో మరిగించండి. ఆ నీటిని వడకట్టి, చల్లబరిచి ఒక సీసాలో భద్రపరచండి. దీనిని ప్రతిరోజూ స్నానం చేసే నీటిలో కలిపి వాడటం వల్ల మొటిమలు, చర్మ ఇన్ఫెక్షన్, శరీర దుర్వాసన లాంటివి నివారించవచ్చు. కొన్ని ఆకులను రుబ్బి వాటితో ఫేస్ ప్యాక్ వేసుకోవడం వల్ల మొటిమలు నివారించబడతాయి. సాధారణంగా, వేపాకు పేస్టు గాయాలు మరియు ఇతర చర్మ సంబంధిత అనారోగ్యాల నివారణకు ఉపయోగించబడుతుంది. వేపాకు నీరు అద్భుతమైన స్కిన్ టోనర్, దీనిని ఏదైనా కాలిన గాయంపై రాస్తే, అది త్వరగా మానిపోయేలా చేసి సదరు శరీర భాగాన్ని ఇన్ఫెక్షన్ మరియు అలర్జీల నుండి కాపాడుతుంది.9. జుట్టు సమస్యల నుండి బయటపడేందుకుమరిగే నీటిలో వేపాకులను వేయండి, అది చల్లబడిన తర్వాత మీ జుట్టును కడిగేందుకు వాడండి. ఈ మూలికలోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణం తలలోని పేలు, చుండ్రు, పొడి మాడు, జుట్టు రాలడం, జుట్టు జిడ్డుగా ఉండడం లాంటి సమస్యలను నివారిస్తుంది. ఇది మీ జుట్టును మృదువుగా, ఆకర్షణీయంగా మార్చుతుంది.10. క్రిమికీటకాలను పారదోలేందుకువేప అన్ని రకాల క్రిమికీటకాలను అద్భుతమైన రీతిలో పారదోలుతుంది. వేపతో నానబెట్టిన దూదిని మీ కిటికీ దగ్గర ఉంచడం లేదా వేపాకుల పొగ వేయడం ద్వారా క్రిములను పారద్రోలవచ్చు. దోమలతో పోరాటానికి ఇది ఒక ప్రకృతి సిద్ధ మార్గం.గమనిక: వేప శక్తివంతమైన మూలిక అయినందున, దీనిని పసిబిడ్డలకు, నవజాత శిశువులకు ఉపయోగించరాదు. అంతేకాకుండా, గర్భిణీలు, మూత్రపిండాలు లేదా కాలేయ సమస్యలతో బాధపడేవారు, మధుమేహులు వేప సప్లిమెంట్లను తీసుకునేముందు వైద్య నిపుణులను సంప్రదించాలి.

## మీ చిరునవ్వును మళ్లీ ఉత్తమం చేసుకోండి! పండ్లను తెల్లబడేలా చేసే 6 ఆయుర్వేద చిట్కాలు



మనలో చాలామంది ప్రతి ఉదయం మరియు రోజులో పలుమార్లు కాఫీ లేదా టీ తాగడానికి అలవాటు పడ్డారు.వాస్తవానికి, మనలో కొందరు వారి దంతాలను బ్రష్ చేసుకోవడానికి, మంచం దిగడానికి ముందే కాఫీ టీలను తాగడానికి ఇష్టపడుతుంటారు! దురదృష్టవశాత్తు, ఈ అలవాటు పళ్ళమీద అవాంఛనీయ గోధుమ రంగు మచ్చలు ఏర్పడటానికి దారితీస్తుంది, ఆ తరువాత అది బ్యాక్టీరియా కారక దంత క్షయం కలుగుతుంది.మీ చిరునవ్వు గురించి మీకు తక్కువగా నమ్మకం కలిగించడంతో పాటు ఆ మరకలు మీ పండ్ల ఆరోగ్యం మరియు చిగుళ్ల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. టీ, కాఫీ మరకల అవశేషాలపై ఆధారపడిన బ్యాక్టీరియా మీ నోటిలో అభివృద్ధి చెందడం వల్ల త్వరితంగా లేదా ఆలస్యంగా అయినా మీకు దంతక్షయం, చిగుళ్ల యొక్క మొత్తం ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేయవచ్చు.దానికితోడు, బ్యాక్టీరియా అధోకరణం చెడు శ్వాసను కలిగించేదిగా ఉంటుంది, ఈ చెడుశ్వాసను మనలో ఎవరూ కోరుకోరు. దీనికి కాఫీ %ల% టీలను మానేయడమే పరిష్కారమా?కాఫీ లేదా టీ మన ఆరోగ్యానికి హానికరం కాదని మీకు తెలుసా, వాస్తవానికి ఇవి మన శ్రేయస్సు కోసం ఉపయోగకరమని మీకు తెలుసా?కాబట్టి, దంత వైద్యం కోసం ఖరీదైన క్లినిక్ వద్ద ఖరీదైన అపాయింట్‌మెంట్ తీసుకోవాలా? లేదా మరింత సంపూర్ణమైనదాని ప్రయత్నించాలా? మనలో చాలామందికి, సమాధానం ఎల్లప్పుడూ ఎక్కువ సంపూర్ణమైనదిగా ఉంటుంది, ఎందుకంటే అంతర్లీనంగా మనమందరం దుష్ప్రభావాలు కలుగచేయని సహజసిద్ధ నివారణలను ఇష్టపడతాము. పండ్లనుండి కాఫీ మరియు టీ మచ్చలను వదిలించుకోవడంలో సాయపడే కొన్ని ఆయుర్వేద చిట్కాలు ఇక్కడ ఉన్నాయి.

వీటి వల్ల మరకలు పోవడమే కాకుండా నోటి సంరక్షణను రెట్టింపు చేయగలవు.చిట్కా ట 1: మీ వినియోగాన్ని తగ్గించండికాఫీని లేదా టీని రోజులో అనేకసార్లు తాగే అలవాటును తగ్గించుకోవడం అనేది దంతాల మరకలను ప్రభావవంతమైన రీతిలో తగ్గించుకునేలా చేసే గొప్ప మార్గం. ఉదాహరణకు, మీరు ఇప్పుడు 4 కప్పులను త్రాగితే, దానిని 3 కు తగ్గించి, ఆ తరువాత 2కు తగ్గించండి. "మితిమీరిన రీతిలో ఈ పానీయాల వాడకం వల్ల వాటిలోని ఉష్ణం మరియు రుక్షం లక్షణాలు పిత్త దోషానికి దారి తీస్తాయి. దాని వల్ల హైపర్ ఎసిడిటీ కలిగి పండ్లు రంగు కోల్పోయి పసుపుగా లేదా గోధుమ వర్ణంలోకి (పిత్త వృద్ధి), నలుపు రంగులోకి (వాత వృద్ధి) మారవచ్చు కాఫీ మరియు టీలు కాషాయం (వగరు) మరియు తిక్త (కొంచెం చేదు)గా ఉండటమే దీనికి కారణం, ఇది వాత దోష పెంచి కఫ దోషాన్ని తగ్గిస్తుంది "అని హిందూస్థాన్ యూనీలీవర్ కు చెందిన ఆయుర్వేద నిపుణుడు అయిన డాక్టర్ మహేష్ టిఎస్ చెప్పారు.చిట్కా ట 2: మీ పానీయాల మధ్య విరామాన్ని పెంచండిఅతి తక్కువ వ్యవధిలోనే కప్పుల కొద్దీ కాఫీ లేదా టీలను తాగడం అనేది మీ పండ్లపై మచ్చలను మరింత పెరిగేలా చేస్తుంది, ఎక్కువ విరామం తీసుకుని తాగడం వల్ల మచ్చలు పడే శాతం తగ్గుతుంది. కాబట్టి, మీరు ఉదయం ఒక కప్పు త్రాగితే, తరువాతది సాయంత్రం తాగండి.చిట్కా ట 3: పూర్తిగా మీ నోటిని శుభ్రం చేసుకోండిమీరు మీ కాఫీ లేదా టీ తాగిన ప్రతిసారి, మీ నోటిని బాగా శుభ్రం చేసుకోవడం ద్వారా సదరు పానీయాల అవశేషాలు వదిలించుకోవడంతో పాటు వాటి మరకలు మన పండ్ల ఎనామిల్ పై చేరకుండా జాగ్రత్తపడవచ్చు. "టీ మరియు కాఫీలో టానిన్లు ఉండటమే పండ్లపై మచ్చలు పడటానికి ప్రధాన కారణం. కాబట్టి, టీ, కాఫీలు తాగిన తరువాత నోటిని నీటితో తక్షణమే పుక్కిలించడం వల్ల దంతాలపై మచ్చలు విలీనం కాకుండా చేసి వాటి అవశేషాలను తొలగించుకోవచ్చు.చిట్కా ట 4: మీ పళ్లను రోజుకు రెండుసార్లు బ్రష్ చేయండిలీవర్ ఆయుష్ యాంటీ-కావిటీ లవంగ నూనె టూత్‌పేస్ట్ తో, క్రమం తప్పకుండా కనీసం రోజులో రెండుసార్లు తోమడం, ఫ్లాసింగ్ చేయడం, తీపి పదార్థాలను తగ్గించడం వల్ల నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.ఇలాంటి మంచి అలవాట్లు మీ దంతాల యొక్క మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు వాటిని మచ్చలు మరియు కావిటీస్ నుండి కాపాడతాయి.చిట్కా ట5: ఆయుర్వేదిక్ టూత్ పేస్టులను ఉపయోగించండిశక్తివంతమైన సహజ పదార్థాలను కలిగి ఉన్న ఆయుర్వేదిక్ టూత్ పేస్టుకు మారడం అనేది మంచి ఆలోచన.వాస్తవానికి, కల్లు ఉప్పు మరియు అరిమేదాస్ తైలం గల లీవర్ ఆయుష్ వైట్‌నింగ్ టూత్ పేస్ట్ లాంటి ఉప్పుగాల టూత్ పేస్టులు మచ్చలు తొలగించి పండ్లను మరింత తెలుపు చేస్తాయి.చిట్కా ట6: పోషకాహారాన్ని తీసుకోండి కాల్షియం మరియు భాస్వరం వంటి గొప్ప ఆహారాలు, పాలు, పెరుగు మరియు బచ్చలి కూర వంటివి మీ దంతాలకి మంచివి, ఎందుకంటే ఈ ఖనిజాలు మీ దంతాల పటిష్టతను మెరుగుపరుస్తాయి మరియు దంత క్షయం కాకుండా మరింత నిరోధకతను కలిగిస్తాయి.డాక్టర్ మహేష్ ఆలోపుట్టోని జీవన్ జ్యోతి ఆయుర్వేద వైద్య కళాశాల మరియు ఆసుపత్రిలోని ద్రవ్యగుణ శాఖాధిపతి. "కాఫీ, టీ లు మన నిద్రను హరిస్తాయి మరియు మన పండ్లపై మచ్చలు కలుగచేస్తాయని ఆయన చెప్పారు. హానికరమైన అలవాట్ల నుండి వైదొలగడానికి బలమైన నిర్ణయమే ఉత్తమమైన ఆయుధం. హానికారకమైన అలవాట్లకు దూరంగా ఉండమనే మాటను అంగీకరించి దానిని అమలు చేయడమే యొక్క గొప్ప తెలివి."ఈ కథనాన్ని షేర్ చేయండి!ఈ కథనాన్ని చదవాల్సిన వారు కొందరున్నారని మీకు తెలుసని మాకు తెలుసు. కాబట్టి వారితో మీరు దీనిని పంచుకోవడం ద్వారా మీరు వారి దంతాలపై మచ్చలు, వాటి సంబంధిత చెడు శ్వాసల గురించి తెలుసుకునేలా చేయగలుగుతారు.

## చామనఛాయ చర్మం అందమైనదిబీ ఆయుర్వేదంతో దానిని ప్రకాశవంతంగా చేయండి!

మానవజాతి యొక్క చరిత్రలో ప్రతి తరం వారి సమయంలో సమాజం గురించి వారు ఏదో ఒకదానిని తప్పు అని నమ్మేవారు. 19వ శతాబ్దం బానిసత్వ నిర్మూలన మరియు స్త్రీవాదం అభివృద్ధిని చూసారు. 20వ శతాబ్దం కార్మిక హక్కుల కొరకు పోరాటం మరియు పర్యావరణ రక్షణకు సాక్ష్యంగా నిలిచింది. మరి ఇప్పుడు, 21వ శతాబ్దం సమానత్వం మరియు మీ లింగం, లైంగికత, శరీర రకం లేదా చర్మం రంగుతో సంబంధం లేకుండా అంగీకారం కొరకు పిలుపుతో కలిసిపోయింది.అయితే ఈ శకం యొక్క ప్రతి ఉద్యమ ప్రాముఖ్యత, వీటన్నింటిలో "డార్క్ ఈజ్ బ్యూటిఫుల్" అనే ఉద్యమం చాలా ముఖ్యమైనది ఎందుకంటే "తెలుపు-చాలు" మానవునిగా పరిగణించే వారి యొక్క రక్తంతో చరిత్ర యొక్క పేజీలు గుర్తించబడ్డాయి."చర్మం యొక్క రంగు కన్నా అందాన్ని నిర్వచించేది మన ఆలోచన. చర్మం యొక్క రంగు పుట్టుకతో వస్తుంది కానీ ఛాయ మరియు అందం రక్షణ మరియు ఆత్మ స్థైర్యం ద్వారా పొందవచ్చు. ఆయుర్వేద జీవన విధానం శరీరం మరియు మనస్సు యొక్క అందాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది అది ఒకరి సౌకర్యం మరియు విశ్వాసం అధికం చేయడానికి ఫలితమవుతుంది", అని డాక్టర్. మహేష్ టిఎస్ చెప్పారు, లీవర్ ఆయుష్ లో ఆయుర్వేద నిపుణుడు, హిందుస్థాన్ యునిలీవర్ బ్రాండ్ యొక్క పర్సనల్ కేర్ ఉత్పత్తులు.చామనఛాయ చర్మం: ఒక జీవసంబంధ ప్రయోజనంఇప్పటి వరకు ప్రపంచం మొత్తం తెల్లని చర్మం గురించి పిచ్చిగా ఉండి ఉండవచ్చు, కానీ బయోలాజికల్లీ తెల్లని చర్మం కన్నా చామనఛాయ చర్మం కన్నా చాలా బలమైనదని ఎక్కువగా తెలీదు. మీకు చామనఛాయ చర్మ రంగు మిమ్మల్ని ఒక ప్రత్యేకమైన ప్రయోజనంతో ఉండే అన్ని మార్గాలు ఇక్కడ ఉన్నాయి :మెలనిన్, మీ చామనఛాయ చర్మానికి బాధ్యతైన పిగ్మెంట్, సూర్యుడి యొక్క హానికరమైన %ఖ% కిరణాల నుండి మిమ్మల్ని కాపాడుతుంది. అందువల్ల, చర్మ క్యాన్సర్ల అభివృద్ధికి మీకు తక్కువ అవకాశం ఉంటుంది చామనఛాయ చర్మం సులభంగా ఎండకు కాలదు.తెల్లని చర్మం కన్నా త్వరగా చామనఛాయ చర్మం ముడతలు, ఫైన్ లైన్లు, లివర్ స్పాట్స్, మరియు విరిగిన నాళాలను అభివృద్ధి చేయదు.ఐనప్పటికీ, మీరు చామనఛాయ-చర్మం కలవారైతే, మీరు ఇప్పటికీ జాగ్రత్తగా ఉండాల్సిన కొన్ని విషయాలు ఉన్నాయి. ఉదాహరణకు, సూర్యకాంతికి వెళ్లినప్పుడు విటమిన్ డి ఉత్పత్తి చేయకుండా చామనఛాయ చర్మం మిమ్మల్ని నివారిస్తుంది. కాబట్టి తెల్లని అవతలివారి కన్నా చామనఛాయ చర్మ ఉన్న వ్యక్తికి విటమిన్ డి లోటుని ఎక్కువగా కలిగి ఉంటారు




# సినిమా



## సినీ నిర్మాత, హీరోను చెప్పుతో కొట్టిన నటి



బాలీవుడ్ నటుడు, నిర్మాత మాన్ సింగ్‌ను నటి రుచి గుజ్జర్ చెప్పుతో కొట్టింది. 'సో లాంగ్ వ్యాలీ' అనే హిందీ చిత్రాన్ని మాన్ సింగ్ దర్శకత్వం వహించడంతో పాటు ఆయనే నిర్మాతగా ఉన్నారు. ఆపై ఇదే చిత్రంలో కీలక పాత్రలో నటించారు. జులై 25న చిత్ర యూనిట్‌తో కలిసి ముంబైలోని సినీపోలిస్ థియేటర్‌కు మాన్ సింగ్ వచ్చారు. ఆ సమయంలో నటి రుచి గుజ్జర్ ఆవేశంతో తనకు చెల్లించాల్సిన డబ్బు ఇవ్వాలంటూ చెప్పుతో కొట్టింది. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. నిర్మాత, నటుడు మాన్ సింగ్ తనకు రూ. 25 లక్షలు బాకీ ఉన్నాడని రుచి గుజ్జర్ పేర్కొంది. ఆ డబ్బు ఇవ్వాలంటూ అతనిపై చెప్పుతో దాడి చేసింది. ఈ క్రమంలో చెప్పు దాడి నుంచి తప్పించుకునేందుకు ఆయన ప్రయత్నం చేయగా.. ఆమెను నిలువరించేందుకు చిత్ర సహ నిర్మాత కరణ్ అడ్డుపడ్డాడు. ఆ చిత్ర నిర్మాతలు గాడిదలపై కూర్చున్నట్లు చిత్రీకరించబడిని కొన్ని ప్లకార్డులను ఆమె ప్రదర్శించింది. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. చాలా కాలంగా తనకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వకుండా తనను ఇబ్బంది పెడుతున్నాడని మాన్ సింగ్‌పై పోలీసులకు రుచి గుజ్జర్ ఫిర్యాదు చేసింది. మ్యూజిక్ ఆల్బమ్‌లకు సంబంధించి తనకు రావాల్సిన రెమ్యునరేషన్ కోసం ఆమె ఇలా చేయాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. నటి రుచి గుజ్జర్ ప్రధానంగా మోడలింగ్, మ్యూజిక్ వీడియోల ద్వారా బాలీవుడ్‌లో గుర్తింపు పొందింది. కొన్ని ప్రైవేట్ వీడియో సాంగ్స్‌లో నటించిన ఆమెకు పాపులారిటీ వచ్చింది. 2023 మిస్ హర్యానాగా నిలిచిన ఈ బ్యూటీ ఈ ఏడాది మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సందడి చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోతో కూడిన నెక్లెస్ ధరించి అందరినీ ఆకర్షించే ప్రయత్నం చేసింది.



## రిలీజ్‌కి ముందే రికార్డులు క్రియేట్ చేస్తున్న కింగ్‌డమ్.. 24 గంటలు కాకముందే

రౌడీ హీరో విజయ్ దేవరకొండని వరుస ఫ్లాపులు పలకరిస్తున్నా కూడా ఆయన క్రేజ్ తగ్గడం లేదు. విజయ్ దేవరకొండ సినిమా రిలీజ్ అవుతుంది అంటే ఫ్యాన్స్ ఆ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. తాజాగా విజయ్ హీరోగా 'కింగ్‌డమ్' అనే చిత్రం రూపొందింది.. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించాడే. ఈ చిత్రం జూలై 31న ప్రపంచవ్యాప్తంగా తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్ కార్యక్రమాలని వేగవంతం చేసింది. ఇప్పటికే కింగ్‌డమ్ బాయ్స్ అంటూ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో పాటు విజయ్ దేవరకొండ, సందీప్ రెడ్డి వంగా కలిసి ఒక పాడ్ కాస్ట్‌ని విడుదల చేయగా, అది అందరిని అలరించింది. మరోవైపు నేడు తిరుపతిలో ట్రైలర్ లాంచ్ వేడుక ప్లాన్ చేశారు. ఇక ప్రీ రిలీజ్ వేడుకని హైదరాబాద్‌లో జూలై 28న నిర్వహించబోతున్నట్లు ప్రకటించింది. మేకర్స్ సినిమాపై మంచి హైప్ తెస్తున్నారు. జూలై 30న యుఎస్‌లో ప్రీమియర్ షోలు జరగనుండగా, బుకింగ్స్ ఓపెన్ చేసిన 24 గంటల్లోనే పదివేల టికెట్లు అమ్ముడయ్యాయి. ఈ విషయాన్ని చిత్రబృందమే అధికారికంగా ప్రకటిస్తూ ఓ స్పెషల్ పోస్టర్ కూడా విడుదల చేసింది. కింగ్‌డమ్ క్రేజ్ చూసి ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. హిందీలో 'సామ్రాజ్య' అనే టైటిల్‌తో ఈ చిత్రం విడుదల కానుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు %ఖ/ూ% సర్టిఫికెట్ ఇచ్చింది. మూవీ చూసిన బోర్డు సభ్యులు "సినిమా అదిరిపోయిందంటూ" ప్రశంసలు కురిపించారట. విజయ్ దేవరకొండ %-% గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ యాక్షన్ డ్రామా ఈ ఏడాది టాలీవుడ్‌లో మరో బ్లాక్‌బస్టర్‌గా నిలవబోతోందని అభిమానులు నమ్మకంగా ఎదురుచూస్తున్నారు. కాగా, విజయ్ గతంలో 'ఫ్యామిలీ మ్యాన్' తరహా పాత్రలు చేయగా, ఇప్పుడు కొంత గ్యాప్ తీసుకుని, మళ్లీ యాక్షన్ ఫుల్ అవతార్‌లో 'కింగ్‌డమ్' తో స్క్రీన్‌పై సందడి చేయబోతున్నాడు. 'మళ్ళీ రావా', 'జెర్సీ' లాంటి క్లాసిక్స్ రూపొందించిన గౌతమ్ తిన్ననూరి ఈ సినిమాను ఎవరు ఊహించని విధంగా యాక్షన్ ఎంటర్టైనర్ గా తీర్చిదిద్దారు.




## 'ఖైదీ 2' తర్వాత రజినీ సర్‌తో మరో సినిమా చేస్తాను : లోకేష్ కనగరాజ్

తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు. 'కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. "కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు" అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ 2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడించాడు.



## వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్‌గా మారిన మాళవిక

మాళవిక గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాళవిక మోహనన్ 7 ఆగస్టు 1992న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి యుకె మోహనన్ బాలీవుడ్ చిత్రాలకు ప్రసిద్ధ సినిమాటోగ్రాఫర్. తల్లి వీణా మోహనన్. ఆమె ప్రస్తుతం తన స్వస్థలమైన కేరళ బియ్యూర్‌లో తన కుటుంబంతో నివసిస్తుంది. మాళవిక మోహనన్ హీరోయిన్ గా రాణిస్తుంది. ఈ ముద్దుగుమ్మ 2013 సంవత్సరంలో "బట్టం బోలే" చిత్రంతో మలయాళ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన పెట్టా చిత్రంలో నటించి తమిళ అభిమానుల దృష్టిని ఆకర్షించిన నటి మాళవిక మోహనన్. ఆ తర్వాత నటుడు విజయ్ సరసన లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో మాస్టర్ సినిమాలో నటించి అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. రీసెంట్ గా దర్శకుడు బి. రంజిత్ దర్శకత్వంలో విక్రమ్ నటించిన "తంగళన్"లో మాళవిక మోహనన్ కీలక పాత్ర పోషించింది. మాళవిక ఈ సినిమాలో డిఫరెంట్ క్యారెక్టర్ చేసి మెప్పించింది. ఇక ఇప్పుడు ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్ సినిమాతో ఈ అమ్మడు టాలీవుడ్ కు పరిచయం కానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమా తర్వాత టాలీవుడ్ లో ఈ బ్యూటీ రాణిస్తుందేమో చూడాలి. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ ల మారింది. వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ అవతార్ లో సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

## మిరాయ్ ఫస్ట్ సింగిల్ వచ్చేసింది.. వైబ్ ఉంది బేబీ




హనుమాన్ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత తేజ సజ్జ నటిస్తున్న మరో పాన్ ఇండియా చిత్రం 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మంచు మనోజ్ విలన్‌గా నటిస్తున్నాడు. రితికా నాయక్ హీరోయిన్. సెప్టెంబర్ 5న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా 8 భాషల్లో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ని విడుదల చేశారు మేకర్స్. 'వైబ్ ఉంది బేబీ' అంటూ సాగే ఈ పాటకు కృష్ణకాంత్ లిరిక్స్ అందించగా, అర్మాన్ మాలిక్ ఆలపించారు. తేజ సజ్జా అదిరిపోయే స్టెప్పులేసి ఆకట్టుకున్నాడు.


# మహిళాభ్యున్నతికి పాటుపడిన మాంటిస్సోరి కోటేశ్వరమ్మ

మహిళ గడపదాటని కాలమది. సాధారణ కుటుంబాన్నుంచి వచ్చిన ఆమె.. బెజవాడలో గ్రాడ్యుయేషన్ చేసిన తొలి మహిళగా నిలిచారు. పీజీ చదవాలనే ఆకాంక్షను వదులుకొని, ఆరాధ్య నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్యగారిచ్చిన సలహా మేరకు బిఇడి చేశారు. తన చుట్టూ సమాజంలో ఇప్పటికీ ఎన్నో ఛాందస భావాలు.. అజ్ఞానం.. మూఢ నమ్మకాలు.. అనాచారాలతో మహిళలు బానిసగా ఉంచిన ఈ వ్యవస్థను మార్చాలనీ, సగభాగంగా ఉన్న స్త్రీలు విద్యావిజ్ఞాన వికాసాలు పొందడంలో వెనుకబడితే ఏ దేశమూ ముందుకు వెళ్లబోదని భావించారామె. అలాంటి స్త్రీలలో విద్యా విజ్ఞాన వికాసాలు కలిగించడానికి ఏదైనా విద్యాసంస్థ పెట్టాలని తలిచారు. అప్పటికే ఒకరు పెట్టి నడపలేక వదిలేసిన విద్యాసంస్థను పునరుద్ధరించి.. క్రమేపీ దానిని వివిధ సంస్థలుగా విస్తృతపరిచి, అత్యున్నత విద్యాసంస్థలుగా తీర్చిదిద్ది.. హిమాలయమంత ఉన్నత స్థితికి తీసుకువెళ్లిన దీక్షాదక్షతలుగల ధీర ఆమె. తమ సంస్థల ద్వారా ఇప్పటికి లక్ష మంది ఆడపిల్లలకు చదువు అందించి, మహిళా సాధికారతకు తన వంతు కృషి చేస్తున్నారు. పట్టుదలతో జీవితంలో ఉన్నతస్థానానికి చేరుకుని, సమాజంలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు.మహిళల్లో విద్యా విజ్ఞాన వికాసాలు పెంపొందించాలనే ఆశయం కేవలం బిఇడి చదవడంతోనే కోటేశ్వరమ్మలో ఏర్పడలేదు. మహిళ ఇతర పురుషులకు కనబడరాదనే సామాజిక అనాచారం పాతుకుపోయిన కాలంలో అమ్మానాన్నల ప్రోత్సాహంతో తాను చదువుకోవడమూ, ఆ రోజుల్లో విద్యార్థి, మహిళాసంఘాల్లో పనిచేయడం ద్వారా నేర్చుకున్న సమభావమే తననీ బాట పట్టించిందని అంటారు డాక్టర్ వి.కోటేశ్వరమ్మ. అందుకే విద్యాసంస్థ పెట్టి.. మహిళలకు తమ కాళ్లపై తాము నిలబడేలా చేసి, వారి జీవన అభ్యున్నతికి తోడ్పడాలనే సంకల్పాన్ని తన కార్యాచరణతో నెరవేర్చగలిగారు. కోటేశ్వరమ్మ స్వగ్రామం గోసాల. విజయవాడకు పదిమైళ్ల దూరం. ఆమె పుట్టిన సందర్భంలో ఆమె తల్లి మీనాక్షికి కాన్పు చేసిన డాక్టర్ ఈ పాపను బీఏ వరకూ చదివించాకే పెళ్లి చెయ్యండి అని చెప్పారట! ఆ రోజుల్లో పది, పదమూడేళ్లకే పెళ్లిళ్లు చేయడం, అంత చిన్న వయసులో మహిళల్లో తలెత్తే శారీరక, మానసిక సమస్యల్ని దృష్టిలో పెట్టుకొని ఆ డాక్టర్.. ఆమె తండ్రి వెంకయ్యకు అలా చెప్పారు. ఆయన ఈడుపుగల్లు ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు. కోటేశ్వరమ్మ విద్య పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబరిచేవారు. అరిపిరాల సత్యనారాయణ విద్వాంసుని వద్ద ఆమెకు సంగీతం నేర్పించారు. ఇంటి వద్దనే చదువుకుంటూ తర్వాత బెజవాడలోని బిషప్ హజరయ్య హైస్కూల్లో ఆమె చేరారు.ఆమె నివసిస్తున్న ఈడుపుగల్లు నుంచి బెజవాడకు ఒక్కమ్మాయి చదువుకోసం రావాలంటే ఆషామాషీ కాదు. అదో పెద్ద నేరమైనట్టు వింతగా చెప్పుకునేవారు. అలాంటి వాతావరణంలో అక్కడ నాలుగేళ్లపాటు చదివి, ఎస్ఎస్ఎల్సి పూర్తిచేశారు. ఆ తర్వాత కాకినాడ పిఠాపురం రాజా (పిఆర్) కళాశాలలో ఇంటర్ చేరారు. పిఠాపురం రాజాకి కందుకూరి వీరేశలింగంపై అభిమానం ఉండటాన ఆ కళాశాలలో మహిళలకు సగం ఫీజు మాత్రమే ఉండేది. అక్కడ చదువుకునే రోజుల్లో రఘుపతి వెంకటరత్నం నాయుడు, రామకృష్ణయ్య, 'పెద్దాడ రామస్వామి వంటి ఉద్యమకారులు ప్రిన్సిపాల్స్‌గా పనిచేశారు. వారంతా చారిత్రాత్మక ప్రసంగాలు చేసేవారు. నైతిక పాఠాలు చెప్పేవారు. వారి ప్రభావం ఆమెపై ఉ ంది.కాకినాడలో చదివే రోజుల్లోనే కళాశాలలో ఎఐఎస్ఎఫ్ మీటింగులకి ఆమె హాజరయ్యేవారు. ఏ కార్యక్రమం తీసుకున్నా వదలది అని దూకి వెళ్లిపోయేవారు. ఆ రోజుల్లోనే రామచంద్రపురంలో ఎఐఎస్ఎఫ్ మహాసభ జరిగింది. పార్వతీకృష్ణన్ వచ్చారు. ఆమె అప్పటికి అవివాహిత. అతిసామాన్యంగా, ఖద్దరు చీరతో వచ్చిన ఆమెను చూసి ఇంత నిరాడంబరమా అనుకున్నారు. ఆమె ఉపన్యాసంతో ఉత్తేజభరితులయ్యారు. ఇంటరు పూర్తయ్యాక మద్రాసులోని వారణాసి కళాశాలలో ఆమెకు మెడికల్ సీటు వచ్చినా జాయిన్ కాకుండా గుంటూరు ఆంధ్రా-క్రిస్టియన్ (ఏసి) కళాశాలలో



చేరారు. ఇక్కడా ఎఐఎస్ఎఫ్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.ఆ రోజుల్లో బెజవాడలో లక్షలాది మంది రైతులు హాజరైన కిసాన్ మహాసభలో ఆమె వాలంటీరుగా పనిచేశారు. జోషి ప్రసంగాన్ని సుందరయ్యగారు తెలుగులోకి అనువదించడం ఆమెలో ఉత్తేజాన్ని నింపిందని చెప్పేవారామె. బందరు కాలువ పూడికతీత పనిలో వేలాది మంది కలిసి పనిచేయడం ఆమె మనసాకేది. ఆ కార్యక్రమంలో పాల్గొని, అచ్చమాంబతో కలిసి ఇద్దరూ తట్టలు మోశారు. ఇప్పుడు మొగల్‌రాజపురంగా చెప్పేచోట అప్పుడు ప్రజాశక్తి దినపత్రిక నిర్వహణకూ, పార్టీ కార్యాలయంగాను అక్కడ కొన్ని పాకలు వేశారు. అక్కడ ఆమె పుచ్చలపల్లి సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావు, సావిత్రమ్మ వంటి నాయకులను కలిసేవారు. అచ్చమాంబ, మానికొండ సూర్యావతి తదితర మహిళాసంఘ నేతల సాహచర్యంతో ఆమె విద్యార్థిసంఘం కార్యకలాపాలతో పాటు మహిళా సంఘంలో పనిచేయడమూ ప్రారంభించారు. ఆ క్రమంలోనే 1945లో బిఏ ప్రథమ శ్రేణిలో ఆమె ఉత్తీర్ణురాలయ్యారు.తర్వాత లక్నోలో ఎమ్మెస్సీ చదవాలనుకున్నారామె. అయితే ఆమెని పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య 'ఏమ్మా?' అంటూ పలుకరించారు.'రాత్రి మేమంతా మీటింగ్‌పెట్టుకుని నీ గురించే మాట్లాడుకున్నాం. నువ్వు ఎమ్మెస్సీ కన్నా బీఇడి చదివితే బాగుంటుందని అనుకున్నాం. మంచి ఉపాధ్యాయినివి అయితే మహిళలకూ, సమాజానికీ ఎంతో లాభం జరుగుతుంది. పైగా మహిళా సంఘం పక్షాన 'వనిత' అనే పత్రిక తేబోతున్నాం. దాన్ని నీకప్పగించాలనుకున్నాం' అని చెప్పారు. అంతే! ఆమె తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఆ నాయకులపై ఉన్న అపార గౌరవంతో బిఇడి చదివేందుకు ఒప్పుకుని, అలాగే చదివారు.రాజమండ్రిలో బిఇడి 1947లో ఆ కోర్సు పూర్తిచేశారామె. అదే ఏడు ఆమెకు వివి కృష్ణారావుతో గోసాలలో పెళ్లయింది. తాపీ ధర్మారావుగారి తనయుడు తాపీ మోహనరావు వారితో దండలు మార్పించి, పెళ్లి చేయించారు. బిఇడి పూర్తిచేసిన ఆమె ఓ విద్యాసంస్థ పెట్టాలని అనుకొని, గుజరాత్‌లోని 'సేవాగ్రాం'లో గాంధీ ఆశ్రమాన్ని చూడటానికి వెళ్లారు. అక్కడ రచయిత, కవి గుడిపాటి వెంకటాచలం సోదరి ఆశ్రమ నిర్వాహకుల్లో ఒకరుగా ఉన్నారు. అక్కడి ఆశ్రమ నిర్వహణ ఆమెనెంతో ముగ్ధురాలిని చేసింది. అంతకుముందు నెల్లూరు నివాసి పొణకా కనకమ్మ మన రాష్ట్రంలో గాంధీ పర్యటించిన సందర్భంలో బంగారం గాజులు ఆయనకు సమర్పించారు. గాంధీ రాష్ట్ర పర్యటనలో తనకు ప్రజలు అందజేసిన బంగారు ఆభరణాలను ఈ కనకమ్మకు ఇచ్చి.. దీంతో మహిళల కోసం ఏదైనా చేయమని చెప్పారట! ఆమె గాంధీ సతీమణి పేరిట కస్తూరిదేవి గరల్స్ హైస్కూలు ఏర్పాటు చేశారు. అందులో కోటేశ్వరమ్మ ఉపాధ్యాయినిగా పనిచేశారు. అక్కడ ఏడేళ్ల పాటు అంటే 1954 వరకూ పనిచేశారు.బందరు కాలువ పక్కన ఒక మాంటిసోరి విద్యాసంస్థ పేరుతో స్కూలు పెట్టి, నిర్వహించలేక వదిలేశారు. దాన్ని ఆమె తీసుకొని నిర్వహించాలని భావించారు. ఆమె మూడు వేలు అప్పుచేసి, ఆ పాఠశాల నిర్వహణ చేపట్టారు. అనతికాలంలోనే పాఠశాల బాగా అభివృద్ధి చెందింది. విద్యామంత్రి పట్టాభిరామయ్య ఈ స్కూలును సందర్శించి, పాఠశాల నిర్వహణకూ, పిల్లల క్రమశిక్షణకూ, అక్కడి ప్రశాంత వాతావరణానికీ? ఎంతో ముగ్ధులై, రికగ్నైజేషన్ ఇప్పించారు. చిన్న చిన్న షెడ్లతో మొదలైన చిల్డ్రన్ను మాంటిస్సోరి పాఠశాలలో రెండేళ్ల గడిచేసరికి 1,650 మంది పిల్లలకు పెరిగింది. ప్రజల నుంచి సేకరించిన విరాళాలతో ఓ పక్కా భవనం నిర్మాణం చేపట్టారు. అప్పుడే రూ.99 వేలు వచ్చాయి. పాఠశాల పిడబ్ల్యుడి స్థలంలో ఉంది. పాఠశాల అభివృద్ధి, మంచి ఫలితాలు చూసి మంత్రి అల్లూరి సత్యనారాయణ రాజు ఆ స్థలాన్ని మాంటిస్సోరి విద్యాసంస్థలకు ఇప్పించారు.మాంటిస్సోరి విద్యాసంస్థలు క్రమేపీ అభివృద్ధి చెంది మహిళా కళాశాలనేగాక, మాంటిస్సోరి మహిళా పిజి కళాశాల కూడా ఏర్పాటైంది. ఈ విద్యాసంస్థల్లో నూరు శాతం ఫలితాలు తప్పనిసరి. ఈ విద్యాసంస్థల్లో నాటి నుంచి నేటి వరకూ లక్ష మందికి పైనే విద్యార్థినులు చదువుతున్నారు. వీరిలో ఎంతో మంది దేశవిదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. ఇప్పటికీ బయట కళాశాలల కన్నా ఈ సంస్థల్లోనే ఫీజులు చాలా తక్కువ. పేద బాలికలు, యువతులెందరికో ఉచిత విద్య అందిస్తున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థను ముఖ్యమంత్రులు సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, నాటి రాష్ట్రపతి వివి.గిరి, శాసనమండలి సభాపతి గొట్టిపాటి బ్రహ్మయ్య, ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ బులెయ్య, ఎన్టీ రామారావు తదితరులు ఎంతోమంది సందర్శించారు. ఇంత అభివృద్ధి సాధించిన మాంటిస్సోరి విద్యాసంస్థల నిర్మాత డాక్టర్ వి.కోటేశ్వరమ్మ 1971లో జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డును నాటి రాష్ట్రపతి వివి గిరి నుంచి స్వీకరించారు. 1980లో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. ఇంకా లెక్కలేనన్ని అవార్డులూ, రివార్డులూ ఆమె పొందారు. ఆమె 'ఇల్లు–ఇల్లాలు' అనే మాసపత్రికను 39 ఏళ్ల పాటు నడిపారు. ఆమె మహిళాభ్యుదయంపై దాదాపు 35 పుస్తకాలు రాశారు. అనేక ప్రభుత్వ సంస్థల్లోనూ సభ్యత్వం పొందారు. కోటేశ్వరమ్మ ఇప్పుడు భౌతికంగా దూరమైనా ఆమె స్థాపించిన విద్యాసంస్థలూ, అందించిన సేవలూ కలకాలం నిలుస్తాయి. ఒకానొక తరం ఎగరేసిన ధైర్య పతాక కోటేశ్వరమ్మ. ఆమె స్ఫూర్తి ఎప్పటికీ జ్వలిస్తూనే ఉంటుంది.స్వాతంత్ర్యానికి పూర్వమూ, ఆ తర్వాతా రెండు వ్యవస్థలనూ చూసిన మహిళను నేను. మహిళ గడప దాటని కాలంనాటి కన్నా ఈనాడే వారిపై ఘోరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వారింకా నిస్సహాయ స్థితిలో ఉన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన సమకూరినప్పుడే వీటికి చరమాంకం పలుకవచ్చు. ఆర్థిక స్వావలంబన ఏర్పడాలంటే విద్యే కీలకం. విద్య వల్ల విజ్ఞానం, చైతన్యం వస్తుంది. తనను, తన ఇంటినీ, సమాజాన్నీ తీర్చిదిద్దుకోగలిగే స్థైర్యం వస్తుంది. అన్నింటా ముందుకు దూసుకుపోతుంది.

# నేను ఇలా చెయ్యడం సముచితమేనా?



ఆయన ఓ సాధువు. ఆయన దగ్గర బోలెడంత మంది శిష్యులున్నారు. ఓ రోజు ఆయన వద్దకు ఓ పాత శిష్యుడు వచ్చాడు. గురువుగారికి నమస్కరించాడు. అవీ ఇవీ మాట్లాడుకున్నాక అతను "గురువుగారూ నాకో సందేహం. మనసెప్పుడూ గందరగోళంగా ఉంటోంది" అన్నాడు శిష్యుడు. "ఎందుకు?" గురువుగారు ప్రశ్నించారు. "నేను మీ దగ్గరున్న రోజుల్లో పద్ధతి ప్రకారమే ధ్యానపద్ధతులు నేర్చుకున్నాను. అంకితభావంతోనే అనుసరించాను. ఆ ధ్యానపద్ధతులు నాకు తగిన ప్రశాంతతనే ఇచ్చాయి. మంచి ఆలోచనలు చేయగలుగుతున్నాను కూడా. ఇది అనుభవపూర్వకంగానే తెలుసుకున్నాను" అన్నాడు ఆ పాత శిష్యుడు. "అటువంటప్పుడు సంతోషమేగా... మరెందుకు గందరగోళం?" అన్నాడు గురువు. "నేను ధ్యానంలో లేనప్పుడు పూర్తి మంచి వాడిగా ఉంటున్నానో లేదో అనే సందేహం కలుగుతోంది. ఆ విషయం నాకే తెలుస్తోంది. కొన్నిసార్లు సరిగ్గా లేనని అనిపిస్తుంటుంది. అప్పుడప్పుడూ ఒకటి రెండు తప్పులు కూడా చేస్తున్నాను. ధ్యానం తెలిసిన నేను ఇలా చేయడం సముచితమేనా. అది ఆలోచించినప్పుడు నా మనసు కలవరపడుతోంది" అన్నాడు శిష్యుడు. అతను చెప్పిన మాటలన్నీ విన్న గురువుగారు ఓ నవ్వు నవ్వారు. "ఆహా, నువ్వు ధ్యానమూ చేస్తున్నావు. తప్పులూ చేస్తున్నావు. అంతేగా నీ మాట" అన్నాడు గురువు. "అవును గురువుగారూ..." అది తప్పు కదా అని అడిగాడు గురువు. "కాదు. నువ్వు రోజూ ధ్యానం చెయ్యి. తప్పులూ చెయ్యి. ఇలాగే చేస్తూ ఉండు. ఏదో రోజు ఈ రెండింట్లో ఏదో ఒకటి ఆగిపోతుంది" అన్నాడు గురువు. "అయ్యో.. గురువుగారూ అలా అంటే ఎలాగండీ... ఒకవేళ తప్పులకు బదులు ధ్యానం ఆగిపోతే..?" అని ప్రశ్నార్థకంగా చూశాడు శిష్యుడు గురువు వంక. "అదీ మంచిదేగా....నీ నైజమేంటో నీ సహజత్వమేదో తెలిసొస్తుంది కదా" అన్నాడు గురువు. అర్థమైందన్నట్లుగా చిరునవ్వుతో తల పంకిస్తూ గురువుగారికి నమస్కరించాడతను.

# నీ వెనుక రావడానికి ఆయనెప్పుడూ సిద్ధమే!



'నీవు పటువువా! గృహస్థువా! సన్యాసివా! యతివా! ఎవరికి కావాలి ? నీ హృదయ పద్మాన్ని తీసి పరమేశ్వరుడి పాదాల దగ్గర పెట్టావా, లేదా! అలా పెడితే నీ వెంట పరిగెత్తి రావడానికి పరమేశ్వరుడు సిద్ధంగా ఉన్నాడు." అంటారు శంకరాచార్యుల వారు శివానంద లహరిలో. అన్నమాచార్యుల వారు అదే భావనతో కీర్తన చేస్తూ.."కుమ్మర దాసుడైన కురువరతినంబి రమ్మన్న చోటికి వచ్చి అంతగా కోర్కె తీర్చినవాడివే" అంటూ తరువాత చరణంలో "దొమ్ములు సేసినయట్టి తొండమాన్ చక్కురవర్తి రమ్మన్న చోటికి వచ్చి నమ్మినవాడు" అంటారు. ఈ తొండమాన్ చక్రవర్తి ఎవరు ?పూర్వకాలంలో సుధర్ముడనే రాజు ఉండేవాడు. ఆయన కపిలతీర్థం దగ్గరికి వచ్చారు. అక్కడ స్నానాలు చేస్తున్న సమయంలో పాతాళ లోకాన్ని పరిపాలించే ధనంజయుడనే నాగలోకపు ప్రభువు కుమార్తె అక్కడ జలకాలాడుతూ కనపడింది.ఆమె అంగీకారంతో ఆయన ఆమెను గాంధర్వ వివాహం చేసుకున్నాడు. వారు కొంతకాలం అక్కడ ఉన్న దొండపొదలలో విహరించారు. ఆమె గర్భందాల్చి పుట్టింటికి వెడుతుంటే.."నీకు కుమారుడు కలిగి పెద్దయిన తరువాత వాడిని నా దగ్గరికి పంపేటప్పుడు నేను గుర్తుపట్టడానికి వీలుగా దొండ తీగలను నడుముకు చుట్టుకుని ఈ రాజముద్రికను వేలికి పెట్టుకుని రమ్మనమను. అలా వస్తే నేను సులభంగా గుర్తుపడతాను" అని ఉంగరం ఇచ్చి ఆమెకు అభయం ఇస్తాడు. ఆమె తరువాత అలాగే సుధర్ముడి వద్దకు పంపింది. నడుముకి దొండతీగలు చుట్టుకుని వచ్చాడు కనుక ఆయనకు తొండమాన్ అని పేరొచ్చింది. (తొండమాన్ తవ్వించిన చెరువు ఇప్పటికీ ఉంది. ఈయన వేంకటేశ్వరుడి మామగారయిన ఆకాశరాజుకు సోదరుడు. ఇద్దరికీ సమానమైన రాజ్యభాగం ఇచ్చారు).తొండమాన్ జీవితంలో ఒక పొరబాటు చేసాడు. ఒకరోజు కూర్ముడు అనే బ్రాహ్మణుడు ఆయన దగ్గరకు వచ్చి'మా తండ్రిగారి అస్థికలు గంగలో నిమజ్జనం చేయడానికి కాలినడకన కాశీకి వెడుతున్నాను. నాభార్య గర్భిణి, కొడుకు ఐదేళ్ళవాడు, ఎక్కువ దూరం నడవలేడు. నేను తిరిగొచ్చేదాకా వారి ఆలనాపాలనా మీరు చూడాలి' అని కోరగా సమ్మతించిన తొండమాన్ వారిని కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ఒక భవంతిలో ఉంచి తదనంతరకాలంలో మర్చిపోయాడు. కొంతకాలానికి అక్కడ వారికి ఆహార పదార్థాలు అయిపోయాయి. మరికొంతకాలానికి కూర్ముడు తిరిగొచ్చి తన భార్యబిడ్డలని అప్పగించమని కోరతాడు. అప్పుడు వారి విషయం గుర్తొచ్చి మొదట భయపడినా "వారు స్వామి దర్శనానికి వేంకటాచలం వెళ్ళారు. వచ్చేస్తారు. అప్పటిదాకా సత్రంలో ఉండండి భోజన సంభారాలు ఏర్పాటు చేయిస్తాను' అని చెప్పి పంపుతాడు. తొండమాన్ వెంటనే తన కుమారుడిని పంపి వాళ్ళకోసం వాకబు చేయించాడు.వెళ్ళినవాడు తిరిగొచ్చి "ఆహారం లేక వారు మరణించారు. అక్కడ అస్థిపంజరాలు పడి ఉన్నాయి" అన్నాడు. భయపడిపోయిన తొండమాన్ ఆనంద నిలయానికి పరుగున వెళ్ళి స్వామి పాదాలను ఆశ్రయించాడు. తన భక్తుడివై, రాజువై ఉండి మాట ఇచ్చి తప్పి ఇంతటి ఘాతుకానికి కారణమయ్యావు. అయినా రక్షిస్తా. అస్థి తీర్థంలో(ఇప్పటికీ ఉంది) నేను మెడలోతు నీళ్ళలో మునిగి ఉంటా. వెంటనే వెళ్ళి అస్తికలు తెచ్చి ఒడ్డున పెట్టి ఆ తీర్థం నీళ్ళతో ప్రోక్షణ చెయ్యి." అని ఆదేశించాడు. ఆ తరువాత వాళ్ళు బతికారు.అప్పటివరకు భక్తులతో మాట్లాడుతుండే స్వామివారు 'ఈనాటినుంచి నేనిక మాట్లాడను. నేనేదయినా చెప్పవలసి వస్తే అర్చకులమీద ఆవహించికానీ, మరో రూపంలో కానీ నా మనోగతాన్ని తెలియచేస్తాను' అని ప్రకటించారని చెబుతారు.

# ఒత్తిడిని తగ్గించే మెడిసిన్ నవ్వు

చిన్నతనంలో ఏ కల్మషం లేకుండా నవ్వినట్టే పెద్దయ్యాక కూడా నవ్వితే ఆరోగ్యంగా ఉంటారని చెప్తున్నారు నిపుణులు. ఉద్యోగాలు, వ్యాపారాల బిజీలో పడి చాలామంది నవ్వుకు దూరమవుతున్నారు. ఇలాంటి వారు కడుపుబ్బా నవ్వితే సమస్యలు కూడా తీరిపోతాయట. నవ్వు ఒత్తిడిని తగ్గించే ఒక మెడిసిన్ అంటున్నారు అమెరికన్ వైద్యులు. ఫ్లోరిడాకు చెందిన వైద్యబృందం నవ్వు–మానసిక ఆరోగ్యం అంశంపై అధ్యయనం చేసింది. వారి అధ్యయనం ప్రకారం..నవ్వు వల్ల మనసు ఉల్లాసపడి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. నవ్వు ద్వారా ఒత్తిడిని జయించవచ్చు. గట్టిగా నవ్వడం వల్ల శరీరానికి ఆక్సిజన్ కూడా బాగా అందుతూ గుండె సంబంధిత రోగాలు దరిచేరవు. నవ్వితే శరీరంలోని 108 కండరాలు ఉత్తేజితం అవుతాయి. బీపీ అదుపులో ఉంటుంది. 15 నిమిషాల పాటు నవ్వితే శరీరంలోని సుమారు 40 కేలరీలు కరిగిపోతాయి. నొప్పుల నివారణకు తోడ్పడే ఎండార్ఫిన్ నవ్వు ద్వారా లభిస్తుంది. డిప్రెషన్‌లో ఉన్నవాళ్లకు లాఫింగ్ థెరఫీ ట్రీట్‌మెంట్ చేస్తే 70% సత్ఫలితాలు లభిస్తాయి. థైరాయిడ్, మైగ్రేన్, స్పాండిలైటిస్ వంటి సమస్యలకు నవ్వుతో పరిష్కారం చూపవచ్చు.



# తొలకరిలో పులకించండి

చినుకు పడితే పుడమి పరిమళిస్తుంది..నీటి ముత్యాలతో రెమ్మలన్నీ మెరిసిపోతుంటాయి. కొమ్మను కదిపితే చాలు.. చిరుజల్లు కురిసి తనువంతా తడిసిపోతుంది. ఈ అనుభవం ఇంటి వాకిట్లో ఎదురైతేనే మనసు పులకించిపోతే.. మేఘాలను ముద్దాడే కొండ కొనల్లో తారసపడితే ఇంకెలా ఉంటుందో ఊహించుకోండి. అందుకే, రుతురాగాలు మొదలవుతున్న వేళ.. ఆనందపు శిఖరాలకు చేరుకోండి.. వానజల్లులో కేరింతలు కొడుతూ..వరుణ సందేశాన్ని అందుకోండి.తమిళనాడులోని అన్నామలై కొండల్లో ఉన్న అందమైన ప్రాంతం వాల్పరాయ్. ఇది కోయంబత్తూరు జిల్లాలో అన్నామలై టైగర్ రిజర్వ్‌లో భాగమై ఉంది. సముద్ర మట్టానికి 3,500 అడుగుల ఎత్తులో ఉన్న వాల్పరాయ్‌కి ఏడాది పొడవునా పర్యాటకుల తాకిడి ఉంటుంది. దట్టమైన అడవి, ఎటు చూసినా కొండలు, కాఫీ, తేయాకు తోటలతో అలరించే ఈ ప్రాంతం.. తొలకరి వేళ మరింత అద్భుతంగా దర్శనమిస్తుంది. కూజంగల్ నది జోరు, చిన్న చిన్న జలపాతాల హోరు ప్రకృతిగీతాన్ని వినిపిస్తాయి. ఏనుగులు, జింకలు, నెమళ్లు, రకరకాల పక్షులు జీవవైవిధ్యాన్ని కళ్లముందుంచుతాయి. చూడాల్సినవి: వాల్పరాయ్‌కి 60 కిలోమీటర్ల దూరంలో ప్రముఖ షూటింగ్ లొకేషన్ పొల్లాచి ఉంటుంది. ఇక్కడికి వెళ్లే దారి పంటపొలాలతో అద్భుతంగా ఉంటుంది. దారిలో మరపురాని మలుపులు ఎన్నో ఉంటాయి. ఈ మార్గంలోని అలియార్ డ్యామ్ సందర్శనీయ స్థలం. అన్నామలై పులుల సంరక్షణ కేంద్రం.. చూడాల్సిన ప్రదేశం. పులులు, చిరుతలు, ఏనుగులతో పాటు మరెన్నో జంతువులను ఇక్కడ చూడొచ్చు. చేరుకునేదిలా: వాల్పరాయ్.. కోయంబత్తూరుకు 108 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుంచి కోయంబత్తూరు రైళ్లున్నాయి. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో పొల్లాచి మీదుగా వాల్పరాయ్ వెళ్లొచ్చు. జలపాతాల సిరి సిర్సీ, కర్ణాటక దేశంలో అత్యధిక వర్షపాతం నమోదయ్యే ప్రాంతాల్లో కర్ణాటకలోని సిర్సీ ఒకటి. పడమటి కనుమల్లో, సముద్ర మట్టానికి 2,500 అడుగుల ఎత్తులో ఉంటుందీ ప్రాంతం. ఉత్తర కన్నడ జిల్లాలో ఉన్న సిర్సీని 'జలపాతాల కేంద్రం'గా అభివర్ణిస్తారు. ఈ పట్టణానికి 40 కిలోమీటర్ల పరిధిలో పేరున్న జలపాతాలు పదికిపైగానే ఉన్నాయి. చిన్నాచితకా జలపాతాలు కోకొల్లలు. నదులు, వాగులు, సెలయేళ్లు పర్యాటకులకు కావాల్సినంత వినోదాన్ని పంచుతాయి. హుబ్లీ నుంచి సిర్సీకి వెళ్లే దారి పచ్చదనంతో కనువిందు చేస్తుంది. దారిపొడవునా జింకల గుంపులు, నెమళ్ల గెంతులు చూడొచ్చు. కారుమబ్బులు కమ్ముకొచ్చిన వేళ.. కొండల మీదుగా చల్లని గాలులు వీస్తుండగా.. సిర్సీ అందాలు రెట్టింపవుతాయి. రెండు రోజులు ఉండగలిగితే.. ఈ పర్యాటక కేంద్రం చుట్టుపక్కల విశేషాలన్నీ చూసి రావొచ్చు. చూడాల్సినవి 16వ శతాబ్దంలో నిర్మించిన మరికాంబ దేవాలయం చూడదగినది. ఇక్కడి అమ్మవారి విగ్రహం కలపతో చేసినది కావడం విశేషం. ఇక్కడికి సమీపంలో గణపతి గుడి ఉంటుంది. 381 అడుగుల ఎత్తు నుంచి జాలువారే ఊంచల్లీ జలపాతం అద్భుతంగా ఉంటుంది. ఏ కాలంలో అయినా కనువిందు చేస్తుంది. బ్రిటిష్ అధికారి లిషింగ్టన్ గుర్తించడంతో దీనిని ఆయన పేరుతో పిలుస్తారు. సిర్సీ పరిసరాల్లో ఉన్న మరో అద్భుతం సహస్రలింగ క్షేత్రం. శాలమల నది ప్రవాహంలో వెయ్యికిపైగా లింగాలు కనిపిస్తాయి. ప్రతి లింగానికి ముందు నందిని కూడా చూడొచ్చు. లి సిర్సీకి 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న మనోహరమైన ప్రదేశం యాణ. విభూతి జలపాతాలు ఇక్కడ ప్రధాన ఆకర్షణ. పచ్చని వృక్షాల మధ్య ఆకాశాన్నంటుతున్నాయా అన్నట్టుండే రాతి పర్వతాలు.. విచిత్రాకృతుల్లో ఆశ్చర్యం కలిగిస్తాయి.చేరుకునేదిలా: సిర్సీ.. హుబ్లీ నుంచి 105 కి.మీ. దూరంలో ఉంటుంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం నుంచి హుబ్లీ వరకు రైళ్లో వెళ్లాలి. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో సిర్సీ చేరుకోవచ్చు. మేఘ సందేశం మధ్యభారతంలోని వింధ్య, సాత్పురా, మైకాల్ పర్వతాలు కలిసే చోటున్న అమర్‌కంటక్ వర్షాకాల విడిదిగా పేరొందింది. వనసీమలో ఉన్న ఈ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రం తొలకరి రాకతో సుందరంగా మారిపోతుంది.

# మేఘాలలో.. మాథెరాన్

సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో సముద్ర మట్టానికి 2,650 అడుగుల ఎత్తులో ఉంటుంది మాథెరాన్. చల్లని గాలులు, ప్రశాంతమైన రాత్రులు.. అందరికీ ఆహ్వానం పలుకుతాయి. వారమంతా పనితో సతమతమయ్యే ముంబైకర్లు.. వీకెండ్ వచ్చిందంటే చాలు మాథెరాన్‌లో వాలిపోతారు. పుణెవాసులూ వారాంతపు వినోదానికి ఇక్కడికి చేరుకుంటారు. కొండవాలులో చకచక అడుగులు వేస్తారు. పిల్ల కాల్వలను దబుక్కున దాటేస్తారు. జలపాతాల జోరులో హుషారెక్కుతారు.ఏడాదంతా ఇలాగే ఉంటుందిక్కడ. అందుకే ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు మాథెరాన్‌కు వెళ్తుంటారు. వర్ష రుతువులో అయితే మరీనూ! రోజూ వర్షం పలకరిస్తుంది. కొండల నుంచి జలధారలు ఉప్పొంగుతుంటాయి. నేలంతా మెత్తబడి అడుగులకు మడుగులొత్తుతుంది. పర్యాటకులు వర్షంలోనే కొండ అంచుకు చేరుకుంటారు. గరం గరం చాయ్ తాగుతూ.. కేరింతల స్వరం పెంచుతారు. కొండల చుట్టూ ఉన్న కోనల సోయగాలు చూస్తూ పరవశిస్తారు. మాథెరాన్ చుట్టుపక్కల 38 వ్యూ పాయింట్లు ఉన్నాయి. వన్‌ట్రీ హిల్ పాయింట్, హనీమూన్ హిల్, అలెగ్జాండర్ పాయింట్, పనోరమా పాయింట్, లూసియా పాయింట్ ఇలా రకరకాల వ్యూ పాయింట్లు మాథెరాన్ సౌందర్యాన్ని 360 డిగ్రీల కోణంలో ఆవిష్కరిస్తాయి.అడ్వెంచర్ డెస్టినేషన్‌గా మాథెరాన్‌కు పేరుంది. ఇక్కడి పరిసరాల్లో ట్రెక్కింగ్, ర్యాపెలింగ్, క్యాంప్‌ఫైర్, రాక్ క్లైంబింగ్ వంటి ఈవెంట్లు సాహసయాత్రికులను అలరిస్తాయి. దోధనీ జలపాతం మనను కట్టిపడేస్తుంది. చందేరి గుహలు ఆశ్చర్యపరుస్తాయి. ఆద్యంతం ఆనందాల మధ్య సాగే మాథెరాన్ పర్యటన ఎప్పటికీ గుర్తుండిపోతుంది.వాహనాలకు నో ఎంట్రీమాథెరాన్‌లో వాహనాల రణగొణ ధ్వనులు వినిపించవు. అంబులెన్స్ తప్ప మిగతా ఏ వాహనమూ అక్కడ కనిపించదు. ఎవరు వచ్చినా.. ఆ కొండల పాదాల చెంత వాహనాలు ఆపాల్సిందే. పర్యావరణ పరిరక్షణ కోసం మాథెరాన్‌లో వాహనాలను నిషేధించారు. గుర్రాలపై స్వారీ చేయవచ్చు.కోటలో పాగా ప్రబల్‌గడ్ పుణె సమీపంలో ట్రెక్కింగ్ జోన్‌గా పేరున్న మరో అద్భుతం ప్రబల్‌గడ్. సముద్రమట్టానికి 2,650 అడుగుల ఎత్తులో ఉంటుందీ ప్రాంతం.ఆ కోటపై మొఘలుల పెత్తనం సాగింది. అదిల్‌షాహీల ఆధిపత్యం నడిచింది. మరాఠాల ధ్వజం ఎగిరింది. ఎందరో యోధులు ప్రబల్‌గడ్‌లో అడుగుపెట్టారు. నేటికీ సాహసవంతులు మాత్రమే కోటలో పాగా వేయగలరు. ట్రెక్కింగ్ ప్రియులు క్యూ కడుతుంటారు. వారాంతాల్లో వందల మంది ఇటుగా వస్తారు. సరదాగా కబుర్లాడుకుంటూ.. కొండపైకి చేరుకుంటారు. అక్కడున్న కోట శిథిలావస్థకు చేరినా.. దర్పం మాత్రం తగ్గలేదు. ప్రకృతి సంపదతో అలరారుతున్న ప్రబల్‌గడ్ ట్రెక్కింగ్‌కు అనువైన ప్రదేశం. గిరి అంచు నుంచి కిందికి చూస్తే కళ్లముందు అద్భుతాలు కదలాడుతుంటాయి. మేఘాలు దాటి పైకొచ్చిన అనుభూతి కలుగుతుంది. మబ్బులన్నీ వినువీధులు వీడి.. మనతో దోస్తీకి వచ్చాయా అనిపిస్తుంది. చిరుజల్లుల వేళ ప్రబల్‌గడ్ ట్రెక్కింగ్ మరింత మనోహరంగా ఉంటుంది. కొండవాలులో చిన్నా చితకా జలపాతాలు కళ్లను కట్టిపడేస్తాయి. గంటన్నరలో కొండపైకి చేరుకోవచ్చు. పెద్దగా ఆయాసపడాల్సిన అవసరమూ ఉండదు.శిఖరాగ్ర సంతోషం కళావతి దుర్గ్‌ప్రబల్‌గడ్ చెంతనున్న కళావతి దుర్గం ఆకాశమంత ఎత్తుంటుంది. ఒంటిస్తంభం మేడలా ఉన్న శిఖరాన్ని చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. అద్భుతమైన కొండ.. దానిపై కోట. సముద్రమట్టానికి 2,300 అడుగుల ఎత్తులో ఉన్న కళావతి దుర్గం దేశంలోనే అత్యంత ఆసక్తికరమైన ట్రెక్కింగ్ స్పాట్‌గా పేరొందింది. నింగిని చీల్చుతోందా అన్నట్టుండే శిఖరం.. నిండుగా పచ్చదనంతో మరకత లింగాన్ని మరపిస్తుంది. కొండను తొలిచి అతి తక్కువ వాలుతో నిర్మించిన మెట్లు అధిరోహించడం ఒకింత కష్టమే. అయినా.. మేఘాలను దాటి.. రుతురాగాలు వినాలనుకునే సాహసవంతులు వెనకడుగు వేయరు. నేర్పుగా మెట్లు ఎక్కుతారు. ఓర్పుగా పైపైకి సాగుతారు. పట్టుకుందామంటే తాళ్లుండవు. పట్టుజారితే అడ్డుకోవడానికి పిట్టగోడలు ఉండవు. ఏమాత్రం తేడా వచ్చినా.. అంతే సంగతులు. నిపుణుల పర్యవేక్షణలో ఈ ట్రెక్కింగ్‌లు జరుగుతుంటాయి.

ఈ సాహస క్రతువు దాదాపు రెండు గంటల పాటు సాగుతుంది. పైకి చేరిన తర్వాత ఆ కష్టమంతా ఇట్టే మరచిపోతారంతా. కారుమబ్బులు కమ్ముకొచ్చినప్పుడు.. సినిమాల్లో గ్రాఫిక్స్‌లా ఉంటుందా ప్రాంతం. చుట్టూ ఎటు చూసినా.. మబ్బులు పరుపుల్లా పరుచుకున్నట్టు అనిపిస్తుంది. మేఘాలు చెదిరిపోయిన వేళ.. చెంతనే ఉన్న ప్రబల్‌గడ్ కోట సిసలైన ఠీవి కంటపడుతుంది. మాథెరాన్ సౌందర్యం కనిపిస్తుంది. మహాబలేశ్వర్ కొండలు, కల్యాణ్, పాన్వెల్ కోటల దృశ్యాలూ చూడొచ్చు.చేరుకునేదిలాజి మాథెరాన్ ముంబయ్ నుంచి 90 కి.మీ, పుణె నుంచి 120 కి.మీ దూరంలో ఉంది. ఈ రెండు ప్రాంతాల నుంచి బస్సుల్లో, ప్రైవేట్ ట్యాక్సీల్లో మాథెరాన్ పర్వతం పాదాల చెంతనుండే నెరల్‌కు చేరుకోవచ్చు. అక్కడి నుంచి మాథెరాన్ వెళ్లొచ్చు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుంచి కర్జత్‌కు రైళ్లున్నాయి. అక్కడి నుంచి నెరల్ మీదుగా మాథెరాన్ వెళ్లొచ్చు. కర్జత్ నుంచి రోడ్డు మార్గంలో ప్రబల్‌గడ్ బేస్‌క్యాంప్ ఠాకూర్‌వాడికి (27 కి.మీ.) చేరుకోవచ్చు.క్యాంప్‌లో సందడిప్రబల్‌గడ్, కళావతి దుర్గం ట్రెక్కింగ్ ఈ కొండల సమీపంలో ఉన్న ఠాకూర్‌వాడి నుంచి మొదలవుతుంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.